ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, మార్చి 12, 2007

12 వ శా. స._ IX స. వాల్యూం -- III నంబరు --6

శక సంవత్సరము - 1928, ఫాల్గుణం - 21

## MONDAY, THE 12th MARCH, 2007

### 12 L.A. IX S. VOL-- III No. - 6

21 - Phalgun, 1928 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( తొమ్మిదవ సమావేశము ః పద్దెనిమిదవ రోజు )**

**సోమవారము, మార్చి 12, 2007**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము-1)

**3.** జీరో అవర్

**4.** **304**వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

నిత్యావసర వస్తువుల పెరుగుదల గురించి

**&&&&&&&&**

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Today, I have received adjournment motions. The Adjournment Motion given notice of by Sri D. Narendra Kumar Garu and others regarding the hardship faced by the farmers due to lack of remunerative prices for the agricultural produce especially turmeric, chillies and tomatoes and non-reaching of water to the tail end areas under Nagarjuna Sagar ayacut is disallowed.

The Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding the hardship faced by the farmers due to lack of remunerative prices for the agricultural produce especially turmeric and chillies is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding the need to solve various problems of tribals including provision of remunerative prices to the forest produce and restoration of lands to the Girijans is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the need to enhance the budget for "Mid Day Meals Scheme" to provide nutritious food to the students is disallowed.

The last Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the agitation among the unemployed youth due to non-filling up of vacancies in the state is also disallowed.

(INTERRUPTIONS)

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీవారు ''ఉత్తుతి మాటలు కట్టిపెట్టండి, రైతన్నకు గిట్టుబటు ధర కల్పించండి'', ''పసుపుకు ధరలేదు, ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు'' అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ ప్రదర్శించారు.)

(సి.పి.ఐ.(ఎమ్) పార్టీవారు ''మైదాన ప్రాంతాల అభివృద్ధికి ఐ.టి.డి.ఎ.లను ఏర్పాటుచేయాలి'', ''అడవిబిడ్డల ఆర్తనాదం ప్రభుత్వానికి పట్టదా?'', ''గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయాలి'', ''గిరిజన సబ్‌ప్లాన్‌కు నిధులు కేటాయించాలి''అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్‌ని ప్రదర్శించారు.)

(సి.పి.ఐ. పార్టీవారు ''మధ్యాహ్న భోజన పథకం అమలుకై నిధులు పెంచాలి'' అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్‌ను ప్రదర్శించారు.)

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): స్టేట్‌మెంట్ అడుగుతున్నాము సర్.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): మధ్యాహ్న భోజనం పథకంపై చర్చించాలి సర్.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట): పసుపు రైతులకు ముఖ్యమంత్రిగారు, మార్కెటింగ్ మంత్రిగారు హామీ ఇచ్చారు. అదేవిధంగా సాగర్ టేల్యాండ్ భూములకు కూడా నీరందటంలేదు. వీటిపై చర్చించాలి.

మిస్టర్ స్పీకర్: ఈరోజు అగ్రికల్చర్ డిమాండ్స్ ఉన్నాయి. అప్పుడు మీరు మాట్లాడటానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ఇ. దయాకరరావు: అప్పుడు అవకాశం ఉండదు సర్. ముఖ్యమంత్రిగారు, మార్కెటింగ్ మంత్రిగారు హామీ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్: మీరు అడిగేది గిట్టుబాటు ధరపైన. ఈరోజు వ్యవసాయ డిమాండ్స్ ఉన్నాయి. వ్యవసాయంపైన జరిగే చర్చలో మాట్లాడే అవకాశం ఉంటుంది. మాట్లాడే అవకాశం ఉన్నప్పుడు కూడా ఈవిధంగా చేయటం ఎందుకు? You have an opportunity to raise the matter. You can not only raise the matter but also discuss it threadbare.

(INTERRUPTIONS)

శ్రీ నోముల నర్సింహయ్య: గిరిజనుల డిమాండ్స్ అయిపోయాయి. మాకు ప్రొటెస్ట్ చేయటానికి అవకాశం కూడా ఇవ్వకుండా సభను వాయిదా వేశారు.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): ఈ పసుపు రైతుల సమస్యల పరిష్కారం కోసం మూడు రోజులు అడిగారు. ఇప్పటికి వారం రోజులు గడచిపోయాయి. అయినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

MR. SPEAKER: You please take it up in Demands. Now, I will take up the question hour.

డా. జి. విజయరామారావు: గత సోమవారం మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని మార్కెటింగ్ మంత్రిగారు చెప్పారు. హామీ ఇచ్చి వారం రోజులు అయిపోయినది. రోజురోజుకు సమస్య తీవ్రతరం అవుతున్నది తప్ప ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవటంలేదు.

MR. SPEAKER: You can speak on the subject when the Demands come up for discussion.

(INTERRUPTIONS)

Immediately, after the question hour, we will take it up.

(At this stage, Sri S. Rajaiah, M. Narasimha and Sri K. Lakshmana Murthy rushed to the Well of the House)

( ఈ సందర్భంగా సి.పి.ఐ.(ఎమ్) పార్టీకి చెందిన శ్రీ ఎస్. రాజయ్య, శ్రీ ఎమ్. నర్సింహ, శ్రీ కె. లక్ష్మణమూర్తిలు వెల్‌లో నిలబడి ''మైదాన ప్రాంతాల అభివృద్ధికి ఐ.టి.డి.ఎ.లను ఏర్పాటుచేయాలి'', ''అడవిబిడ్డల ఆర్తనాదం ప్రభుత్వానికి పట్టదా?'', ''గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయాలి'', ''గిరిజన సబ్‌ప్లాన్‌కు నిధులు కేటాయించాలి''అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్‌ని ప్రదర్శించారు.)

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): స్టేట్‌మెంట్ ఇప్పించండి. చింతపండును కూడా కొనే పరిస్థితి లేదు.

MR. SPEAKER: I will admit the subject under Rule 74. The first priority of C.P.I. (M) will be this. Please go back to your seats. మీరు ఏవిధంగా చర్చించాలో మార్గం చూపించాను. మీరు ఏమి చెప్పదలచుకున్నారు? మీరు స్టేట్‌మెంట్ కావాలని అంటున్నారు కదా? I have made it clear that it will be taken up under Rule 74. Please go back to your seats.

(INTERRUPTIONS)

After that it is up to you. Beyond this I cannot help you.

(INTERRUPTIONS)

Why do you want to waste your time?

(At this juncture, Sri T. Harish Rao, A. Govind Naik and Sri N. Narasimha Reddy rushed to the Well of the House).

డా. జి. విజయరామారావు: అధ్యక్షా,..................(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఈరోజు వ్యవసాయ డిమాండ్స్‌పై చర్చ ఉన్నది. అప్పుడు గిట్టుబాటు ధర విషయం కూడా వివరంగా మాట్లాడవచ్చు. హౌస్‌లో మీరు ఏదైనా అంశాన్ని లేవనెత్తినప్పుడు ఏ విషయాన్ని ఎట్లా చర్చించాలో చూపించే బాధ్యత నాపైన ఉన్నది. Today, itself we will take it up.

(INTERRUPTIONS)

The matter will be taken up under Rule 74.

(ఈ సందర్భంగా వెల్‌లో ఉన్నటువంటి సి.పి.ఐ.(ఎమ్) సభ్యులు శ్రీ సున్నం రాజయ్య, శ్రీ ఎమ్. నర్సింహ, శ్రీ కె. లక్ష్మణమూర్తిలు '' చేర్యాలి 753 గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ ఏరియాలో, చేర్చాలి'', ''గిరిజనులు సేకరించిన చింతపండుకు రూ.15, ఇవ్వాలి'' అని నినదించారు)

What is this Narasimhaiah Garu? There should be some seriousness. I have already made it clear that the matter will be admitted under Rule 74.

శ్రీ నోముల నర్సింహయ్య: ముఖ్యమంత్రిగారు మీటింగ్ పెడతామని ఒప్పుకున్నారు. ఇంతవరకు మీటింగ్ పెట్టలేదు.

మిస్టర్ స్పీకర్: చర్చ సందర్భంలో ఆ విషయాలన్నీ మీరు ప్రస్తావించండి. When I have agreed to post the subject under Rule 74, what more do you want? I want to suggest that before 8.30 a.m., every day all of you meet me in my chambers so that we will have a discussion and then come back to the House.

(INTERRUPTIONS)

శ్రీ సున్నం రాజయ్య: స్టేట్‌మెంట్ ఇప్పించండి సర్.

MR. SPEAKER: What is this? You wanted a statement and I have agreed to admit it under Rule 74 and the Government will make a statement on that.

(INTERRUPTIONS)

ఉ.8.40

నర్సింహయ్య గారూ నేనేం చెప్పాను మీకు - you wanted a statement from the Government. Then I have said that I will admit it under Rule 74 and the Government will make statement అని చెప్పాను.

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

నరేంద్ర కుమార్ గారూ...... ఈ రోజు అగ్రికల్చర్‌పైన బడ్జెట్ డిమాండ్స్ ఉన్నాయి. ఆ డిమాండ్స్‌పై ఫస్ట్ మీరే చర్చిస్తారు. అవి చర్చించేటప్పుడు మీరు చెప్పదలచుకున్నది చెప్పవచ్చు . ఆ అంశాలపై కాని, వివిధ ఇతర అంశాలపై కాని మీ పార్టీ ఒపినియన్ మీరు చెప్పవచ్చు.

(తెలుగుదేశం సభ్యులచే మళ్లీ అంతరాయం)

అవునండీ when the matter comes up for discussion, you can take it up.

శ్రీ సున్నం రాజయ్య: 76 మండలాలలో 753 గిరిజన గ్రామాలున్నాయి సార్...... అక్కడి వారికి కనీస సౌకర్యాలు కూడా లేవు.....

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్: మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసులన్నింటిని ఈ రోజే చర్చించటానికి ఉన్న మార్గాల గురించి నేను స్పష్టంగా మీకు చెప్పాను. Beyond this the chair cannot do anything. I have suggested the ways and means under which you can raise the matter. నేను స్టేట్‌మెంట్ అలౌ చేయిస్తాను. దానిపై మీ డిమాండ్స్ ఏమిటో అప్పుడు చెప్పండి. అక్కడ కూర్చొని ఒక మాట చెబుతాను లేకపోతే రెండు మాటలు చెబుతాను అంటే సభ జరగదు. మీరు చర్చించాలంటే చర్చించటానికి ఒక పద్ధతి ఉంటుంది. ఆ పద్ధతి ప్రకారం చర్చించండి అనేది నేను చెబుతున్నాను. You can put forward your views and demands when the subject comes up for discussion. Please go back to your seats and avail the opportunity.

(అంతరాయం )

ఈరోజే వ్యవసాయ డిమాండ్లున్నాయి. మీరు దానిపై మాట్లాడవచ్చు. రైతులకు గిట్టుబాటు ధరలపైన, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే దానిపైనా మీ మీ అభిప్రాయాలు మీరు చెప్పండి.

(టి.ఆర్.ఎస్.సభ్యులచే అంతరాయం )

మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ అన్నీ చదివి వినిపించాను..... దానిని ఇదేరోజే చర్చిద్దామని చెప్పాను. అందుకు మార్గాలు కూడా చెప్పాను. ఈ రోజు వ్యవసాయ డిమాండ్స్ ఉన్నాయి. అప్పుడు మీరు వివరంగా మాట్లాడవచ్చు. The Government will react to it. అ పద్ధతిలో అసెంబ్లీ నడుస్తుంది.

(అంతరాయం )

స్టేట్‌మెంట్ కావాలన్నారు. స్టేట్‌మెంట్ చేయిస్తానన్నాను. ఇంకేమి కావాలి? . Please go back to your seats. Already, we have lost fifteen minutes. That is enough. Now, I will take up the question hour. I advise you to meet me in my chambers so that I will find a way out.

(At this stage, the Hon'ble Members standing in the Well of the House resumed their seats.)

నేను ఏయే టైంకి ఏవే వి టేకప్ చేస్తానో క్లోజ్ చేస్తానో చెప్పాను. ప్రతి దానికి టైం కావాలన్నారు కదా మీరే.... ? ఆటైమింగ్స్ అన్నీ ముందే అనౌన్స్ చేస్తున్నాను. ఈచ్ క్వశ్చన్‌కి ఐదారు నిమిషాల టైం కంటే ఎక్కువ తీసుకోకుండా కంప్లీట్ చేసుకోవాలి.

## నక్షత్రపు గుర్తుగల శ్నలు – వాగ్రూప సమాధానములు

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో అనియత (క్యాజువల్ ) ఉద్యోగుల క్రమబద్ధీకరణ

**ప్రశ్న నెం. 141( 7052)**

సర్వశ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు),జె.రంగారెడ్డి (మిర్యాలగూడ),నోముల నర్సింహయ్య,టి.వీరభద్రం (ఖమ్మం),సున్నం రాజయ్య,పాటూరు రామయ్య (నిడుమోలు),వెంకట నరసయ్య (మధిర),కె.లక్ష్మణ మూర్తి(నాగూరు),ఎం.నరసింహ(ఇబ్రహీంపట్నం) – గౌరవనీయులైన సహకార,రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ. 1995, అక్టోబర్‌లో జరిగిన ఆర్.టి.సి. సమ్మె పరిష్కారంలో క్యాజువల్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడానికి అంగీకరించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఈ విషయాన్ని అమలుపరచడానికి తీసుకున్న చర్యలేమిటి? ఈ విషయంలో ప్రస్తుత పరిస్థితి ఏమిటి?

**సహకార,రవాణా శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ) :**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన ఆన్సర్‌లో స్పష్టత రాలేదు. కాంట్రాక్ట్ డ్రైవర్స్‌కి, క్యాజువల్ ఉద్యోగులకు సంబంధించి వారిచ్చిన సమాధానం ఎట్లా కరెక్ట్ సార్? వారి దగ్గర మెటీరియల్ ఉంటే చూపమనండి. లేదంటే నా దగ్గరున్న మెటీరియల్ చూపుతాను. మీరు ఒక్కొక్క క్వశ్చన్‌కి ఐదారు నిమిషాల కంటే ఎక్కువ టైం తీసుకోకూడదు అంటే నేనేమి చేయాలిసార్? ...... వారేమో లేదంటారు..... కాని వాస్తవాలు మాత్రం వేరుగా ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్య గారూ, మీ దగ్గరున్న సమాచారం ప్రకారం చెప్పండి. నోబడీ ఈజ్ స్టాపింగ్ యు.....

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఐఐఎమ్ బెంగుళూరు వారి నివేదికలో ఏయే అంశాలున్నాయో చెప్పమనండి. ఆ నివేదికలో కాంట్రాక్ట్ డ్రైవర్స్‌కి సంబంధించి, కండక్టర్స్, క్యాజువల్ ఉద్యోగులకు సంబంధించిన క్రమబద్ధీకరణ అంశం ఉందా లేదా? మీరు ఏరికోరి ఐఐఎమ్ బెంగుళూరు వారితో అధ్యయనం చేయిస్తే వారు నివేదిక కూడా ఇచ్చారు. వారి నివేదికలో ఏటా రు. 250 కోట్లు ఆర్‌టిసి కుంటివారికి,గుడ్డి వారికి, ప్రజాప్రతినిధులకు, దొరబాబులకు , ఇతరులకు భరిస్తున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. మంత్రి గారేమో లేదంటున్నారు. మీరిచ్చిన అస్యూరెన్స్‌నే ఒకసారి చూడండి. This is the agreement made by you. ఆ అగ్రిమెంటులో తమరి సంతకాలతో సహా చూపిస్తాను. It is agreed that the existing number of T.I.M.S., single crew duties will be continued and any further introduction will not be made until 30th January, 2006. Further, the Committee constituted with the Financial Advisor, Executive Director (Administration) and Executive Director ….

(Interruptions)

వారు చెప్పిన ప్రకారం Secondly, it is agreed to regularize the Casual Drivers and Conductors, who are recruited upto the year 1999 by March, 2007. Further, the proposals requested in respect of 550 nos. of Casual Crew will be sent to the Government immediately. దీనిని ఏమంటారు సార్? ..... ఇది అథారిటీ డాక్యుమెంట్..... దానిని కాల్ఫర్ చేయటానికి కోర్టుకైనా అధికారం ఉంటుంది. లేక మీకైనా ఉంటుంది. ఇంత వివరంగా మీరు అగ్రిమెంట్ అయినప్రకారం సమ్మె సందర్భంగా చేసుకున్న అగ్రిమెంటులనుపక్కన పెట్టి మీరు లేదండీ అంటే ఇంతకంటే సభను తప్పు దోవ పట్టించడం మరొకటి ఉండదు సార్...... మీరు ప్రపంచబ్యాంకు అడుగులకు మడుగులొత్తడం కోసం ఏమేమి చేయబోతున్నారో వాస్తవాలు చెప్పండి. సమ్మె చేసినప్పుడు మీరు వారికి ఆ మాటలు చెప్పారు. ఆ అగ్రిమెంటుకు సంబంధించినంతవరకు మీ అభిప్రాయం ఏమిటి? మీరు వాటిని తుంగలో తొక్కారా? అలాగే ఉంచారా? ప్రపంచబ్యాంకు అడుగులకు మడుగులొత్తకుండా మీరేమి చర్యలు తీసుకుంటారు. మీరు బస్ డిపోలు మూసివేయమన్నారు. కాని మూసివేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మా జిల్లాలోని నార్కెట్‌పల్లి బస్ డిపోను మళ్లీ రెండోసారి మూసివేయడానికి సిద్ధపడ్డారు. ప్రతిపక్షం లోఉన్నప్పుడు ఒక మాట మాట్లాడతారు. అధికారంలోకి వచ్చినప్పుడుఇంకొక మాట మాట్లాడతారా? దయచేసి వీటికి సమాధానాలు చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.8.50

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః అధ్యక్షా, ఒకసారి క్వశ్చన్ చూడండి. 1995 అక్టోబర్‌లో జరిగినటువంటి ఆర్‌టిసి సమ్మె సందర్భంగా అని అన్నారు. నర్సింహయ్యగారు చదివింది 2005 సెప్టెంబర్‌లో జరిగినటువంటి అగ్రిమెంటు . దానికి దీనికి పది సంవత్సరాల తేడా వుంది. 1995 లో జరిగిన అగ్రిమెంటంటే లేదండీ

అన్నాను. 2005లో జరిగిన వర్కర్స్ సమ్మె సందర్భంగా మేనేజ్‌మెంటు ఒక అగ్రిమెంటు చేసుకున్నారు. అందులో Regularization of Casual Drivers and Conductors recruited upto 1999 by March, 2007 in a phased manner subject to the permission of the Government under the Provisions of Act 2 of 1994. ఇది ఆరోజు చేసుకున్నటువంటి అగ్రిమెంటు . వాళ్ళు ప్రభుత్వానికి ప్రపోజల్స్ అయితే పంపించారు గాని చట్టంలో ఉన్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెబుతున్నాను. డిపోల మూత గురించి స్టేటుమెంటు ఇవ్వమన్నారు, రేపు నేను స్టేటుమెంటు ఇస్తున్నాను. ఐఐఎం గురించి నర్సింహయ్యగారు అడిగారు, దానికి సంబంధించి సెపరేటుగా క్వశ్చన్ వేస్తే సమాధానం చెప్పడం జరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మా మంత్రిగారు అడ్వకేటు కాదని అనుకున్నాను. టెక్నికాలిటీస్‌తో చెబుతున్నారు. సార్, మనం ప్రజల అడ్వకేట్స్‌మండీ. We are not arguing before the Judiciary. మనం ప్రజలకోసం వున్నాం . మీరు 1995 లో లేరు, 2005 లో మంత్రిగా వున్నారు. అంకె తప్పుతో మీరు తప్పించుకుని పోతారా? మీ అగ్రిమెంటులోని ఐదో పాయింట్ చూడండి. పోనీ, మీరు ఇప్పటి వరకు ఏమి చేశారో చెప్పండి. It is agreed to regularize Casual Drivers and Conductors recruited upto 1999 by March, 2007 in a phased manner subject to the permission of the Government under the Provisions of Act 2 of 1994. ఈ యాక్ట్ 2/94 అన్నదేమైనా ఖురానా, బైబులా లేక భగవద్గీతా? మీరు ఇక్కడ వందల బిల్లులు పెడుతున్నారు, మమ్ములను బయటకు నెట్టేసి బిల్లులను పాస్ చేసుకుంటున్నారు . ఈ కార్మికుల ఎడల మీ కమిట్‌మెంట్ ఏమిటి? What is your commitment? ప్రపంచబ్యాంకు కండిషనాలిటీస్ అని అంటున్నాను, కాదనే చెప్పే ధైర్యం వుంటే ఫ్లోర్‌లో చెప్పండి, రెండు సంవత్సరాలలో తేలిపోతుంది. యాక్ట్ 2/94 మీకాలంలో వచ్చినా, వారి కాలంలో వచ్చినా అది కత్తెర వేయడానికే. వీళ్లేమే(తెలుగుదేశం) ఆవిధంగా చేయడం వల్ల అక్కడి నుంచి ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు మీరేమి చేస్తున్నారు, మీరు కూడా అదే పనిలో ఉన్నారు. పాపం, జనార్ధన్‌రెడ్డిగారు అక్కడి నుంచి వచ్చి ఇక్కడ కూర్చున్నారు. దయచేసి వినండి, మీ బాగు కోరే చెబుతున్నాను, అర్థం చేసుకోండి. మా కార్మికులను మోసం చేసిన వాళ్లెవరూ ఇప్పటి వరకు మిగలలేదు. మీరు ఈ విషయాన్ని పరిష్కారం చేస్తారా చెయ్యరా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, నర్సింహయ్యగారు మాట్లాడుతూ, ప్రపంచబ్యాంకు ఆదేశాల మేరకు అని అన్నారు. ఆర్‌టిసి లో పని చేసే 1.17 లక్షల కార్మికులను దృష్టిలో పెట్టుకుని రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్‌టిసి కి మేము చేశామన్న దాని మీద వేరే క్వశ్చన్ వుంది, దానికి మరొక రోజు సమాధానం చెబుతాను. Now, the present Question is pertaining to Casual employees. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పాత బకాయిలతో సహా ఆర్‌టిసి ఎంప్లాయిస్‌తో అగ్రిమెంట్ చేశాం . డిపోల గురించి సెపరేటుగా క్వశ్చన్ వేస్తే సమాధానం చెబుతాను. డిపోలకు ఆర్గనైజేషన్స్‌కు సంబంధం లేదు, బస్ మెయిన్‌టెనెన్స్‌కు, ఆర్గనైజేషన్‌కు సంబంధం ఏమిటి? ఎంప్లాయిస్ వెల్ఫేర్ గురించి నర్సింహయ్యగారిని అడగండి, లేకపోతే వాళ్ల యూనియన్స్‌ను అడగండి. ఆర్‌టిసి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్‌టిసిను పట్టించుకుని మాగ్జిమమ్ సపోర్ట్ ఇచ్చాం . ఆర్‌టిసి కి ట్యాక్స్ రెడక్షన్ విషయంలో ప్రభుత్వం నూటికి నూరు శాతం కన్‌సెషన్ ఇచ్చిన పరిస్థితి వుంది. 2005-06 సంవత్సరానికి దగ్గర దగ్గర రూ. 999 కోట్ల ట్యాక్స్ బకాయి ఆర్‌టిసి ప్రభుత్వానికి

ఉన్నప్పటికీ , ఆ బకాయిలను అడగకుండా వాటిని ప్రభుత్వ ఈక్విటీగా చేయాలని ఆర్‌టిసికి నూరు శాతం రియాంబర్స్‌మెంట్ చేశాం .

Illicit operations control చేయడానికి ఆర్‌టిసి లో ఒక Enforcement Wing కావాలని గత 25 ఏళ్లుగా డిమాండ్ ఉన్నది. ఏ ప్రభుత్వం ఆ డిమాండును పట్టించుకున్న పరిస్థితి లేదు. అటువంటిది రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం ఆర్‌టిసిలో ఎన్‌ఫోర్స్‌మెంటు వింగ్‌ను ఏర్పాటు చేయాలనే ఆ డిమాండును నెరవేర్చడానికి 49 అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లను నియమించడానికి కేబినెట్ అప్రూవల్ తీసుకుని జీ.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. ఆ రిక్రూట్‌మెంటు ప్రాసెస్‌లో ఉంది. ఆర్‌టిసి వెల్ఫేర్ కోరి,ఆర్‌టిసి లో పని చేసే ఉద్యోగుల క్షేమాన్ని కోరి ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ ప్రభుత్వం చేస్తోంది. దానితోబాటు ఎంప్లాయిస్ కూడా కష్టపడుతున్నారు. After ten years, ఈరోజు నేను గర్వంగా చెబుతున్నాను, రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో ఆర్‌టిసి ఈనాడు దగ్గర దగ్గర రూ. 100 కోట్ల లాభాలలోకి వచ్చింది. మా ప్రభుత్వం ఆర్‌టిసి మాగ్జిమమ్ సహాయం చేస్తోంది.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి – డిపోలను ఎందుకు మూస్తున్నారని ప్రశ్నించారు. )
వాళ్లు(కమ్యూనిస్టులు) మాట్లాడడానికి రైట్ ఉంది గాని మీకు ఆ రైట్ లేదు. సంస్థను తగలబెట్టి ఈరోజు మళ్లీ మాట్లాడుతున్నారా? మీ నాయకుణ్ణి మాట్లాడమనండి, అప్పుడు చెబుతాను సమాధానం .

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ క్యాజువల్ ఉద్యోగులకు సంబంధించి ఒప్పందం ఏదైతే ఉందో అది 1995 లో కాదు, 2005 లో జరిగిందని మంత్రిగారు అంగీకరించారు. దాన్ని ఎప్పుడు అమలు చేస్తారు? ఇప్పుడు ఉద్యోగులందరూ తీవ్రమైన ఆవేదన, ఆందోళనలో వున్నారు, సమ్మెలు చేస్తున్నారు, నోటీసులు ఇచ్చారు. ఇలాంటి దశలో క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం ఎప్పటిలోగా చేస్తుంది? ఉద్యోగులకు సంబంధించి బాగా చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు, మరి అగ్రిమెంటులో ఒప్పుకున్న దాన్ని ఎప్పటి వరకు చేస్తారు? ఈ ప్రభుత్వం ఆర్‌టిసిలో జోక్యం చేసుకోవడం లేదని చెబుతున్నారు, మరి అగ్రిమెంటులో ప్రభుత్వ అనుమతితో అని వ్రాసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందా, చేసుకోదా? ఏదైనా కూడా క్యాజువల్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఎప్పటిలోగా చేస్తారో చెప్పాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి : సార్, మేము వేసిన ప్రశ్నకు మంత్రిగారు – లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ అన్నారు. లేదండీ, ప్రశ్న ఉత్పన్నం కాదంటే మరి ఆర్‌టిసి లో పని చేసే క్యాజువల్ , కాంట్రాక్ట్ ఉద్యోగుల విషయం ప్రభుత్వానికి, ఆర్‌టిసికి సంబంధం లేదా? వారి సమస్యలు పరిష్కారం, సంక్షేమం చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి, ఆర్‌టిసికి లేదా? ఈరోజు మహిళా కండక్టర్లు ఆర్‌టిసిలో పని చేస్తున్నారు. క్యాజువల్ వర్కర్స్‌గా, కాంట్రాక్ట్ వర్కర్స్‌గా వాళ్లు పని చేస్తున్నారు. వారికి ఇస్తున్న వేతనాలు తక్కువ . వారికి రాత్రిపూట డ్యూటీలు వేస్తున్నారు, మహిళా కండక్టర్లకు రాత్రిపూట డ్యూటీలు వేయడం వల్ల వేధింపులకు గురవుతున్నారు కనీసం మహిళా కండక్టర్లను రాత్రిపూట డ్యూటీలకు వేయక ండని చెప్పినా మేనేజ్‌మెంటు వాళ్లు వినకుండా వేస్తున్నారు. ఈరోజు క్యాజువల్ వర్కర్స్ పర్మనెంట్ కార్మికులకు సమానంగా పని చేస్తున్నారు. చెప్పాలంటే అంత కంటె ఎక్కువగానే చేస్తున్నారు. పని సంవత్సరాల నుంచి చేస్తున్నా వారిని పర్మనెంటు చేయడం లేదు. చట్టపరంగా వారికి ఇవ్వవలసిన వేతనాలు, బెనిఫిట్స్ ఇవ్వడం లేదు. ఈ రకంగా ప్రభుత్వం,

ఆర్‌టిసి యాజమాన్యం వారిని దోపిడీ చేస్తున్నారు, ఇది చాలా అన్యాయం సార్. లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ అని చెప్పకుండా వారి సమస్యలను పరిష్కారం చేయడానికి, వారి ని పర్మనె ంట్ చేయడానికి ప్రయత్నించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకర్‌రావు : సార్, ఈ క్యాజువల్ వర్కర్స్‌ను తెలుగుదేశం ప్రభుత్వంలోనే తీసుకోవడం జరిగింది. పేపర్ అడ్వర్టయిజ్‌మెంటు ఇచ్చి, ఇంటర్వ్యూలతో సహా అన్ని టెస్టులను పెట్టి డ్రైవర్స్‌ను ఎంప్లాయమెంటు కార్డుల ద్వారా తీసుకోవడం జరిగింది. కండక్టర్లను మెరిట్ ప్రకారమే తీసుకోవడం జరిగింది. వారిని పర్మనెంటు చేసే అవకాశం వుంది, మీరు చేస్తారా? చెయ్యరా?
ఉ. 9.00

మీ ఉద్దేశ్యము ఏమిటో చెప్పండి. వేల మంది ఉద్యోగుల వయస్సు పెరిగిపోతుంది. వారు వేరే ఉద్యోగాలకు వెళ్లడానికిఅవకాశం లేదు. వారిని పర్మినెంట్ చేసే అవకాశం కల్పించండి.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్): అధ్యక్షా, దయచేసి మంత్రిగారు పంతాలకు, డేట్సుకు పోకుండా ఉంటే బాగుంటుంది. ఆర్‌టిసిలో క్యాజువల్ కాంట్రాక్టర్సు ఎన్ని సంవత్సరాల నుండి ఎందుకు చేస్తున్నారు? ఈక్వల్ వర్క్‌కు ఈక్వల్ పేమెంట్ చేయాలి. కాంట్రాక్ట్ లేబర్, క్యాజువల్ లేబర్ ఒకే పని చేస్తున్నారు. వారికి, వీరికీ ఒకే జీతం ఇవ్వాలి. ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారు ఆర్‌టిసి కార్మికులను ఆదుకుంటామని, వారిని పర్మినెంట్ చేస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పారు. డ్రైవర్సు, కండక్టర్సు అందరూ క్యాజువల్ లేబర్సే పని చేస్తున్నారు.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, మంత్రిగారు క్యాజువల్ లేబర్స్ అగ్రిమెంట్ గురించి చెప్పారు. ఏ ఇండస్ట్రీలో కాని ప్రయివేటు ఫ్యాక్టరీలో కాని 240 రోజులు కంప్లీట్ సర్వీస్ చేస్తే వారిని కన్‌ఫర్మ్ చేయాలి. ఈ అగ్రిమెంట్ లేకున్నా చట్టం ప్రకారం పర్మినెంట్ చేయాలి. వారు లేబర్ మినిస్టర్‌గా ఉన్నారు అందరికీ తెలుసు. కాంట్రాక్ట్ లేబర్స్, క్యాజువల్ లేబర్స్ ఎంతమంది ఉన్నారు? ఆర్‌టిసి అనేది పబ్లిక్ అండర్‌టేకింగ్ కంపెనీ, దానిలో పర్మినెంట్ చేయకుంటే ఎలా? రేపు ప్రయివేటు ఇండస్ట్రీస్ వారు ఎలా పర్మినెంట్ చేస్తారు? గవర్నమెంట్ అమలు చేయకుంటే మేమేలా చేయాలని అంటారు. అగ్రిమెంట్‌లో ఏ మేనేజ్‌మెంట్ అయినా ఏ గవర్నమెంట్ అయినా ఏ ఊరిలో చేసినా, అగ్రిమెంట్ తరువాతి సంవత్సరంలో ఎక్కువ అవుతుంది. అది తగ్గదు. మాకు అనుభవం ఉంది. మహిళా కండక్టర్సు క్యాజువల్ లేబర్‌గా రాత్రిపూట కూడా పని చేస్తున్నారు. వారు సరిసమానంగా పని చేస్తున్నారు. గ్రాడ్యుటీ, పి.ఎఫ్. కట్ చేయాలి. ఆర్‌టిసి వారికి ఇచ్చే ఫెసిలిటీస్ ఇవ్వాలి. ప్రయివేటు బస్సులు మూడు నెంబర్సుతో నడుపుతున్నారు. కూకట్‌పల్లి, లకడీకపూల్‌లో పూర్తిగా ప్రయివేటు బస్‌స్టాండ్సున్నాయి. మూడు నెంబర్సు మీద నడిచే బస్సులను పట్టుకోండి. ఆరోజు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన పొరపాటు. ఇప్పుడు మనం ఎందుకు చేయాలి? 240రోజులు పూర్తి అయిన క్యాజువల్ లేబర్స్‌ను పర్మినెంట్ చేయాలి. 1948 ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్ట్ ప్రకారం వారిని పర్మినెంట్ చేయాలి. ఆ చట్టం ఉన్నదా, లేదా చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, గౌరవసభ్యులు చాడా వెంకటరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇంతకుముందే చెప్పాను. ఎప్పటి లోపల చేస్తారంటే చట్టానికి ప్రభుత్వం డైరెక్ట్‌గా జిఒ ఇచ్చే పరిస్థితి ఉందా?

1993లో చట్టంలో ఉన్న పరిస్థితి ఏమిటి? అంటే 1993లోపు ఐదు సంవత్సరాలు కంప్లీట్ అయిన వారిని యాక్ట్ 2 ఆఫ్ 1994 క్రింద రెగ్యులరైజ్ చేయాలని చట్టం ఉంది. దానికి సంబంధించి ప్రపోజల్సు పంపించారు. పరిశీలనలో ఉందని సమాధానం చెప్పాను. చట్టం అంటే ఇదే హౌస్‌లో మీరు చేసిందే. దయాకర్‌రావుగారూ, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆర్‌టిసిని సర్వనాశనం చేశారు. డిస్కషన్ అవసరం లేదు......

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్ రావు: ఏమి మాట్లాడుతున్నావు?

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): డిపోలు మూయించింది నువ్వు. స్థలాలు అమ్ముతున్నారు మీరు.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ: నువ్వు బెదిరిస్తే బెదురుతానా? సమాధానం కావాలంటే కూర్చుంటే చెబుతాను. 1995-96లో రు.45 కోట్లతో 74శాతం ఆక్యుపెన్సీ రేటుతో అప్పచెప్పాము. 2004లో రు.142కోట్ల నష్టంతో 60 శాతం ఆక్యుపెన్సీ రేటుకు తీసుకువచ్చిన ఘనత మీకే దక్కింది. ఇంకా అరుస్తారా? ఎవరిని బుకాయించి బతకాలనుకుంటున్నారు?

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER: Now both the sides please resume your seats. Let us limit ourselves only to the question and no deviations will be allowed. Let us not go into the past.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ: పాస్ట్ గురించి చెప్పకపోతే ఎలా? వాళ్లు ఏమి చేశారో, మేము ఏమి చేశామో చెప్పాలి కదా.

MR.SPEAKER: You please confine only to the main question. ఎగ్జాక్ట్ ప్రశ్న ఏది ఉందో, ఉప ప్రశ్నలు అడిగేటప్పుడు it should be limited only to the question itself. No deviations.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ: సిపిఎమ్ కాని, సిపిఐ కాని .......

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

నన్ను చెప్పనివ్వండి. ఎవరు అడిగినా నేను ప్రశ్నకు సమాధానం చెబుతున్నాను. కాని వారికి అడిగే రైట్ లేదు అనే మాట కూడా చెబుతున్నాను. ఆర్‌టిసి గురించి మాట్లాడే హక్కు తెలుగుదేశానికి లేదు. నూటికి నూరుశాతం చెబుతున్నాను. ఏమి మాట్లాడినా మాకు మాత్రమే రైట్ ఉంది. 1995-96 సంవత్సరానికి ఆయన ముఖ్యమంత్రి అయ్యే నాటికి రు.45 కోట్లతో 74శాతం ఆక్యుపెన్సీ రేటుతో అప్పచెప్పాము. 2004లో రు.142కోట్ల నష్టంతో 60 శాతం ఆక్యుపెన్సీ రేటుకు తీసుకువచ్చారు.

MR.SPEAKER: Now, I am closing this question. That is enough. Question No. 7481 is postponed at the request of the Member. Now Question No. 7471 Minister for Tourism.

(Interruptions)

Let us stick on to the Question Hour. It is not a debate.

ఉ.9.10

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : కార్మికులు ఎటు పోవాలి? We have to protest it. ఏమి సార్ ~~ఈ~~ అన్యాయం? వారు, వీరు అట్లా అనుకుంటుంటే మేము ఎటు పోవాలి?

MR. SPEAKER : నర్సింహయ్య గారూ, నేను చెప్పేది అదే. ప్రశ్న పైన ఉప ప్రశ్నలు, మీ ప్రశ్నకు సంబంధము వున్న ప్రశ్నలు వేస్తే దానికి సమాధానం ఇస్తారు. అటువంటివి లేకుండా ఇటు మినిష్టరు గారు గాని, సభ్యులు గాని డీవియేట్ కావడానికి there is no scope. ఎందుకంటే ఇది క్వొశ్చన్ అవర్. It is not a debate. అందుకొరకు whether it is the Minister or the Members, both the sides should strictly confine only to the question.

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఎప్పటి లోగా చేస్తారు?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఇది 2 of 94 చట్టానికి సంబంధించినటువంటిది. ఆర్‌టిసి., ప్రపోజల్ పంపారు. కొంతమంది దగ్గర, దగ్గరగా 2,176 మంది డ్రైవర్స్‌కు సంబంధించి, 1574 మంది కండక్టర్స్‌కు సంబంధించి, వీరందరూ 1994వ సంవత్సరము తరువాత అపాయింట్ అయినటువంటి వారు. అగ్రిమెంట్ కూడా చాలా క్లియర్‌గా చేసుకున్నారు. As per the Act, with the permission of the Government అది కూడా మీరు చూడాలి. అగ్రిమెంట్ చేసేటప్పుడు కూడా బోత్ పార్టీస్ ......

( అంతరాయం )

నర్సింహయ్య గారిని కాని, వెంకట రెడ్డి గారిని కాని, మీరు ఒకసారి అగ్రిమెంటు చూడమనండి. సార్, చట్ట ప్రకారంగా ప్రభుత్వానికి పంపించారు. As per the Act with the permission of the Government, దీనికి సంబంధించి చట్టంలో మార్పులు తీసుకురావలసిన అవసరముంది. ప్రభుత్వానికి కార్మికుల మీద వ్యతిరేకత వుంటే, మేము చేసినంతమటుకు ఇంతవరకూ ఆర్‌టిసి., చరిత్రలో భారత దేశంలో ఎవరూ చేయలేదు. రాష్ట్రం వారీగా .....

( తెలుగు దేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

కూర్చోమనేకాడికి చెప్పడం ఎందుకు? కూర్చోండి. ఏం మాట్లాడేది. మర్యాదగా మాట్లాడండి. మర్యాద తప్పి మాట్లాడితే ఒప్పుకోం. ఏం మాట్లాడుతారు. కూర్చో, కూర్చో అంటే కూర్చున్నే కాడికి ఎందుకు చెప్పాలి? ఎందుకు క్వొశ్చన్‌లు అడిగారు చెప్పటానికేగా. ఏం, కూర్చో అంటున్నారు, ఏమిటిది? మర్యాదగా మాట్లాడమనండి అధ్యక్షా. మర్యాద తప్పి మాట్లాడితే మాత్రం ఒప్పుకోం అధ్యక్షా. ఏమిటిది?

ఇప్పుడు సంస్థకు మా ప్రభుత్వమే చేసింది. కార్మికులకు సెటిల్‌మెంట్ కూడా ఈ ప్రభుత్వమే చేసింది. ఏ ప్రభుత్వము కూడా చేయలేదు. గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పమనండి వాళ్లను. భారతదేశ చరిత్రలో, పబ్లిక్ సెక్టార్‌లోని కార్మికులకు చేసినటువంటి సందర్భాలు ఏ రాష్ట్రములో చేశారు? చెప్పమనండి. మేము చేశాము. ఆర్‌టిసి., సర్వనాశనం అయ్యి, లిక్విడేట్ అయిన స్టేజ్‌లో మా చేతికి వచ్చింది. సంస్థను దృష్టిలో పెట్టుకొని, సంస్థ బాగోగులను దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత వరకూ ప్రభుత్వానికి వున్నటువంటి సోర్సెస్‌తో మాగ్జిమం ఆర్‌టిసి.,కి చేశాము. ఆర్‌టిసి., కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దీనిని కూడా పరిశీలిస్తామని అన్నాము. చట్టం దృష్ట్యా, చట్ట పరిధిలో ఎంతవరకూ మాగ్జిమం ఆలోచించాలో, అంతవరకూ మాగ్జిమం ఆలోచించి, ఆర్‌టిసి.,కి మేము పని చేస్తున్నాము.

( అంతరాయం )

MR. SPEAKER : That is enough. Already ..........

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారిని మేము చాలా స్పెసిఫిక్‌గా అగ్రిమెంట్ ప్రకారంగా అడిగాను. మేము అల్లరి చేయము, ప్రొటెస్ట్ చేసే అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER : Protest should be brief.

శ్రీ నోముల నర్సింహయ్య : ఎందుకు ప్రొటెస్ట్ చేశారని నన్ను బయట అడిగితే నేను చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ : అంటే ఇది చర్చనా? చెప్పండి. క్వొశ్చన్ అవర్ ఇది.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, 2 of 94 ని ఎగ్జెంప్ట్ చేసినట్లుగా గవర్నమెంట్ 2005లో ప్రకటించింది. 2007లో వున్నాము. ఇది పాలకులకు లజ్జాకరమైన అంశం సార్. 2007 ఇది. 2005 సార్ అది. ఇంకొకటి ఏమిటంటే జిల్లాల వారీగా క్యాజువల్ లేబర్‌ను బదిలీ చేస్తున్నారు. ఆడవారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పాపం ఒప్పుకున్నారు. శాశ్విత ఉద్యోగులు బోలెడంత మంది రిటైర్ అవుతున్నారు. ఐదువేల మంది డ్రైవర్స్ పది సంవత్సరాల నుండి పర్మినెంట్ కాలేదు. అర చేతిలో వైకుంఠం చూపించారు ఇటు వున్నప్పుడు. నమ్మి మీకు అధికారం ఇచ్చారు. కొన్ని చేశారు. అసలు చేయడం లేదు అని నేను అనడం లేదు. కాని మీరు అర చేతిలో బెల్లం పెట్టి, మోచేతితో నాకిస్తున్నారు. ఇది తప్పా, కాదా? ఒప్పుకోవడం లేదు. కష్టాలన్నీ వీళ్ల పెంచారని అంటున్నారు, మరి ఆ కష్టాలు తీర్చడానికి మీరు వచ్చారు. మాట మారింది. కుర్చీలు మారగానే మాటలు మారితే ఎవరిని మోసం చేస్తారు? ఎవరి అవకాశవాదం సార్ ఇది? మేము పాలకులను ఖచ్చితంగా అడుగుతున్నాము. మేము అడిగితే ఏముంది, మీరు ఒప్పుకున్నది చేస్తారా, చెయ్యరా అని అడుగుతున్నాను. ఇప్పుడు వున్న పరిస్థితులలో పది సంవత్సరాలు పర్మినెంట్‌కు ఎప్పుడు మీరు ఒప్పుకున్నారు? మీరు చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రజాస్వామ్యానికి చేసిన బాసలను దుర్మార్గంగా మోసం చేయడం తప్పు. ఇది ఏ రకంగా సరైంది కాదు. కనీసం వినడానికి కూడా ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఒప్పుకున్నది 2005లో. 2007 వరకు కూడా ఎక్కడో బుట్టదాఖలా చేసింది. ప్రయివేటు సర్వీసులు కోకొల్లలుగా సాగుతున్నా సరే, కనువిప్పని ప్రభుత్వం. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్‌కు ఇప్పుడు ఇచ్చారు నోటిఫికేషన్. అంటే ఇది చేయాలని వుందా సార్ ఈ ప్రభుత్వానికి? వాస్తవానికి గత పాలకుల లాగానే, గత

ప్రభుత్వంలాగానే దాటవేస్తున్నారని స్పష్టమైంది. అందుకని మీరు ఆర్‌టిసి.,ని కావాలని నాశనం చేసే కార్యక్రమాలు చేస్తూ ప్రపంచ బ్యాంకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారు. 2 of 94 Actకి సంబంధించి అమలుచేస్తున్నారని, అందుకోసమని నేను సిపియం., పార్టీ తరపున నిరశిస్తున్నాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, నేను చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. 1994వ సంవత్సరము నుండి వున్న క్యాజువల్ లేబర్ దాదాపు 12,13 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వారు అనేక ఆందోళనలు, పోరాటాలు చేసి 2005వ సంవత్సరములో యూనియన్‌లతో అగ్రిమెంట్ కుదిరింది. అగ్రిమెంట్‌లో ఏవేవి ఒప్పందాలు చేసుకున్నారో వాటిని గౌరవించకపోవడం, ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత కూడా ఒప్పందాలు చేసుకున్నారు. మీ సమక్షంలోనే శాసనసభను స్తంభింప చేశాము. ఆ తరువాత ట్రాన్స్‌పోర్టు మినిష్టరుగారి సమక్షంలో అగ్రిమెంట్ అయింది. దానిని కూడా అమలుపరచకపోతే ఎప్పుడు అమలు చేస్తారు? మంత్రిగారు సమాధానం సరిగా చెప్పలేదు. పరిశీలనలో వుందని అంటున్నారు. ఎప్పటిదాకా పరిశీలనలో వుంటుంది? ఈ పరిశీలనకు సమయం, సందర్భం వుండదా? వాళ్లు 12 సంవత్సరాలుగా మనోవేదనకు గురవుతున్నారు. ఉద్యోగ భద్రత లేనటువంటి పరిస్థితిలో వున్నారు. వారు నిరాశా, నిస్పృలకు గురవుతున్నారు. ఇప్పటికే చాలామంది రిటైర్ అవుతున్న స్థితిలో వున్నారు. అందుకని ఆర్‌టిసి.,ని నమ్ముకున్న వారి బ్రతుకులు సమ్మె అవుతున్నాయి. వారి బ్రతుకులు బజారున పడుతున్నాయి. క్యాజువల్ లేబర్ పట్ల ఈ ప్రభుత్వం సానుకూలంగా వుందని చెబుతున్నారు. ఇటువంటి దశలో ఇప్పుడు మంత్రిగారు స్పెసిఫిక్‌గా ఆన్సర్ ఇవ్వలేదు. ఉద్యోగ సంఘాలు అన్నీ కూడా ఈ సమస్య పైన సమ్మెలోకి పోతున్నాయి. ఆర్‌టిసి., ఎంప్లాయిస్‌కి సంబంధించి మేము అనేకసార్లు విజ్ఞప్తి చేశాము. ఇటువంటి సమస్యలు పరిష్కారం చేయడం లేదు కాబట్టి మేము నిరశనను వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీ శాసన సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒక మాట చెప్పింది, అధికారంలోకి వచ్చిన తరువాత ఒక మాట మాట్లాడుతుంది. రాజశేఖర రెడ్డి గారు, మేము, సిపిఐ., సిపియం., సోదరులు సుందరయ్య విజ్ఞానభవన్‌లో మీటింగ్ పెట్టి, ఆర్‌టిసి., కార్మికులను ఆదుకుంటామని, క్యాజువల్ లేబర్‌ను పర్మినెంట్ చేస్తామని, వారికి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రతిపక్ష నాయకుడిగా వున్నప్పుడు చెప్పారు. తరువాత ఇప్పుడు ఆర్‌టిసి., క్యాజువల్ కార్మికులను ట్రాన్స్‌ఫర్ చేయడం ఎంత దౌర్జన్యం? సార్. క్యాజువల్ వారిని ట్రాన్స్‌ఫర్ చేయకూడదు సార్. క్యాజువల్ లేబర్ క్యాజువల్‌గా పనిచేసుకుంటారు. లేడీస్‌ని రాత్రిపూట వేస్తున్నారు. ఎంత అన్యాయం చేస్తున్నారు. వారిని పర్మినెంట్ చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు కాబట్టి మేము టిఆర్‌యస్., తరపున సీరియస్‌గా నిరశన తెలియజేస్తూ, వాకౌట్ చేస్తున్నాను.

(టి.ఆర్.ఎస్. పార్టీ శాసన సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం) : అధ్యక్షా, క్యాజువల్ లేబర్‌ని ట్రాన్స్‌ఫర్ చేయడం చాలా తప్పు. ఇది కరెక్ట్ కాదు. మేము ఆ విషయం అడిగాము. ట్రాన్స్‌ఫర్ చేయవద్దని అడిగితే మంత్రిగారు సమాధానం చెప్పే పరిస్థితిలో లేరు. ఈ రోజున ఆర్‌టిసి., ఎంప్లాయిస్ వెళ్లి ఏవైతే ఇల్లీగల్ బస్సులున్నాయో, ఆ బస్సులకు అడ్డంగా పడుకొని ఆపే పరిస్థితిలో వున్నారు. ఎన్నికల ముందు చెప్పిన దానికి పూర్తి వ్యతిరేకంగా ఈ రోజున పనిచేసే పరిస్థితి వస్తుంది. ఎక్కడా కూడా ఆర్‌టిసి., ఎంప్లాయిస్ భద్రత గాని, చట్ట ప్రకారం క్యాజువల్

లేబర్‌ని పర్మినెంట్ చేయడం గాని, ఇవన్నీ చేయడం లేదు. దీనిని ఎప్పుడు చేస్తారో చెప్పమని మా పార్టీ అడిగినా చెప్పే పరిస్థితిలో లేరు. మేము అడిగితే ఎదురుదాడి చేస్తున్నారు తప్ప మూడు సంవత్సరములు అయినా కూడా ఇంకా సమాధానం చెప్పకుండా ఎదురు దాడి చేయడం కరెక్ట్ కాదు. మీరేదైనా చేసింది చెప్పుకోండి గాని ఎదురుదాడి చేయడం మానాలి. దీనికి ప్రొటెస్ట్‌గా, మా పార్టీ ప్రొటెస్ట్ చేస్తూ కూర్చుంటున్నాను.

ఉ.9.20

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఆర్‌టిసి., గురించి, ఆర్‌టిసి., కార్మికుల గురించి మా నాయకుడికి బాగా తెలుసు. ఆయన ఎన్నో ఉద్యమాలు చేసినటువంటి వ్యక్తిగా, కార్మికులతో మమైకమైన వ్యక్తిగా ........

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

అడిగారు, నన్ను చెప్పనివ్వండి. మీరు ప్రొటెస్ట్ చేశారు. తరువాత మాట్లాడే రైట్ ఎవరికీ లేదు. మీరు రన్నింగ్ కామెంటరీ ఆపితే చెబుతాను. ఏమి చేశారో చెప్పుకోమన్నారు అధ్యక్షా. చట్టం గురించి చెప్పమన్నారు ప్రతిపక్ష నాయకుడు గారు. మరి వారి నాయకుడి మాట మీద వారికే గౌరవం లేదు. వారి నాయకుడి మాటకే నేను సమాధానం చెబుతాను. ఏమి చేశామో చెప్పుకుంటాము ఆర్‌టిసి.,కి. మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్‌టిసి.,ని ఆదుకుంటామని చెప్పారు. మేము అధ్యక్షా, వాళ్లకు 45 కోట్లరూపాయల ప్రాఫిట్‌తో, 74 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో, ఇప్పుడు వున్న ప్రతిపక్ష నాయకుడు గారు ఇక్కడ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చెప్పారు. ఆర్‌టిసి.,ని ఆయన పాదం పెట్టిన మొదటి సంవత్సరము ఎంత గొప్ప పాదమో ఆలోచించండి. 74 నుండి 70 శాతానికి పడిపోయింది. 45 కోట్ల రూపాయల నుండి 6 కోట్ల రూపాయలకు ప్రాఫిట్ పడిపోయింది. ఇక 1997-98 వచ్చేసరికి 6 కోట్ల రూపాయల లాభాల నుండి 50 కోట్ల రూపాయల నష్టంలోకి వచ్చింది. 74 శాతం ఆక్యుపెన్సీ రేషియో నుండి 69 శాతానికి వచ్చింది. 1998-99లో 50 కోట్ల రూపాయల నష్టం 100 కోట్ల రూపాయలకు పడిపోయింది. 100 నుండి 68 శాతానికి ఆక్యుపెన్సీ రేషియో పడిపోయింది. 1999-2001 సంవత్సరానికి 152 కోట్ల నష్టం, 67 శాతం ఆక్యుపెన్సీ రేషియో. అయ్యా, ఆయన గారి ఘనత ఎంత పెద్ద ఘనత వుందని చట్టం గురించి చెప్పారు. చట్టం అంటే ఏమిటి? 2 of 94 అంటే ఏమిటి? తొమ్మిది సంవత్సరములు ముఖ్యమంత్రిగా చేసిన ఆయన చట్ట ప్రకారంగా రెగ్యులరైజ్ చేయమని అన్నాడు. ఏ చట్టమో చెప్పమనండి? ఏ చట్ట ప్రకారమో చెప్పమనండి? నేను అడుగుతున్నాను ప్రతిపక్ష నాయకుడిని. ఏ చట్ట ప్రకారంగా రెగ్యులరైజ్ చేయాలో చెప్పమనండి. ఎనిమిదిన్నర సంవత్సరములు ముఖ్యమంత్రిగా చేశారు, ఏ చట్ట ప్రకారంగానో చెప్పమనండి, నేను చెబుతాను.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, చట్ట ప్రకారంగా యాక్ట్ చేయడానికి ఈ రోజున నేను సిద్ధముగా వున్నాను. ఏ చట్ట ప్రకారమో ప్రతిపక్ష నాయకుడిని చెప్పమనండి. వట్టి గాలి మాటలు మాట్లాడి, కూర్చుంటే కుదురుతుందని అనుకుంటున్నారా ఏమిటి? గాలి మాటలు వద్దు. ఏ చట్ట ప్రకారమో చెప్పమనండి. జనార్ధన రెడ్డి గారూ, మీరు అడిగిన చట్టం కూడా చెబుతాను నేను, ఒక్క నిమిషం. మా ప్రభుత్వం వచ్చేసరికి సంవత్సరానికి 250 కోట్ల రూపాయల నష్టంతో, with accumulate loss 1255 కోట్ల రూపాయలతో మాకు సంస్థను అప్పజెప్పారు.

( అంతరాయం )

అధ్యక్షా, ఆయన చట్ట ప్రకారం అని, ఏ చట్ట ప్రకారమండి, ఎందుకు ఆ విధంగా చేస్తాడు. బుకాయించి బ్రతకడం కాదు, ఎవరిని బుకాయిస్తారు. బెదిరించినట్లు మాట్లాడితే ఎట్లా? మీరు అమాయకులు, మెత్తగా కూర్చున్నారని మిమ్ములను మాత్రం బాగా బెదిరిస్తున్నారు. అట్లా బెదిరించి, బ్రతకాలంటే కుదరదు. చెప్పమనండి, ఏమి చేశారు? మేము చెబుతాము. చట్టమని అన్నారు, ఏ చట్టమో చెప్పమనండి, మేము చెబుతాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 24 రోజులు స్ట్రయిక్ చేస్తే రెండు శాతం ట్యాక్స్ తగ్గించారు. 12.5 శాతం వున్న ట్యాక్స్‌ను 7 శాతానికి తగ్గించాము. 10 శాతం ట్యాక్స్‌ను 5 శాతానికి తగ్గించాము. ఎప్పుడూ కూడా ఆర్‌టిసి.,కి వంద శాతం రియంబర్స్‌మెంట్ ప్రామిస్ చేస్తే తప్పు లేదు. మహిళలకు, విద్యార్థులకు ఫ్రీ పాసులు ఇస్తామని ఆనాడు వాళ్లకు ప్రామిస్ చేశారు. ఆర్‌టిసి.,ని తీసుకువెళ్లి గంగలో కలవమన్నాడు. ఏ సంవత్సరము అయినా వంద కోట్ల నుండి ఒక్క రూపాయి అయినా ఇచ్చిన పరిస్థితిలో వుందా? 50 శాతం ఇస్తామని ఆనాడు ఆయన, ఏ రోజు అయినా సరే, as per as his promise, ఒక్క రోజు అయినా సరే ఆర్‌టిసి.,కి వంద కోట్ల రూపాయలకు మించి ఒక్క పైసా కూడా ఇచ్చాడా అని నేను అడుగుతున్నాను. ప్రామిస్‌లు మాత్రం తెగ చేసేశాడు రాజకీయంగా. ప్రామిస్‌లు చేసి, ప్రజలను మోసం చేసి, ఆర్‌టిసి., నెత్తిన వేసి, ఆర్‌టిసి.,ని తీసుకువెళ్లి సముద్రంలో కలవమన్నాడు తప్ప ఒక్క పైసా కూడా ఆర్‌టిసి.,కి ఇచ్చాడా అని నేను అడుగుతున్నాను. ఈ రోజున వంద శాతం రియంబర్స్‌మెంట్ ఇస్తామని ఒప్పుకున్నారు. 2004-05 సంవత్సరానికి ఆర్‌టిసి., ట్యాక్స్ బకాయిలు with penal interestతో కలిపి 900 కోట్ల రూపాయల బకాయిలు ప్రభుత్వంనకు వున్నప్పటికీ కూడా, బకాయిలు అడక్కుండా ప్రభుత్వ ఈక్విటీ వుంది. 2005-06 సంవత్సరానికి వున్నటువంటి 440 కోట్ల రూపాయల చిల్లర వంద శాతం రియంబర్స్‌మెంట్ ఇచ్చినటువంటి ఘనత ఈ ప్రభుత్వానికి వుంది. ఆర్‌టిసి., పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీలో పని చేస్తుందని, 1,17,000 మంది కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఇచ్చారు. ఇక ఇలొసిట్ ఆపరేటర్స్‌ను ఎవరు పెంచి పోషించారు. మీరు జీవో ఇస్తే హైకోర్టు కొట్టివేస్తే, దానిని గురించి పట్టించుకోకపోతే మేము వచ్చిన తరువాత చట్టము చేసి, 3,500 రూపాయల చొప్పున ఆపరేటర్స్‌కి అని అన్నాము. మీరు మాకు అప్పచెప్పిన నాటికి, ఈ రోజుకి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆదాయం లెక్కలు చెబుతాను. వంద శాతం పెరిగింది. వున్నటువంటి షార్టేజీ ఆఫ్ స్టాఫ్‌తో, వీటన్నింటిని దృ ష్టిలో పెట్టుకొని, ఆర్గనైజేషన్‌ను దృష్టిలో పెట్టుకొని, ఇప్పుడు ఆయన అన్నాడు చట్ట పరిధి అని, చట్ట పరిధిలో ఏముంది? 1993 నాటికి ఐదు సంవత్సరములు పూర్తి అయిన వారిని, 1993 నాటికి పని చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయమని వుంది. పి. జనార్ధన రెడ్డి గారు చట్టం గురించి ......

( అంతరాయం )

శ్రీ ఇ. దయాకర్ రావు : ఐదు నిమిషాలు మాట్లాడారు, మినిష్టరు గారూ మీ ఇష్టమా?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అంటే అంతా నీ ఇష్టమా.

మిస్టర్ స్పీకర్ : మినిష్టరు గారూ, పూర్తి చేయండి.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, Central Act, Industrial Dispute Act ప్రకారంగా 240 రోజులు పని చేస్తే One month నోటీసు ఇవ్వకుండా తీసివేయడానికి లేదు. రెగ్యులరైజ్ అని లేదు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ ........

( అంతరాయం )

వుంటే చూపించమని చెప్పండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి ః సార్, ఆఫీసర్స్‌ను పిలవండి, నేను కూడా వుంటాను.

MR. SPEAKER : Please complete.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః Industrial Dispute Act ప్రకారంగా 240 పని చేస్తే, One month before notice ఇవ్వకుండా తీసివేయకూడదు అనేది సెంట్రల్ యాక్ట్.

( అంతరాయం )

నాకు వున్న సమాచారం అది. 240 రోజులు పని చేసిన వారిని ఒన్ మంత్ నోటీసు ఇచ్చి తీసివేయాలి తప్ప నోటీసు ఇవ్వకుండా తీసివెయ్యకూడదు అని వుంది తప్ప రెగ్యులరైజ్ చేయమని అని మాత్రం ఎక్కడా లేదు. Act 2 of 94 ప్రకారం మాత్రం, 1993కి ముందు ఐదు సంవత్సరములు కంప్లీట్ చేసిన వారిని, చట్ట ప్రకారంగా మేము వ్యతిరేకంగా లేము. మేము వ్యతిరేకంగా వున్నామని ఏ రోజూ చెప్పలేదు. ఈ హౌస్‌లో ఎప్పుడూ కూడా చెప్పలేదు. ఈ రోజున ఆర్‌టిసి.,కి సంబంధించి, ఆర్‌టిసి., బకాయిలకు సంబంధించి సంవత్సరానికి 250 కోట్ల రూపాయల నష్టముతో 60 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో దానిని స్క్రాప్ స్టేజీలో మేము వచ్చేనాటికి అప్పజెప్పారు. ఈ రోజున మళ్లీ వంద కోట్ల రూపాయల ప్రాఫిట్‌తో, 70 శాతం ఆక్యుపెన్సీ రేషియోకు తీసుకువెళ్లాము కాబట్టే వర్కర్స్‌ని దృష్టిలో పెట్టుకొని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి అగ్రిమెంట్‌ను చేశాము. ఈ రోజున చెబుతున్నాను నరసింహయ్య గారూ, వెస్ట్ బెంగాల్‌లో 90 శాతం ప్రయివేటు చట్టములో పని చేస్తుంది, 10 శాతం మాత్రమే పబ్లిక్ సెక్టారులో పనిచేస్తుంది. కేరళలో 75 శాతం ప్రయివేటు సెక్టారులో నడుస్తుంది, 25 శాతం పబ్లిక్ సెక్టారులో నడుస్తుంది. మన రాష్ట్రములో 95 శాతం పబ్లిక్ సెక్టారులో నడుస్తుంది. ఇప్పుడు పబ్లిక్ సెక్టారుకి మన రాష్ట్రములో చేసినంత ఇంకే రాష్ట్రములో చేయడం లేదు. చెప్పమనండి నరసింహయ్య గారిని, నేను చెప్పినటువంటి ఫిగర్స్ తప్పో, లేదో? జ్యోతిబసు గారు వున్నప్పుడు 80 శాతం ప్రయివేటు సెక్టారులో వుంటే, 20 శాతం పబ్లిక్ సెక్టారులో వుండేది. కొత్తగా ముఖ్యమంత్రి వచ్చిన తరువాత దానిని దగ్గర, దగ్గరగా 90 శాతం ప్రయివేటైజ్ చేసినటువంటి పరిస్థితి, 10 శాతం మాత్రమే పబ్లిక్ సెక్టారులో వుంది.

ఉ.9-30

ఆర్టీసీని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం అందుబాటులో ఉన్న వనరులతో ఒక్క పైసా గూడా ప్రజలపై అదనపు పన్ను భారం వేయకుండా ముఖ్యమంత్రిగారు కేటాయించిన బడ్జెట్‌లోనే ఈ కార్యక్రమాలన్ని చేస్తున్నాం . ఆ బడ్జెట్‌లోనే డీజిల్ ఖర్చు పెరిగినా కూడా ఈ సంవత్సరం వేతనాలమీద అదనంగా 170 కోట్ల రూపాయాలు, గత సంవత్సర బకాయిలు 170 కోట్ల రూపాయల అదనపు భారం మొత్తంగా 340 కోట్ల రూపాయల భారం సంస్థపై పడినా అవన్నీ భరిస్తూ ఒక్క పైసా పన్ను వేయకుండా వంద కోట్ల రూపాయల లాభం ఆర్టీసీ సంస్థ ఆర్జించి తన సామర్థ్యాన్ని పెంచుకొంది. ఖచ్చితమైన, కఠినమైన నిర్ణయాలు తీసుకుంటూ సంస్థను తిరిగి బాగుచేయాలని, కార్మికుల శ్రేయస్సు కూడా బాగుండాలనే ఉద్దేశ్యంతో ఈ సంస్థను ముందుకు తీసుకెళుతున్నాం . ఖచ్చితంగా సంస్థను బాగుచేయాలనే మేం సానుకూలంగా ఆలోచన చేస్తున్నాం. ఆ దిశలో

పరిశీలన కూడా చేస్తున్నాం.   ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయమై రెండు సార్లు సమావేశం నిర్వహించడం జరిగింది. ఆ విధంగా తప్పకుండా పరిశీలిస్తామని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : Question No.142(7481) has been postponed at the request of the Member.

Question No.7471, Minister for Tourism, Sugar, Major Industries, Commerce and Export Promotion.

DR.(MRS.)J. GEETA REDDY : Before I start answering, Volkswagon is nothing new. But I am bound to answer. So, I shall answer.

## వోక్స్ వాగన్ కంపెనీ స్థాపన

ప్రశ్న నెం 143 (7471)

Sri G. Kishan Reddy (Himayatnagar) - Will the Minister for Tourism, Major Industries, Commerce and Export Promotion be pleased to state:

a) Whether it is a fact that the State Government have entered into an agreement with Volkswagen Company to establish a Car industry in our State and deposited certain amount of money to an agency of the said company;
b) If so, the details thereof;
c) Whether the permission of Foreign Exchange has been obtained for the payment of money to the Foreign Company; whether the Government have ordered for a comprehensive enquiry into the issue;
d) If so, the time by which the enquiry will be completed and the time by which Volks Wagon Car Industry will be established;
e) Whether the company has expressed its inability to establish Car Industry in the State; if so, the details thereof; and
f) Whether the amount paid by the Government has been repaid by the said Company?

**MINISTER FOR MAJOR INDUSTRIES (MRS.) J. GEETA REDDY) :**

a) & b) Government of Andhra Pradesh and Volkswagen AG had exchanged letters on Volkswagen setting up of a unit in Andhra Pradesh. In pursuance thereof and on the specific request of the Head of Volkswagen India Project, an amount of Rs.11.67 crore was released towards equity of the company nominated for the purpose.

c) Since the money was released in Indian rupees to an Indian Company nominated by Volkswagen, the question of obtaining permission for remitting foreign exchange did not arise.

The Government have ordered a CBI Investigation into the issue.

d) Investigation by CBI is under progress.

e) The Head of Volkswagon India Project conveyed to the Government of Andhra Pradesh on 21-8-2006 that keeping in view the criteria like local presence of meaningful automotive suppliers and geographic proximity to existing production units of the Volkswagon AG in India, they had decided not to set up a production facility in Andhra Pradesh.

f) The Volkswagon AG, owning the responsibility, came forward to repay Rs.11.67 crores on 6th September, 2006 to Government of Andhra Pradesh. The

Government declined to accept the said money as the CBI investigation is in progress.

DR. (MRS.)J.GEETA REDDY : It is like teaching A,B,C,D, to the students. వారి ప్రశ్నలు ఏబీసీడీలు పోయి ఎఫ్‌వరకు వచ్చాయి. ఇంకా వారు ఏమి ప్రశ్నలు వేస్తారో నాకు తెలియదు.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు మాకు అవినీతి విషయంలో ఏబీసీడీలు రావు తల్లీ. మీ అనుభవం జడ్‌వరకు పోయింది. ఇంకేమైనా లాంగ్వేజ్ ఉంటే మీ అవినీతి అక్కడవరకు వెళ్లేటట్లు ఉంది. ఇంటర్నేషనల్ లెవల్‌కు పోయారు మీరు.

DR. (MRS.)J.GEETA REDDY : Sir, I protest about it. వారు డైరక్టుగా నన్నే నిందిస్తున్నారు. మా అవినీతి ఇడ్‌వరకు పోతుంది అన్నారు. అధ్యక్షా, ఏమిటండీ వారు అలా మాట్లాడుతున్నారు. మహిళా మంత్రిని సభలో అలా అనడం ఏమిటి? మీ పార్టీ, తెలుగుదేశం ఎన్డీయేలో ముఖ్య భాగస్వాములుగా ఉన్నారు. మీ రెండు పార్టీలు లేకపోతే ఎన్‌ఏయే లేదు. మీరు ఒక్క కార్ల ఫ్యాక్టరీ కూడా తీసురాలేకపోయారు. మీరు ఇప్పుడు అవినీతి గురించి మాట్లాడుతున్నారు. I take strong objection. I have every right to protest.

MR.SPEAKER: On the subject.

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, ఆ విషయం జనం చెబుతున్నారు, నేను చెప్పాల్సిన అవసరం లేదు. వశిష్ట వాహన్ కంపెనీకి నిబంధనలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పదకొండు కోట్ల రూపాయలు మీరు ఇచ్చారా, లేదా? గత అసెంబ్లీ సమావేశాల సమయంలో మీరూ, ముఖ్యమంత్రిగారు కంపెనీని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొస్తామని చెప్పారా? లేదా? ఆ సమయంలో మంత్రిగారు ఈ విషయం తెలియజేయాలి. మంత్రిగారు ఏమో అసెంబ్లీలో చర్చ జరిగింది, ఇప్పుడు మరలా ఎందుకు చర్చకు తీసుకొచ్చారని అంటున్నారు. మీరు రికార్డులు చూడండి. వోక్స్‌వ్యాగన్ గురించి ఈ అసెంబ్లీలో చర్చ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు పాల్గొని సీబీఐ ఎంక్వయిరీ ఆదేశించామని, వోక్స్‌వ్యాగన్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌కు వస్తుంది, తప్పకుండా తీసుకొస్తామని, తెస్తామని చెప్పారు. మీరు ఆ కంపెనీని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చారా? అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత మాకు వచ్చిన సమాచారం మేరకు, మీరిచ్చిన సమాధానం ప్రకారం ఈ వోక్స్‌వ్యాగన్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌కు రావడంలేదని తెలిసింది. కాబట్టి అడిగే హక్కు మాకుంది కావున మంత్రిగారు మీద్వారా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఇంత పెద్ద వోక్స్‌వ్యాగన్ కంపెనీకి సంబంధించి 11.67 కోట్ల రూపాయలు అడ్రస్ లేని కంపెనీకి, బ్రోకర్‌కు డబ్బులు ఇచ్చి, మరలా మమ్ములను విమర్శించే నైతిక హక్కు మీకు ఎక్కడిది? ఈ విషయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలియకుండా డబ్బులు చెల్లించిన విషయం వాస్తవమేనా? సాధారణంగా కంపెనీల స్థాపనకు అనేక విధాలైన క్లియరెన్స్‌లు తీసుకోవాలి. అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొంటున్న సందర్భాలలో భారతీయ ప్రతినిది ఉన్నారంటున్నారు. ఆ భారతీయ ప్రతినిధికి ఆ రంగంలో అనుభవమున్నదా? ఆ ప్రతినిధికి ఏ రకంగా ఇచ్చారు?

అదే విధంగా వోక్స్‌వ్యాగన్ ఇండియా అనే కంపెనీ సెపరేట్‌గా ఉంది. ఆ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేయడంకోసం, భారతదేశంలో ఆ కంపెనీ స్థాపించడంకోసం వోక్స్‌వ్యాగన్ ఇండియా కంపెనీ ఉన్నప్పుడు మరలా మధ్యలో ఉన్నటువంటి బ్రోకర్ కంపెనీకి డబ్బు ఎందుకిచ్చారు? వోక్స్‌వ్యాగన్ ఇండియా అనే కంపెనీ

ఉన్నప్పుడు ఆ కంపెనీకి సంబంధించి మనం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా క్లియరెన్స్ తీసుకొన్నారా? విదేశీ మారక ద్రవ్యం చెల్లించడంకోసం క్లియరెన్స్ తీసుకున్నారా? కేంద్ర ప్రభుత్వంనుంచి క్లియరెన్స్ తీసుకున్నారా? ఏ విధంగా 11.67 కోట్ల రూపాయలు మీరు ఈక్విటీ చెల్లించారు? ఒరిజనల్‌గా వోక్స్‌వ్యాగన్ ఇండియా కంపెనీ వారి షేర్ ట్రాన్స్‌ఫర్ చేయకముందే మన రాష్ట్రం నుంచి 11.67 కోట్ల రూపాయలు ఎందుకు చెల్లించారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఈ వశిష్ట వాహన్ బ్రోకర్ కంపెనీ ఎవరిది? ఆ బ్రోకర్ కంపెనీకి నిధులివ్వాలని ఎవరు ఆదేశించారు? క్యాబినెట్‌లో నిర్ణయించడం జరిగిందా? ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారిని గానీ, కేంద్ర ప్రభుత్వాన్ని కానీ అడిగారా? విదేశీ కంపెనీలకు నిధులు ఇస్తున్నప్పుడు ఆ నిధులు ఎక్కడికి వెళుతున్నది, ఆ కంపెనీ ఎవరిది అన్న దృష్టితో ఆలోచన చేయాల్సిన అవసముంది కావున అలా చేశారా అని అడుగుతున్నాను. వోక్స్‌వ్యాగన్ కంపెనీ కాకుండా ఇంకేదేనా విదేశీ కంపెనీలకు వశిష్ట వాహన్ మీడియేటర్‌గా పనిచేసిందా? ఆ కంపెనీకి ఈ విషయంలో ఏమైనా అనుభవముందా? భారతదేశంలో విదేశీ కంపెనీలు తీసుకరావడానికి ఒక ప్రతినిధి అన్నారు, ఆ ప్రతినిధికి ఈరకమైన అనుభవమున్నదా? మన రాష్ట్రంలో కాకపోయినా వోక్స్ వ్యాగన్ కంపెనీ భారతదేశంలోని పూణేలో ఏర్పాటుచేయబోతున్నారని వార్త వచ్చింది. ఆ కంపెనీకి ఈ వశిష్ట వాహన్ కంపెనీ బ్రోకరిజం చేసిందా అనే విషయంలో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

భారత కంపెనీల చట్టం ప్రకారం ఈ కంపెనీ రిజిష్టర్ అయినప్పుడు మధ్యలో వశిష్ట వాహన్ కంపెనీ ఎందుకు వచ్చింది? ఈ నేరం ఎవరిది? దోషులెవరు? ఈ పాపంలో రాష్ట్ర ప్రభుత్వం దోషినా? మంత్రిగారు దోషినా? ముఖ్యమంత్రిగారు దోషినా? లేక కాంగ్రెస్ ప్రభుత్వం దోషినా అనే విషయం చెప్పాల్సిందిగా కోరుతున్నాను. దీనిలో పెద్ద కుంభకోణం జరిగింది. ఈ కుంభకోణంలో వశిష్టుడెవరో, వాహనమెవరో తెలియజేయాల్సిన అవసరముంది.

డా.(శ్రీమతి) జె.గీతారెడ్డిః అధ్యక్షా, ప్రశ్న అంటూ పెద్ద లెక్చర్ ఇస్తే ఎట్లా? ఎట్లా గుర్తు పెట్టుకోవాలి. కిషన్‌రెడ్డిగారు నన్ను అక్యూజ్ చేసినందుకు నాకు సాక్ష్యాధారాలివ్వాలి. ఏ నుంచి జడ్‌వరకు అవినీతిలో కూరుకపోయారని నన్ను అన్నారు. దానికి వారు నాకు ప్రూఫ్ ఇవ్వాల్సిందే. I demand on the House.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ నుంచి అంతరాయం)

To substantiate my A & B answers, కొన్ని లేఖలు ఇక్కడ చదవక తప్పదు. ఎప్పటినుంచో ఈ రామాయణం జరుగుతున్నది. 2002 వ సంవత్సరం నుంచి అనగా గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు రాసిన లేఖలతో సహా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినవి. కంటిన్యువస్‌గా ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారు లేఖలు రాశారు. యనమల రామకృష్ణుడుగారు, విద్యాధరరావుగారి ఆధ్వర్యంలో రెండు ఉన్నతస్థాయి బృందాలు వెళ్లడం జరిగింది. అప్పటి నుంచి ఈ విషయం నడుస్తున్నది. వారికి ఎన్నో ఇన్సెంటివ్స్ ఇచ్చారు. రాజశేఖరరెడ్డిగారు వస్తూనే వారికి రాసి, yes he took oath on the 14th of May and in June first week only, he has written to the Company saying that if they are still interested, as the Government is a continuous process, అవే ఇన్సెంటివ్స్ మేము ఇస్తాము, దేనికి తక్కువ చేయమని రాజశేఖర్‌రెడ్డిగారు వారికి లెటర్ వ్రాయడం జరిగింది.

ఉ.9.40

అప్పటి ప్రభుత్వ హయాం నుండే ఇది జరుగుతున్నది. ఇప్పుడు కుంభకోణం అంటున్నారు. మరి అప్పుడు ఎందుకు మీరు పట్టించుకోలేదు? ఇప్పుడు కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, కుంభకోణం

అంటున్నారు. మీరు అప్పుడు ఆలోచించుకోలేదా ఈ విషయాలన్నింటి గురించి. మీ ద్వారా సభ్యులకు చెప్పేది ఏమిటంటే, మా ముఖ్యమంత్రిగారు చిత్తశుద్ధితో వారికి వ్రాయడం జరిగింది. మా గవర్నమెంట్ ట్రాన్సపరెంట్ గవర్నమెంట్ కాబట్టి, సి.బి.ఐ. ఎంక్వయిరీకి అప్పజెప్పాము. ఆ విధంగా instantaneously మీరు అప్పజెప్పరా? ఏమైనా ఎంక్వయిరీ వేశారా? This Government is so transparent. Instantly, our Chief Minister has ordered for a CBI enquiry and the CBI enquiry is going on. రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం. There are certain letters I need to read to substantiate as to what he is accusing us of.

(శ్రీ ఇ.దయాకర్‌రావు నుండి అంతరాయం)

దయాకర్‌రావుగారూ, మీ కామెంటరీ నాకు అవసరం లేదు. అధ్యక్షా, కొన్ని లెటర్స్ నేను చదవకతప్పదు. There is a letter from Helmet Schuster. He was the head of the India Project. వశిష్ట వాహన కంపెనీకి హెడ్‌గా ఉన్నాడు. ఆయన్ని ఇంటి అల్లుడుగా ట్రీట్ చేశామని చంద్రబాబునాయుడుగారు చెప్పారు. In all good faith, ఫ్యాక్టరీ వస్తుందని ఎంతో సంతోషించి డిన్నర్లు అవీ ఇవీ ఏర్పాటు చేసిన విషయాల్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను. వోక్స్ వాగన్ కంపెనీ ప్రతినిధి హెల్మెట్ షూస్టర్ జనవరి 7వ తేదీన అప్పుడు భారీ పరిశ్రమల మంత్రిగా ఉన్న బి.సత్యనారాయణగారికి ఒక లెటర్ వ్రాశారు. అందులో వారు ఏమన్నారంటే,

"After detailed deliberations, a decision has been taken by the Volkswagon AG to set up the Project in Visakhapatnam, Andhra Pradesh, India. So they have given us a letter saying that they are setting up. మేము గాలి మాటలు నమ్మలేదు. వారే లెటర్ పంపించారు. Government of Andhra Pradesh has offered a package of incentives to facilitate location and operation of the project. VWAG will have a minimum stake of 51% in the Project and the Government of Andhra Pradesh may consider to take a nominal equity position which can be redeemed at the discretion of Government of Andhra Pradesh in the Project to affirm its commitment and the last sentence is very important. The Project shall be implemented immediately. I can hand over the letter for your own inspection or for the inspection of anybody else".

After this, he said, అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ కె.వి. రావుగారు 7-1-05వ తేదీన ఒక లెటర్ వ్రాశారు. ఏమని అంటే,

To,

Mr.Schuster,

Kindly refer to your letter dated so and so. I will only read the important aspects because all these are facts. After due consideration of the proposal, the Government of Andhra Pradesh has decided to participate in the equity through our wholly owned Government Undertaking, i.e. Andhra Pradesh Industrial Infrastructure Corporation. The equity will be to the tune of Euro 5 Billion out of which Euro 2 million will be released by the APIIC immediately after confirmation from your side of the structure of the project being incorporated and the Head of Account AG or Indian Company nominated by VWAG towards the remittance which is to be made".

This is one letter the then Principal Secretary has written to Schuster. And there is another letter in reply by the Schuster dated 10-1-2005 which says, I shall only read the main points;

Mr.Rao,

With reference to your letter and the discussions we had in Hyderabad on 7-1-2005, I would like to inform you that the Company by name and style Volkswagon Private Limited has been incorporated for the purpose of establishment of Volkswagon Manufacturing Plant at Visakhapatnam , Andhra Pradesh, wherein VWAG will have a minimum stake of 51% in the Project. They also gave the name of the account shall be Volkswagon; bank shall be HSBC.

ఆ విధంగా వారు కంపెనీ అడ్రస్ ఇచ్చారు, అకౌంటర్ నంబరు ఇచ్చారు. అవన్నీ ఫ్యాక్ట్స్ కావా? Why is it he is twisting the facts? The CBI enquiry is already going on. This Government's stand is large hearted and so mature in this. మా ముఖ్యమంత్రిగారు పదే పదే చెప్పారు ఆ 11 కోట్ల రూ.లు ఎక్కడికి పోదు అని. మా డబ్బు మాకు వస్తుందని చెప్పారు. సి.బి.ఐ. వాళ్లు కొంత రికవరీ చేశారు. మిగిలిన సొమ్ము కూడా మనకు వస్తుంది. ఇంకా అనేక లెటర్లు కూడా ఉన్నాయి. సిబిఐకి ఎంక్వయిరీ కోసం అప్పజెప్పడం జరిగింది.....

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి (పరిగి) : రిజల్టు ఏమయింది?

డా.జె. గీతారెడ్డి : ఇన్‌వెస్టిగేషన్ నడుస్తోంది. అందరికీ తెలిసిందే కదా ! There are so many letters I would like to talk about.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : మంత్రిగారు కన్‌ఫ్యూజన్ అయిపోతున్నారు.

డా.జె. గీతారెడ్డి : ఏమి కన్‌ఫ్యూజన్ కావడం లేదు. Thank you very much. ఈ లెటర్ చదవడం చాలా ముఖ్యం అధ్యక్షా. There is a letter about Schuster by Ram Pitz Rider. This letter came on 25th July. సి.ఎం.గారికి వారు లెటర్ వ్రాస్తూ ఏమంటున్నారు అంటే,

Your Excellency, Dear Chief Minister,

I would like to inform you that due to the unexpected and unpleasant incidents in the recent past, VW India Project, which is only temporarily put on hold, we confirm again our serious intention and strong interest in entering the Indian market. According to the present findings, Dr. Helmet Schuster acted in India without authority and furthermore, misled the State of Andhra Pradesh . He is saying quite clearly with respect to the payments of Vashist Vahan arranged by the State of Andhra Pradesh. Sir, I want to please pay attention to this sentence. Volkswagaon will assume responsibility for the damage caused by the suspected illegal dealings of Dr.Helmet Schuster. In order to strengthen our common foundation of trust, we have commissioned the Former German Ambassador to India, Frank Elbey to represent the interests of the Company as a Special Envoy. ఈ విధంగా వ్రాస్తూ, వాళ్లు ఇంకా ఏమన్నారంటే, Elbey's responsibility will be to indicate to the authorities in India that the company's firm intention to prevent and avoid any damage to present and future relations of Volkswagon. ఈ విధంగా లెటర్స్ ఇక్కడ ఉన్నాయి. They have assumed responsibility that Schuster was the head at that time.

When Schuster says as the Head and who has been treated as a son-in-law by the then Chief Minister, he believed him. Where is the question of our friend, Sri Kishan

Reddy Garu asking me these kind of things? This is all very clear. CBI enquiry is on. What they are doing and how they are doing is something I cannot just answer now. CBI will come up with its Report in due course of time.

MR. SPEAKER : Question No. 7017.

(శ్రీ జి. కిషన్‌రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం)

Most of the matters have been addressed. Anything specific. కిషన్‌రెడ్డిగారూ ..... మీరు అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు అనుకుంటే, దానిపైనే అడగండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : మీరు satisfy అయ్యారా?

MR. SPEAKER : The matter is under investigation. You please ask your supplementaries if there is anything else. Please be very specific now.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : మంత్రిగారు ఇంత పొరపాటు జరిగిన తర్వాత కూడా ఎదురుదాడి చేస్తూ సమర్థించుకుంటున్నారంటే, వారి ధైర్యానికి మెచ్చుకోవాలి.

MR. SPEAKER : There is an enquiry going on in this matter. It is already under investigation.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, మీ ముందే సభా సమక్షంలో మంత్రిగారు ఛాలెంజ్ చేశారు. ఈ ప్రభుత్వం అవినీతికి పాల్పడినట్లుగా నిరూపించాలని. నేను నిరూపిస్తాను ఈ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని. దానికి మంత్రిగారు సిద్ధంగా ఉన్నారా?

MR. SPEAKER : There is an enquiry going on in this matter.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సభలోనే మంత్రిగారు సవాలు విసిరారు అధ్యక్షా. ఈ ప్రభుత్వం పొరపాటు చేసింది అని నేను అనను. ఈ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని అన్నాను. దానిని నిరూపిస్తారా అని ఛాలెంజ్ చేశారు మంత్రిగారు. నేను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాను. మంత్రిగారు సిద్ధంగా ఉన్నారా లేదా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా.జె. గీతారెడ్డి : ఈ ప్రభుత్వం కూడా రెడీగా ఉంది అధ్యక్షా. కాని, it is already under investigation. వాళ్లు ఏదైనా ప్రూవ్ చేయదలచుకుంటే, సి.బి.ఐ. ఎంక్వయిరీ దగ్గరకు వెళ్లి చెప్పమనండి. వారికి వాళ్లు ఎందుకు ఎవిడెన్స్ ఇవ్వరు?

ఉ.9.50

శ్రీ జి. కిషన్ రెడ్డి : మంత్రిగారు ఏమన్నారు--నేను నిరూపిస్తానా లేదా అని. అయితే నేను దానికి సిద్ధం అనగానే ప్రభుత్వం తప్పించుకుని పారిపోతున్నది......

MR. SPEAKER : Let us not deviate. మీరు ఒక నిమిషం కూర్చోండి. Will you listen to me. One minute…….ఇది క్వశ్చన్ అవర్. ఇప్పుడు మళ్లీ దీన్ని జనరలైజ్ చేయడం మంచిది కాదు either that side or this side. I have to close the issue. ఈ ప్రశ్నకు సంబంధించి ఉప ప్రశ్నలు ఏమైనా ఉంటే దాన్ని గురించే అడగండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : నేను ఒకటే అడిగాను అధ్యక్షా. వోక్స్ వాగన్ ఇండియా కంపెనీ రిజిస్టర్ అయిందా? రిజిస్టర్ అయి ఉంటే, మధ్యలో వశిష్ట వాహన కంపెనీ ఎందుకు వచ్చినట్లు? చీఫ్ సెక్రటరీగాని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కాని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కాని, ఫెరా (Foreign Exchange and Regulation Act) గాని రూ. 11.64 కోట్లు ఇవ్వడానికి ఏమైనా అనుమతి తీసుకున్నారా? మనం ఒక కంపెనీలో ఈక్విటీ షేర్స్ పెడుతున్నప్పుడు ఓరిజనల్ కంపెనీకి ఇస్తామా, లేక బ్రోకర్ కంపెనికి ఇస్తామా? గతంలో ఈ విధంగా బ్రోకర్ కంపెనీలకు చెల్లించిన ఆనవాయితీ ఉందా? చాలా వరకు రికవరీ అయిందని మంత్రిగారు చెప్పారు. ఆ కంపెనీ నుండి ఎంత రికవరీ చేశారు? ఇంకా ఎంత రికవరీ చేయాలి? వోక్స్ వోగన్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌కు రాకపోవడానికి ఎవరు కారణం? పూణెకు ఆ కంపెనీ తరలిపోవడానికి ఎవరు కారణం? ఎవరు బాధ్యత వహించాలో చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా దీనికి సంబంధించిన ఫైల్స్ అన్నీ మీ ముందర, ఫ్లోర్ లీడర్స్ ముందుర పెడతారా? సిబిఐ ఎంక్వయిరీ ఎప్పటిలోగా పూర్తవుతుంది? ఆ ఎంక్వయిరీ పూర్తి చేయడానికి మీరు ఏదైనా టైమ్ నిర్దేశించారా?

డా.జె. గీతారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులకు విషయాలు గుర్తు చేస్తున్నాను. The highest investigation authority in the Country is C.B.I.. సిబిఐకి ఎంక్వయిరీ అప్పజెప్పిన తర్వాత, మళ్లీ అవి పెట్టండీ, అన్నీ చూపించండి అంటే ఎట్లా? సిబిఐ దగ్గరకు వెళ్లి వాళ్లు అడగవచ్చు. సిబిఐ ముందు పెట్టమనండి. వాళ్లు అవినీతి గురించి అంటున్నారు. Whatever evidence they have they can go and give. Who is stopping them? ఇప్పుడు ఈ క్వశ్చన్స్ అన్నీ నన్ను అడిగితే ఎట్లా? అక్కడకు వెళ్లి చెప్పమనండి . Our Chief Minister has gone instantly and said that let there be CBI enquiry. If you really want to prove something go there and do it.

SRI G.KISHEN REDDY: Is this the answer?

DR.J.GEETHA REDDY : This is my answer.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అటువంటప్పుడు ఈ అసెంబ్లీ ఎందుకు, ఇక్కడ చర్చలు ఎందుకు అధ్యక్షా? మీరు ప్రజల డబ్బు తీసుకుని వెళ్లి వాళ్ల చేతుల్లో పెట్టారు...

డా.జె. గీతారెడ్డి : సార్, ఆనాడు అపోజిషన్ పార్టీ వాళ్లు అందరూ కలిసి, సిబిఐ ఎంక్వయిరీ వేయండి వేయండి అని అడిగితే వెంటనే వేయడం జరిగింది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మేము న్యాయ విచారణ అడిగాము.

డా.జె. గీతారెడ్డి : సార్, కిషన్‌రెడ్డిగారికి ఇంకొక విషయం అర్థం కావడం లేదు. This has been given in Indian rupees. ఫెరా నుండి పర్మిషన్ తీసుకున్నారా అని అడిగారు. ఇండియా కంపెనీకి

ఇండియన్ కరెన్సీలో డబ్బు ఇస్తే, దానికి ఫెరా పర్మిషన్ ఎందుకు? I want to clarify it again Sir. వాళ్లు మనకు ఒక లెటర్ వ్రాశారు. కావాలంటే, మీరు కూడా తీసుకోండి అధ్యక్షా. వాళ్లు అందులో క్లియర్‌గా చెప్పారు. It is a company incorporated and nominated by Volkswagon. మేము వశిష్ఠ వాహన కంపెనీని నామినేట్ చేస్తున్నాము, దానికే డబ్బులు కట్టండి అని క్లియర్‌గా చెప్పారు. That is what we have done. ఇందులో మా తప్పేమైనా ఉందా అధ్యక్షా? I do not see anything wrong that has been done by this Government. I would also like to add ఎన్డీయే గవర్నమెంట్‌లో బిజెపి, టిడిపిలు భాగస్వాములు. ఆరోజుల్లో హుందాయ్ కంపెనీ వస్తోందని, ప్రోటాన్ కంపెనీ వస్తోందని, జనరల్ వాటర్స్ కంపెనీ వస్తోందని గట్టిగా చెప్పారు. నేను అడుగుతున్నాను-- ఏ ఒక్క కంపెనీ అయినా వచ్చిందా కిషన్‌రెడ్డిగారూ? ఈరోజున మా ముఖ్యమంత్రిగారు ఎమ్.ఎల్.ఆర్. మోటార్స్ కంపెనీ తీసుకుని వచ్చారు. It is a reality. ఫౌండేషన్ వేయబోతున్నాము. In Germany the word literally means people's car. ఆ పీపుల్స్ కార్ రావాలని చెప్పి, మన దేశీయ పారిశ్రామిక వేత్త అయిన లోకేష్‌ను ముఖ్యమంత్రిగారు తీసుకుని వచ్చి మేము మీకు ఇన్సెంటివ్స్ ఇస్తామని చెప్పి కార్ల కంపెనీని తీసుకుని వస్తున్నారు. మా తెలంగాణ మిత్రులకు కూడా తెలియచేస్తున్నాను. తెలంగాణ ప్రాంతంలో ఫస్ట్ ఆటోమోటివ్ కంపెనీ is coming in Andhra Pradesh. మనకు ఎందుకు రాలేదని వారు ప్రశ్నిస్తున్నారు. మన దగ్గర ancillary units లేనందు వల్ల రాలేదు. కిషన్‌రెడ్డిగారూ, మీరు దయచేసి వినాలి. అధ్యక్షా, మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. He is pre-occupied……….. వోల్వా బాడీ బిల్డింగ్ పార్ట్స్ మీరు తయారుచేస్తున్నారు. ఆయనకు కార్ల మీద ఇంటరెస్టు ఎక్కువ. మీ ద్వారా ఆయనకు విజ్ఞప్తి చేస్తున్నాను... కిషన్‌రెడ్డిగారే ఒక కంపెనీని ఇక్కడ పెడితే రాష్ట్రం బాగుపడుతుంది.

(అంతరాయం )

This question was repeatedly been answered by myself. Our Chief Minister has gone on record in the Press and answered. There is nothing more to answer. We are getting M.L.R. and our Chief Minister is laying the foundation very shortly, may be, by the end of this month. It's a 1200 crore Company where nearly 5000 to 8000 unemployed youth are going to get employment. The previous Government along with NDA Government వాళ్లు ఒక్క మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీని అయినా తీసుకుని వచ్చారా? ఈరోజున మేము తీసుకుని వచ్చాము. ఆంధ్రప్రదేశ్‌లో కార్ల కంపెనీ బేస్ లేదు. బి.వి.ఆర్.సుబ్బు పేరు అందరికీ తెలిసే ఉంటుంది. He was the Chairman of Hyundai, అయినా ఆ పదవికి ఆయన రాజీనామా చేసి, ఎమ్.ఎల్.ఆర్. కంపెనీ స్టార్ట్ చేయబోతున్నారు. It has become such a prestigious company and, very shortly we will have our four wheeler Company. That's the good news I am announcing under the leadership of our Chief Minister Dr.Y.S. Rajashekhar Reddy. మీ అందరికీ తెలియచేస్తున్నాను.

MR.SPEAKER :Yes Question No. 7017………

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

No more on that. One minute…..

(శ్రీ జి. కిషన్ రెడ్డి నుండి అంతరాయం)

కిషన్‌రెడ్డిగారూ, మీరు నిరశన తెల్పండి. దాని కంటే ముందు ఒక నిమిషం మీరు కూర్చోండి. Question Hour has to be closed at a certain time. మీరు అడిగారు, వారు సమాధానం చెప్పారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, సభలో ఏదైనా ఒక ప్రశ్నను సభ్యులు అడిగితే దానికి జవాబు ఇప్పించడంలో మీరు సభాపతిగా మా యొక్క హక్కుల్ని కాపాడే అవకాశం మీకు ఉంది. ఆ విధంగా కాపాడాలని కోరుతున్నాను. నేను అడిగింది ఒక్కటే . నేను అడిగిన వాటికి ప్రభుత్వం సమాధానం చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డిగారూ, మీరు నిరశన ఎందుకు తెలుపుతున్నారు because, you are not satisfied. ఫారెన్ ఎక్స్ఛేంజ్ గురించి మీరు అడిగారు. అయితే ఇండియన్ కరెన్సీలోనే డబ్బులు పే చేశారు కాబట్టి, ఫెరా పర్మిషన్ అవసరం లేదని మంత్రిగారు చెప్పారు. అదే విధంగా వశిష్ట వాహన్ ఎవరిది అని అడిగితే, వోక్స్ వాగన్ కంపెనీయే ఈ వశిష్ట వాహన్ కంపెనీని నామినేట్ చేస్తున్నట్లుగా వారు ఒక లెటర్ వ్రాశారని మంత్రిగారు చెప్పారు. ఆ లెటర్ చదివి వినిపించారు. She has read out the letter from the Company stating that Vashistavahini is being nominated as our nominee అని ఆ కంపెనీ వాళ్లు చెప్పారు. మీరు ఫర్దర్‌గా అడుగుతూ పోయారు, వాళ్లు చెపుతూ పోయారు but you are not satisfied. మీరు నిరశన మాత్రం తెల్పండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఒక చిన్న వస్తువు కొనాలన్నా డబ్బు ఎవరికి ఇస్తారు అధ్యక్షా? ఒక చిన్న కాలేజీ పిల్లగాడు ...

MR. SPEAKER : You please register your protest.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఒక స్కూల్ పిల్లగాడు ఒక నోట్ బుక్ కొనాలంటే, ఇంకొక పిల్లగాడికి డబ్బు ఇవ్వడు. నేరుగా షాపు దగ్గరకు పోతాడు. అంత కంటే అధ్వానమా? మీరు బాధ్యతారాహిత్యంగా , మీ దగ్గర అధికారం ఉందని, 11 కోట్ల రూపాయల్ని ఏదో బ్రోకర్ కంపెనీకి చెల్లించామని ఈరోజు చెపుతున్నారు అధ్యక్షా. కార్ల కంపెనీకి సంబంధించిన ancillary units లేనందు వల్ల కార్ల కంపెనీ రాలేదని చెపుతున్నారు. ఆనాడు రూ.11 కోట్లు ప్రజల ధనాన్ని ఆ కంపెనీ చేతుల్లో పెడుతున్నప్పుడు, దాన్ని గురించి పూర్తిగా ఎంక్వయిరీ చేయించవలసిన బాధ్యత లేదా? వోక్స్ వాగన్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో తన యూనిట్‌ను పెట్టడానికి అవకాశం ఉందా లేదా అని డబ్బులు ఇచ్చే ముందే ఆలోచన చేయాలా వద్దా? అడ్రసు లేని కంపెనీకి, బాధ్యత లేని కంపెనీకి మీ ప్రభుత్వం డబ్బులు ఇచ్చి, ఈనాడు మమ్మల్ని ఛాలెంజ్ చేస్తారా? మేమేమి పొరపాటు చేశాం అధ్యక్షా? మా తప్పే మి ఉంది అధ్యక్షా?

ఉ.10.00

నన్ను కంపెనీ పెట్టమన్నారు. ఆ స్థాయి నాకు లేదు. కంపెనీ పెట్టే శక్తి, యుక్తి నాకు లేదు. వారికే ఉంది. కంపెనీ పెడతారు, బోగస్ కంపెనీలు పెడతారు, ప్రభుత్వ డబ్బులు కూడా ట్రాన్స్‌ఫర్ చేస్తారు. వారు కంపెనీ పెట్టమని నన్ను అనడం ఏమిటి? తమరు నన్ను డీవియేషన్ కావద్దని అన్నారు. ఎం.ఎల్.ఆర్., కంపెనీ గురించి నేను అడగడం లేదు. ఈ వోక్స్ వ్యాగన్ కంపెనీ గురించి అడిగాను. వారు ఎంఎల్ఆర్., కంపెనీ గురించి టేబుల్‌ను చరిచారు. నేను దాని గురించి పోదలచుకోలేదు. ప్రభుత్వం నేను అడిగిన అనేక విషయాలను దాట వేసి, ఈ రోజు అవినీతి విషయంలో చేసిన ఛాలెంజ్‌కు సిద్ధపడితే దాని నుండి పరిగెత్తింది.

ఈవిషయంలోనే కాదు, అనేక విషయాల్లో ఈ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుండి అనేక కుంభకోణాలకు పాల్పడింది.

MR.SPEAKER : Please register your protest. It is already 10 o'clock. Let us not further waste our time. You are converting it into a general debate. That's enough now. It won't be allowed. నేను ఏమి చెప్పాను, confine your protest to this question, you don't convert into a general discussion. ఈ ప్రశ్న మీద నిరసన తెలపండి. Then you will be on record.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఈ వోక్స్ వ్యాగన్ కంపెనీకి సంబంధించి ప్రజల ధనాన్ని అన్యాయంగా బ్రోగర్ కంపెనీలకు ఇచ్చినందుకు నిరసనగా, ఈ ప్రభుత్వం బాధ్యతారహితంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసింది. ఇప్పటివరకూ ఆ ధనాన్ని ప్రభుత్వం కొంత వరకూ రికవరి చేసుకుంటామన్నారు. ఈ ప్రభుత్వం ఇంత పెద్ద పొరపాటు చేసి కూడా నేను అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పకుండా ప్రభుత్వం పరిగెత్తిపోతున్నందుకు నిరసనగా ఈ సభ నుండి వాకౌట్ చేస్తున్నాను.

( బి.జె.పా. పార్టీ తరఫున శ్రీ జి. కిషన్‌రెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, సప్లిమెంటరీ అడగకుండా వాకౌట్ చేయాలా? కనీసం ఆ అవకాశం కూడా ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్ః మీరు చెప్పండి, నేను ఏమి చేయాలి? ఇప్పుడు 9.30 దాటింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మీరే చెప్పండి...

మిస్టర్ స్పీకర్ః నన్నే చెప్పమన్నారు కదా. నేను చెబుతున్నాను. ఏ ప్రశ్న అయినా తొమ్మిదిన్నర తరువాత సింగిల్ సప్లిమెంటరీఅని మనం ఒక నిర్ణయానికి వచ్చాము. ఆ ప్రశ్న ముఖ్యమైనది అన్నప్పుడు, అలా మీరనుకుంటే, అర గంట డిస్కషన్‌కి కన్‌వర్ట్ చేయడానికి స్కోప్ ఉంది. Definitely, there is scope. దీనిని అరగంట డిస్కషన్‌కి కన్‌వర్ట్ చేయడానికి స్కోప్ ఉంది, if you want to convert into half an hour discussion and if the request comes from the concerned Member. మంత్రిగారి నుండి వారనుకున్నట్లు సమాధానం రాలేదు కాబట్టి వారు మాట్లాడాలనుకున్నారు, పర్మిట్ చేశాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః తొమ్మిదిన్నర గంటల ముందే ఈ ప్రశ్న వచ్చింది. మేము గమ్మున కళ్లు మూసుకొని, చేతులు ముడుచుకొని కూర్చున్నాము. ప్రొటెస్ట్ చేయాలనుకున్నాము. తమరు సింగిల్ సప్లిమెంటరీఅని చెప్పలేదు. తొమ్మిదిన్నర గంటలకు ముందే ఈ ప్రశ్న వచ్చింది. మీరు చెప్పండి, ఏమి చేయాలంటే అది చేస్తాము. తమరు సింగిల్ సప్లిమెంటరీఅని చెప్పలేదు. That itself is an indication. ఎలా అధ్యక్షా, ఇలా అయితే?

మిస్టర్ స్పీకర్ః ప్రతి రోజూ నేను చెబుతున్నాను. You have to be aware of it. ఇది ఇంతే. ఇది ఇంతే అని చెప్పడం బాగుండదు. I cannot keep on saying at every point of time. I have to go by the spirit at times. ఆ ఫ్లెక్సిబిలిటీ ఉంది. తొమ్మిదిన్నర తరువాత సింగిల్ సప్లిమెంటరీ ఉండదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మొదలు చెప్పిన జవాబుకి అంటే మొదటి ప్రశ్నకి మంత్రిగారు చేసిన ఎదురుదాడికి తమరు తృప్తిగా ఉన్నారా? సభాపతిగా తమరు కంట్రోల్ చేయాలనుకున్నారా లేకుంటే......

( అంతరాయం )

MR. SPEAKER : If you want to get into argument with me, what can I do? You tell me...... You see you have to listen to me. నా మాట వినండి, క్వశ్చన్ అవర్‌లో మీరు ప్రశ్న అడిగారు. మొదటి ప్రశ్న గురించి చెప్పారు. నోముల నర్సింహయ్యగారు మాట్లాడారు. మిగతా ముగ్గురు, నలుగురు సభ్యులు అడిగారు.మంత్రిగారు సమాధానం చెప్పారు. మీరు మళ్లీ సమాధానాలు కావాలని అడిగారు. There was a deviation. అలా అయినప్పుడు చాలా స్పష్టంగా చెప్పాను. మంత్రిగారికి చెప్పాను. I told him to confine himself to the subject. ఈ ఇష్యూ ఈ రోజు చెప్పడం కాదు. రెగ్యులర్‌గా చెబుతూ వస్తున్నాను. మంత్రిగారు చెప్పిన తరువాత మిగతా గౌరవ సభ్యులు ఎవరెవరు దాని మీద నిరసన తెలపాలనుకున్నారో దాని మీద చెప్పారు. తొమ్మిదిన్నర తరువాత ప్రశ్న ప్రారంభమయింది. మంత్రిగారి సమాధానం అయింది. వారు మాట్లాడారు. వారు రెండు సార్లు అడిగారు. వారు సంతోషంగా లేనని, నిరసన తెలుపుతానని, తెలిపారు. వాకౌట్ చేశారు. మీరు నిరసన తెలుపుతామన్నారు. You are not a signatory of it but still you wanted to register your protest. తెలపండని అన్నాను. నిరసన కాదు, సప్లిమెంటరీ కావాలని అన్నారు. ఏదైనా ఒక ఇష్యూ ఒక పాయింట్‌లో పూర్తి కావాలి. At some time I have to close this. I said I have closed it nothing more from the Government. వారు నిరసన తెలిపారు. If you are not happy with the reply from the Government you also register your protest. మీకు చెబుతున్నాను. Everybody is speaking. Kindly you register your protest

( అంతరాయం )

మొదటి ప్రశ్న రాగానే నేను చెప్పాను. కేశవ్‌గారు ఏదో అంటున్నారు. నోముల నర్సింహయ్యగారికి చెప్పాను. ప్రతీ ప్రశ్నకు ఆరేడు నిమిషాలకన్నా ఎక్కువ సమయం తీసుకుంటే మిగతా ప్రశ్నలకు సమయం రాదని మొదట్లో చెప్పాను. ప్రతీ ప్రశ్నకు ఐదారు నిమిషాల కన్నా పెడితే అన్ని ప్రశ్నలకు అవకాశం ఉంటుంది. సభకు రాగానే చెప్పాను. 10 గంటలకు క్వశ్చనవర్ పూర్తి చేస్తానన్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మొదటిసారిగా తమ దృష్టికి తెస్తున్నాను. మేము ప్రొటెస్ట్ చేస్తాము. మొదటి ప్రశ్న వచ్చినప్పుడు మంత్రిగారుమాట్లాడిన విషయం ఒక్కసారి చూస్తే, తెలుస్తుంది. మేము తమ దగ్గరకి రాముఅని చెప్పాము. మిగిలిన ఫ్లోర్ లీడర్స్ అందరితో ఒక్కసారి సమావేశం పెట్టి ఏమి జరిగిందో ఒక్కసారి చుసిన తరువాత, మాకే అబ్జక్షన్ లేదు. ఈ హౌజ్ రహస్యంగా జరిగే ఇన్ కెమెరా హౌజ్ కాదు. రాష్ట్ర ప్రజలందరూ పరిశీలిస్తున్నారు.

MR. SPEAKER : Definitely I will call all of you and have a discussion.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఓ.కె., రేపు పెట్టండి, మాకు అబ్జక్షన్ లేదు. ప్రభుత్వం ఏమి మాట్లాడుతున్నారో, వాస్తవాలకు దూరంగా మాట్లాడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వశిష్టనేగన్‌తో ఎప్పుడూ నెగోషియేషన్ చేయలేదు. వోక్స్‌వ్యాగన్‌తో డైరెక్ట్‌గా నెగోషియేషన్

చేశారుతప్ప వశిష్టనేగన్ కంపెనీ పెడతారు, దానికి డబ్బులు ఇవ్వాలని ఎప్పుడూ చర్చకు రాలేదు. మంత్రిగారుమాట్లాడేటప్పుడు ఒక మంచి ఉద్దేశ్యంతో ఫ్యాక్టరీ కావాలని ఆలోచించాము. ల్యాండ్‌కి అప్లయి చేశాము. వోక్స్‌వాగన్‌కి ఉద్దేశ్యం లేకుంటే విశాఖపట్టణం వచ్చేవారు కాదు. ఆ విధంగా చాలా స్పష్టంగా ఉంటే, వారు అధికారంలోకి వచ్చిన తరువాత మొత్తం ఫ్యాక్ట్స్‌ని ట్విస్ట్ చేసి లాభం పొందాలని ఈక్విటీ మెరుగుచేయాలనీ, ప్రక్కనే ఆక్సిలరీ యూనిట్ కట్టుకోవాలనీ, ల్యాండ్‌కూడా కొనాలని , ల్యాండ్ విలువ పెంచుకోవాలని తప్పుడు ఆలోచనలు చేసి అక్కడి నుండి ఇది ప్రారంభమయింది. దీనికి నిరసన తెలుపుతున్నాము. ఈ రోజు ఏపిఐఐసి.తో ఈక్విటీ పెట్టారు. బోర్డ్ కూడా ఆమోదించలేదు. రెకమెండేషన్ వచ్చింది. ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టారు. ప్రపంచంలో ఎక్కడా జరగదు. 10వ తేదీ చెక్ ఇచ్చారు. కంపెనీ ఫార్మ్ చేసింది 12వ తేది. అంటే, కంపెనీ ఎప్పుడు ఇన్‌కార్పొరేట్ చేశారో అది కూడా చూడకుండా గుడ్డిగా ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టారంటే స్పష్టంగా కనబడుతోంది. ఇందులో ఇన్‌వాల్‌మెంట్ అయ్యారు. అవినీతికి కూరుకుపోయారు. అందరికి దీనిలో వాటాలు ఉన్నాయి. అందుకుగాను దీనిలో ఇన్‌వాల్వ్ అయ్యారు అందుకు నిరసన తెలుపుతున్నాము. 10వ తేదీ చెక్ ఇష్యూ చేశారు. 12వ తేదీ కంపెనీ ఫార్మ్ అయింది. 13వ తేదీన వోక్స్ వాగన్ డెలిగేషన్ నిగోషియేట్ చేశారు. ఏ విధంగా ప్రభుత్వం పని చేసిందో, దీనిని బట్టి అర్ధమవుతోంది. ఎప్పుడయినా ఒక కంపెనీ పెడితే, అది క్యాబినెట్ చర్చకు రావాలి. అలా కాకుండా, చేశారు. తప్పకుండా ఇందులో సంబంధాలు ఉన్నాయని అర్ధమవుతోంది.

ఉ.10.10

దానికి నిరసనగా, అదే మాదిరిగా, ఏపిఐఐసి బైలాస్‌లో ఎక్కడా ఇటువంటి కంపెనీలకు ఈక్విటీ పెట్టే అవకాశం లేదు. బైలాస్‌లో లేకపోయినా దానిని ఓవర్ రూల్ చేసి, దీనిని ప్రాసెస్ చేశారు. దీనికి నిరసనగా; అదే మాదిరిగా జర్మనీలో అంతకు ముందే ఇండికేషన్సు వచ్చాయి, మంత్రి గారి సోదరుడికి జర్మనీకి పోవాలంటే వీసా లేకుంటే, ఆయనని స్పెషల్ రిప్రజెంటేటివ్‌గా మంత్రి గారు తీసుకుపోయారు. ఆ రోజే మీరు దానిని ఎవాయిడ్ చేయాల్సింది. చేయని దానికి నిరసనగా; అదే విధంగా ఈ జీవో ఇష్యూ చేశాక సిబిఐ ఎంక్వయిరీ వేస్తామని అంటున్నారు. ఈ రోజు దేశంలో అది సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ గా లేదు, కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌గా అప్రదిష్టపాలైపోయింది. ఆ విధంగా దిగజార్చిన ఘనత మీకే దక్కింది.

ఒకటిన్నర సంవత్సరాలైంది. ఈ ఒకటిన్నర సంవత్సరాలలో ఎలాంటి యాక్షనూ తీసుకోలేదు. కనీసం ఓక్స్ వేగన్ వాళ్లు షూస్టర్‌ను సస్పెండ్ చేస్తే, ఇదే ముఖ్యమంత్రి గారు బాగా పని చేశావంటూ మంత్రి గారిని ఇండస్ట్రీస్ నుంచి మార్కెటింగ్ శాఖను అప్పగించినందుకు నిరసనగా; ఈ ఫైలు ప్రాసెస్ చేసినపుడే కరెక్టుగా చేయలేదు. చట్ట విరుద్ధంగా చేశారు. ఆ విధంగా చేస్తే ఒక్కరి పైన కూడా యాక్షను తీసుకోలేదు. ఎందుకంటే మీకు అందులో భాగస్వామ్యం ఉంది కాబట్టే యాక్షను తీసుకోలేదు. తర్వాత, ఎవరైతే జగదీష్ అలగర్ రాజా అనే ఆయన ఉన్నారో ఆయన మంత్రి గారి పార్ట్నర్ అని అంతకు ముందు చాలా ఆర్టికల్స్ వచ్చాయి. వచ్చేక అలగర్ రాజాను జర్మనీ పంపించారు. దానిని బట్టి అర్థం అవుతోంది. సిబిఐ ..

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ, It is only protest. You have to understand. You please register your protest. ప్రొటెస్టులో మొత్తం చెబుతారా? కేవలం నిరసన చెప్పడానికి, రెండు మూడు పాయింట్సు చెప్పారు. నేను మొదలే చెప్పాను, అరగంట చర్చకు కావాలంటే అవకాశం ఇస్తానని. Please complete now.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఒక పని చెయ్యండి. *★★

మిస్టర్ స్పీకర్ : నేను రాసి ఇవ్వాలా మీకు? Is it the respect you give to the Chair? What is that you are talking? నేనేం చెప్పాను? నిరసన పద్ధతి ఎలా ఉండాలో చెప్పాను. It is unfair. Do I have to write and give to you? It is not the way. It is very uncharitable. I am sorry. What is this? What is this? You continuously go on and on. I have only told you to register your protest. నిరసన తెలపాలంటే నేను చెప్పాను. అరగంట చర్చ ఎలవ్ చేస్తానని చెప్పాను. What is this? What did I say? మీరు మొత్తం వివరాలు చెప్పాలంటే, you go into half-an-hour discussion. I will allow. అరగంట చర్చ ఎలవ్ చేస్తానని అన్నాను. దానిలో చెప్పండి. నిరసన తెలిపే సమయంలో ఇలా అటూ ఇటూ చెబితే ఎట్లా? This is totally not done. Chandra Babu Naidu garu, please complete your protest.

(Interruptions)

Please sit down. Chandra Babu Naidu garu, please complete your protest.

SRI P. KESHAV: Yes. He is shielding the Government.

( ట్రెజరీ బెంచీల నుంచి, తెలుగుదేశం పక్షం నుంచి పలువురు సభ్యులు గట్టిగా మాట్లాడసాగేరు. అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇలాంటి మాటలు శాసన సభ రికార్డులలోకి వెళ్లడం, ఇంతకంటే దారుణం, బాధాకరం ఇంకొకటి లేదు. ప్రతిపక్ష నాయకులుగా ఉన్నటువంటి వారు ఛైర్‌కు ఇవ్వవలసిన గౌరవాన్ని ఇవ్వకపోగా నేరుగా ఆరోపణ చేయడం ప్రారంభిస్తున్నారు. ఉదయం నుంచి, ప్రతి రోజూ చూస్తున్నాము. ప్రతి దానికీ గవర్నమెంటు మీద విరుచుకుపడటం ఒక రకం. గవర్నమెంటు సమాధానం చెప్పేటప్పుడు తిరిగి కఠినమైన భాష మాట్లాడటం ఒక రకం. మధ్యలో ఛైర్‌కి ఇవ్వవలసిన గౌరవం ఇవ్వాలి. ఆ విధంగా గౌరవం ఇవ్వకపోగా వారిష్టం వచ్చినట్లు ఏ భాష పడితే ఆ భాషతో మీ మీద, అనగా ఛైర్ పైన ఆరోపణలు చేయడం ఏ మాత్రం సబబు కాదు. ముఖ్యంగా పరిపాలనా అనుభవం కలిగిన వారు సిబిఐ ఇన్వెస్టిగేషను కాంగ్రెసు ఇన్వెస్టిగేషను అన్నారు. నేను ఒకటే అడుగుతున్నాను.

రన్నింగ్ కామెంటరీ బాగుండదు. మీరు మాట్లాడేటప్పుడు మేము విన్నాం. మేము చెప్పే ఒక మాట వినే ఓపిక లేదా? అందుకనే సిబిఐ డైరెక్టర్‌గా పని చేసిన వారిని పార్టీలో కలుపుకుని, మినిస్టరుగా ఇచ్చారు. సిబిఒ ఇలాంటి పాత్ర నిర్వహిస్తూ వుంటే, పదే పదే సిబిఐకి ఇప్పగించండి అంటూ ఎందుకు అడుగుతున్నారు? అప్పగించర్లే అని. మీ వద్ద ఉన్న సాక్ష్యం గాని, ఆరోపణలు గాని, ఆధారాలు గానీ అప్పగిస్తే ఎవరు అడ్డగిస్తున్నారు? ఎందుకు వెళ్లడం లేదు? సిబిఐ దగ్గరకు వెళ్లడానికి మొహం ఎందుకు చాటు చేసుకుంటున్నారు సిబిఐ ఎంక్వయిరీ కావాలని అడిగినవాళ్లు? ఈ న్యాయం వినండి. మాకేం పని, మేం వెళ్లం, ఛెయిర్ మీద ఆరోపణలు చేయడమే మా పని అంటే? ఇది సవ్యం కాదు. నేను చంద్రబాబు నాయుడు గారిని కోరుతున్నాను. మీరు ఛైర్ పైన చేసిన అనుచిత రిమార్క్సును మీకు మీరుగా గానీ ఉపసంహరించుకుంటే

* Expunged as order by the Chair.

గౌరవంగానూ, హుందాగానూ ఉంటుంది. లేనిపక్షంలో ఈ భాషతోనే, ఇలాగే హౌసును నడుపుకోవడం మంచిది కాదు. మార్గాంతరాలను అన్వేషించాల్సిందే.

(Interruptions)

MR. SPEAKER: Ramakrishnudu garu, one minute. I will come back to you. నేను మరొక సారి గౌరవ సభ్యులందరికీ చెబుతున్నాను. From day one I have been saying that the Chair has to conduct the House totally impartial. ఇంపార్షియల్‌గా కండక్టు చేయడానికి, మీకు అవకాశం కల్పించడానికి, మీకు వీలైనంత వరకూ we are trying to accommodate all the Members. పార్టీల స్ట్రెంగ్త్ పరంగా సమయం నార్మల్‌గా ఎలొకేట్ అవుతుంది. కాని ఆ పద్ధతిలో కాకుండా అన్ని పార్టీలను అకామిడేట్ చేయాలని, పార్టీలో ఒకరిద్దరే ఉన్నా, రెండు వందల మంది ఉన్నా, అన్ని పార్టీలకు అవకాశం కల్పించాలనే ప్రయత్నంలో ఉన్నాం. దీనిలో భాగంగా కొన్ని కొన్ని సందర్భాలలో కొన్ని పార్టీలకు అవకాశం ఎక్కువ రావడం లేదంటున్నారని, వారిని పిలిపించి మాట్లాడటం జరిగింది. నేను ఈ హౌసులో ఈ సెషన్లో నోటీస్ చేసింది, ఎక్కువ అంశాలు చర్చకు రావడం లేదని. Certain parties have felt. We have to take up more public issues. అనేక ప్రజా సమస్యల గురించి మాట్లాడాలనేది గౌరవ సభ్యుల ఆవేశం, అవసరం. దీనిని దృష్టిలో ఉంచుకుని, మొట్టమొదటి బి.ఎ.సి. మీటింగులో గాని, మధ్య మధ్య గాని హౌసు ద్వారా తెలపడం జరిగింది. ప్రతి అంశాన్ని ప్రపోర్షనేట్‌గా చేసుకుంటేనే అన్ని ఇష్యూస్ కవర్ అవుతాయి. క్వశ్చన్ అవర్‌కు ఇంత సమయం, 304, 74, బడ్జెటుకు ఇంత సమయం అని చెప్పడం జరిగింది. దీని ప్రకారం చేయాలని చెప్పడం కూడా జరిగింది. దాని ప్రకారం క్వశ్చన్ అవర్‌లో నిన్న, మొన్న కొన్ని ఇష్యూస్ విషయంలో సంతృప్తి చెందకపోతే, ప్రశ్నోత్తరాల సమయంలో ఇంతకంటే ఎక్కువ అవకాశం ఉండదు కాబట్టి, మీరు సీరియస్‌గా ఉంటే, అర్ధగంట చర్చకు ఎలవ్ చేస్తానని చెప్పాను. This is what I have been dosing regularly. But, at a time, when I am trying my level best to ensure that everybody gets fair play and everybody gets equal opportunity to the best of my knowledge and to the best of my ability this type of behaviour is not good. నేను ఎవరికి ఎంత సమయం ఇచ్చాననేది వివరాలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులలో ఇది అందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ బాధ్యతగా సభా గౌరవాన్ని పెంచడానికి ప్రయత్నించాలి. All within the frame- work of the rules definitely, you will be allowed. When it comes to protest ఈ రోజు సబ్జెక్టు వచ్చింది నిరసన పైన. ఈ రోజు సుమారు గంటన్నరలో కేవలం రెండు ప్రశ్నలు మాత్రమే జరిగేయి. దానిని ఎవరు చేశారు, ఎందుకు చేశారు అని నేను అనడం లేదు. ఎవరు కారకులని నేను అనలేదు. I tried my best to limit it. మీ అవసరాన్ని బట్టి, కొంచెం ఫ్లెక్సిబిలిటీతో చెప్పాను. By 10.00 A.M the Question-Hour will close. దాని తర్వాత ఈ రోజు ఒక సంప్రదాయంతో స్టార్టు చేశారు. ప్రశ్నోత్తరాల మధ్య నిరసన తెలుపుతామని. Fine. It is a democratic right. గతంలో ఇంత ఫ్లెక్సిబిలిటీ ఉండేది కాదు. అయినా I have allowed it. Yes. You can register your protest even if you are not signatory. That also I have allowed. మీరు సిగ్నేటరీ కాకపోయినా, నిరసన తెలపడానికి అవకాశం ఇచ్చాను. Yes. If you think and if you want to protest you will be allowed. That has been permittted. ప్రొటెస్టు అనే దాని పైన మళ్లీ అరగంట చర్చ అంటే, is it possible? I did not expect such a comment. Why should I write? మీరేం మాట్లాడాలో అది మీ హక్కు. మీ పద్ధతిలో మీరు మాట్లాడండి.

ఉ. 10 . 20

(Interruptions)

Because such things cast on the Chair only reflect on the House. The dignity of the House will be lowered. It is the duty of all of us to protect and enhance the dignity of the House. నేను మొదటిరోజే చెప్పాను . మొన్న కూడా చెప్పాను . ఈ రూల్స్ ఉన్నాయి . రూల్స్, ప్రొసీజర్ ప్రకారం ఆ రూల్స్‌లో మీరు క్యాప్టివ్ కావద్దని చెప్పాను . రూల్స్‌కు పరిమితం కావడంలేదని ఈ హౌస్‌లో చెప్పాను . With my discretion as the Speaker of this House I have allowed my discretion to come into play. అందుకే మిమ్ములను రూల్స్‌తో, చట్టంతో పరిమితం కాకుండా do not be captive to the rules but captivate the House with your fine debate అనే మాట చెప్పాను . I have allowed that flexibility. I have used all the available means which are available with me to ensure free play for each and every Member. If you are not satisfied with the Government reply you are entitled for the protest. Kindly register your protest and get on to the next agenda. ఈ రోజు లిస్టెడ్ ఎజెండా, 304, 74, బడ్జెట్ డిమాండ్స్ ఉన్నాయి . ఇన్ని ఉన్న తరువాత కూడా 'I will hold the House here' అని అనడం బాగుండదు . The House should move forward. It cannot be stuck on one subject. సబ్జక్టు క్లోజ్ చేయాలి . చేసిన తరువాత, తరువాత సబ్జక్టుకు వెళ్లాలి . I am also making it once again very clear. కొంతమంది సురేష్‌రెడ్డిగారు చాలా సాఫ్ట్ అంటున్నారు . I am not soft or I am not harsh. I will only run the House to the best of my ability so that each and every Member gets opportunity. తప్ప, But, do not ever think that the Chair gets limited or the Chair is binded by any pressures. Not at all. The House has given the Chair enough powers to act and ensure that the agenda given by the Members to me is completed.That is my duty. ఉదయం రాగానే స్పీకర్ బాధ్యత మీరు అందజేసిన ఎజెండాను పూర్తిచేయడం . ఆ బాధ్యత నెరవేర్చడంలో మీరంతా సహకరించాలి . సహరిస్తారని ఆశిస్తున్నాను . ఇకముందు కూడా ఆ విధంగా ఉండాలని కోరుతున్నాను . We will leave it here. You please register your protest and close the matter. We will leave it here. Let not everything be prolonged. We will leave it here.

( అంతరాయం )

మీరు దయచేసి కూర్చోండి . నేను ఒకసారి ఛైర్ నుండి చెప్పిన తరువాత , Narasimha Reddy garu, please sit down. I am making it clear. I have made it very clear. No more on this.

శ్రీ నాయిని నరసింహా రెడ్డి ః నన్ను ఒకసారి మాట్లాడనివ్వండి సార్ .

మిస్టర్ స్పీకర్ ః నర్సింహారెడ్డిగారూ, మీరు వినాలి . నేను ఏమి చెప్పాను . No more on this. That is enough. I have to set every thing clear. The aggrieved Member will have no opportunity to defend himself or herself.

శ్రీ నాయిని నరసింహా రెడ్డి ః సార్, నేను న్యాయం మాట్లాడుతాను సార్ .

మిస్టర్ స్పీకర్ ః మీరు ఆరోపణ చేసేప్పుడు ప్రొవిజన్స్ చాలా స్పష్టంగా ఉన్నాయి . నోటీసు ఇవ్వాలి. ఎడ్జర్నమెంట్ మోషన్ ఉదయం ఇచ్చే సమయంలో స్పెసిఫిక్‌గా ఏదన్నా సభ్యుడిపేరు ఉంటే ఆ పేరు ఇందులో ఉండదని చెబుతున్నాను . ఎడ్జర్నమెంట్ మోషన్ డిసెలౌ అయిన తరువాత మీరు ఆరోపణ చేయాలని అనుకుంటే ప్రాపర్ రూల్‌తో రండి . Under a proper notice or under proper rule definitely you will be allowed. The rules are very clear. ఈ విధంగా రిఫరెన్స్, ప్యాసిన్

రిఫెరెన్స్ చేస్తూ, హౌస్‌ను పాండమోనియంకు తేవడమనేది it is not good. It does not go well with us. నర్సింహారెడ్డిగారూ, మీ దానిపైన కూడా ....

శ్రీ నాయిని నరసింహా రెడ్డి : సార్, నాకు ఒక్క అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : మీ సబ్మిషన్ ఏమిటి చెప్పండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ నాయిని నరసింహా రెడ్డి : సార్, ఇప్పుడు చంద్రబాబు గారు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్నారు. హౌస్ ఎట్లా నడిపించాలో ఆయనకు తెలుసు. ఈ రోజు ప్రొటెస్ట్ అని చెప్పి ఉపాన్యాసం చెబుతుంటే మీరు మీ ప్రొటెస్ట్ చేయండి అన్నపుడు మీ మీద కామెంట్ చేశారు. ఇది సభాగౌరవమా ?

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అమ్ముడు పోయారు అనే కామెంట్స్ వినిపించాయి)

ముఖ్యమంత్రిగా చేసినవారు ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు. నేను ఇది కరక్టు కాదని చెప్పానని మేము గవర్నమెంట్‌కు అమ్ముడుపోయామని కేశవ్‌గారు కామెంట్ చేస్తున్నారు. నేను ఇక్కడ మాట్లాడుతుంటే ఆయన అక్కడ మాట్లాడుతున్నారు. ఇది చాలా తప్పుసార్. మీ గౌరవాన్ని కాపాడకపోతే ఎట్లా, మీకు చేతనైతే అభిశంస న తీర్మానం పెట్టండి. తొలగిస్తారు కానీ, మీరు ఉన్నంతసేపు మీకు గౌరవం ఇవ్వాలి. ఇది ఈ రకంగా ఎదిరించడం మంచి పద్ధతి కాదు. ఈరోజు వీరి ఇద్దరి తగాదాలలో మేము నలిగిపోతున్నాము. ఇది న్యాయం కాదు. సభాగౌరవం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సభ్యుడి మీద ఉంది. దయచేసి వారు ఆ విధంగా కామెంట్ చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : సార్, నా సబ్మిషన్ ఒకటే. నాయుడుగారూ, మీకు నమస్కారం చేసి చెబుతున్నాను. రన్నింగ్ కామెంటరీ ఆపి మీ గౌరవం పెంచుకోండి., సభా గౌరవం పెంచండి. ప్రతిరోజు ఎవరూ మాట్లాడుతున్నా రన్నింగ్ కామెంటరీ, కొంచెం స్టాప్ చేయండి ఫరవాలేదు. సార్. తమకు చాలా ఉదారమైన స్వభావం, విశాలమైన హృదయం ఉంది. ఏమి జరిగినా, మిమ్ములను దూషించి, ఎవరూ ఏమి మాట్లాడినా అది సహించి, కార్యక్రమాలు నడపాలని మీరు ప్రయత్నిస్తున్నారు. నాలాంటి సభ్యుడికి అంత విశాల హృదయం లేదు. సభా గౌరవం కాపాడడం ప్రధానం. మీరు అక్కడ కూర్చుని, మిమ్ములను దూషించి మాట్లాడిన మాటలలో వారు ఎంత అభ్యంతరకరమైన మాటలు అన్నా తమకు సహించే సహనం ఉంది కాబట్టి మీరు వదిలిపెట్టారు. కానీ సభ ఆ విధంగా నడుపుకోడానికి తయారుగా లేదు. మేము అపీల్ చేసేది take the opinion of the Members. మీ మెంబర్స్, వారు మాట్లాడిన మాటను నేను శాసనసభలో, శాసనసభ వ్యవహారాల మంత్రిగా మర్యాదగా , సభకు ఉన్న గౌరవాన్నిచ్చి చంద్రబాబు నాయుడుగారు ఉపసంహరించుకుంటే మంచిది అని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. వారికి ఆ రకమైన ఆలోచన లేకపోతే అది వారి ఇష్టం. కానీ కార్యక్రమాలు నడిపించేప్పుడు, మీరు ఏమి మాట్లాడినా మీ అభిప్రాయంతోనే నేను జీర్ణం చేసుకుంటాను అంటే అందరినీ అడగండి. నరసింహా రెడ్డిగారు కానీ, మరొకరు గానీ ఏ పార్టీ అయినా జీర్ణం చేసుకునే జీర్ణశక్తి ఉంటే అలాగే నడుపండి. అది గౌరవప్రదం కాదు. లేదు సభలో సభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకోండి . చంద్రబాబు నాయుడు గారికి మరొకసారి అపీల్ చేస్తున్నాను. విత్ ఆల్ రెస్పెక్ట్స్ మీరు ఆ మాటను

ఉపసంహరించుకుని సభాగౌరవాన్ని ఇనుమడింపజేయండి . ఆ రకంగా చేస్తే గౌరవప్రదంగా ఉంటుంది . లేకపోతే తమరికి చేతులు జోడించి అర్థిస్తున్నాను . సభ అభిప్రాయం తెలుసుకుని ఆ రకంగా నడిపించాలి గానీ వారు ఏమి మాట్లాడినా ఫరవాలేదు అని సహించుకుని ఉంటే న్యాయం కాదు .

శ్రీ వై . రామకృష్ణుడు (తుని) ః అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టరుగారు పదే పదే ప్రతిపక్ష నాయకుడు మాట్లాడారు అంటున్నారు . ప్రతిపక్ష నాయకుడు మాట్లాడింది ఏమిటి ? ఆయన మాట్లాడిన దాంట్లో అన్‌పార్లమెంటరీ ఏమీ లేదు .

(Interruptions)

MR. SPEAKER: Ramakrishnudu garu, I bear with all this all the time about interruptions. You can imagine my flight.

SRI Y. RAMAKRISHNUDU: Sir, we are also bearing with the time. But, after several times I did not get single chance to express my opinion.

MR. SPEAKER: Please express your opinion.

( అంతరాయం )

శ్రీ వై . రామకృష్ణుడు ః అధ్యక్షా, అది కూడా డిబేట్ పెట్టండి . ఏమిటో చూద్దాము . తెలుస్తుంది . రోశయ్యగారు ఇందాకటి నుండి చెబుతున్నారు . మీరు కూడా మంత్రులకు క్లియర్‌కట్‌గా చెబుతున్నారు . రోశయ్యగారు లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టరుగా సజావుగా సభ నడవడానికి సహకరించాలని వెనుకనున్న మినిస్టర్స్‌కు , మరి వాళ్లు వాళ్ల ఇష్టం వచ్చినట్లు ఎగ్రెసివ్‌గా సమాధానం చెబుతుంటే కనీసం ఒక్కమాట చెప్పలేదు . లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టరుగా ఆయనకు, హౌస్ సరిగా నడిపించాల్సిన బాధ్యత ఉంది . మీరు కూడా మినిస్టర్స్‌ను ఇక్కడనుండి హెచ్చరించారు . అయినా కూడా మరి రోశయ్యగారు కామ్‌గా వూరుకున్నారు . ఇక్కడ వినపడకపోయినా మామీద మాత్రం ఒంటికాలిమీద లేచే తత్వం ఉంది . ఎప్పుడైనా హౌస్ సరైన విధానంలో లేకపోతే పెద్దవాళ్లు దానిని సంయమన పరచాల్సిన సందర్భం ఉంది . ప్రభుత్వం వారు అసలు ఈ టాపిక్‌ను డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు . ఇది చాలా సీరియస్ ఇష్యూ . ఇది దీనిని డైవర్ట్ చేయడానికి చేసే ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదు .

MR. SPEAKER: You speak on the procedural matters.

శ్రీ వై . రామకృష్ణుడు ః అధ్యక్షా, ఇంతకు ముందు తమరు హౌస్‌లో ఉన్నారు . ఇదే ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడిగా వున్నారు . నిరసన చెప్పేదానికి వరుసగా నూరు పాయింట్స్ చెప్పేవారు . ఆ రోజు రోశయ్యగారు హౌస్‌లో లేరు . మీరు వెనుక ఉన్నారు . ఈ రోజు రాజశేఖర రెడ్డిగారు వంద లిస్ట్ చదివి దానికి నిరసనగా, దీనికి నిరసనగా అని చెప్పిన సందర్భాలు ఉన్నాయి రోశయ్యగారూ .

ఉ.10.30

ఆ విధంగా మా స్పీకరుగారు ఆ రోజున అలా చేసిన సందర్భాలు వున్నాయి. అది కొత్తేమీ కాదు. మాకు సప్లిమెంటరీలు అడిగే అవకాశం ఇవ్వాలి, ఆ విధంగా ఇవ్వనపుడు ఆ పాయింట్స్‌ను క్లారిఫై చేసుకోవలసిన అవసరం వుంది. ఒక్కొక్క పాయింట్ చెబుతున్నారు. నిరసన చెప్పవలసిన పాయింట్లు ఎక్కువగా వుంటే, వాటిని అన్నిటినీ చెప్పి చివరన నిరసన తెలుపుతారు. నిరసన చెప్పేటపుడు అడ్డు తగులుతున్నారు, మీరు మైకు కట్ చేస్తున్నారనే బాధతో '' మీరు వ్రాసి ఇవ్వండని '' అన్నారు తప్ప మరొకటి కాదు. It is not unparliamentary. రోశయ్య గారికి తెలుసో తెలియదో నాకు తెలియదు కాని, అది అన్‌పార్లమెంటరీ కాదనే ఉద్దేశ్యంతో వారి బాధను వ్యక్తం చేసారు తప్ప మరొకటి కాదు.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మీరు మాట్లాడే దానికి నేను అడ్డంగా లేను. నేను ఒకటే మనవి చేస్తున్నాను. గౌరవనీయులైన రామకృష్ణుడు గారు ఒక సలహా చెప్పారు. నేను నిర్వహించవలసిన పాత్ర గురించి కూడా సలహా చెప్పారు. దానిని నేను మంచి సలహాగా తీసుకుంటున్నాను. చాలా సందర్భాలలో మీరు కూడా చూస్తూనే వున్నారు, మా వాళ్లకు కూడా చెబుతున్నాను. ఇటు నుంచి మాట్లాడితే అటు వైపు నుంచి కామెంట్లు వస్తున్నాయి, అటు వైపు నుంచి మాట్లాడేటపుడు ఇటువైపు నుంచి కామెంట్లు చేసేటపుడు మావాళ్లకి కూడా ఆ విధంగా చేయవద్దని ఆపడానికి ప్రయత్నం చేస్తున్నాను.

నా పాత్రను సక్రమంగా అర్థం చేస్తుకుని, అవసరమైతే మీ వంటి వారి సలహాను తీసుకుని సభను నిర్వహించడానికి, ఒక సుహృద్భావ వాతావరణం సభలో కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారు ఒక లిస్టు పెట్టుకుని ఫలానా ఇష్యూ, ఫలానా ఇష్యూ అని చెప్పారు. నేనేమీ అభ్యంతరం చెప్పలేదే. ఆయన అన్ని మాటలు అన్నారే, నేను ఒక్క మాటకు కూడా కాదని అనలేదే. చెయిర్‌ను ఉద్దేశించి ఒక మాట అన్నారు. ఏమన్నారని అంటే, దానిని మళ్లీ నా చేత చెప్పిస్తారా ? మీరు స్పీకర్‌గా పని చేసారు, బాగా అనుభవం కలిగిన వారు. వారన్న మాట వారికి తెలుసు, మీకూ తెలుసు, ఈ సభ మొత్తానికి తెలుసు.

వారన్న మాట సముచితమా కాదా అనేది మీకు తెలుసు. వింటున్న ప్రజలు ఎవరైనా వుంటే వారికి కూడా తెలుసు. వారు అన్న పదం ఏమిటనేది వారికే వదిలిపెడుతున్నాను. సబ్జక్ట్‌ను డైవర్ట్ చేయడానికి మేము ఏదో సబ్జక్ట్‌ను గురించి మాట్లాడుతున్నామని వారు చెబుతున్నారు. సబ్జక్ట్‌ను ఎవరు డైవర్ట్ చేస్తున్నారు ?

వాంటెడ్‌గా, ఒక న్యాయ విచారణ చేయమంటే న్యాయ విచారణ, సిబిఐ అంటే సిబ్బిఐకి అప్పగిస్తాము. అత్యున్నతమైన విచారణా సంఘమైన సి.బి.ఐ. కి అప్పగిస్తే, ఏమైనా వుంటే, వారికి చెప్పుకోవచ్చు. లేకపోతే సిబిఐ పాత్ర ఏమిటి, వారి పాత్ర సక్రమంగా వుందా లేదా అనేదానిపై మీకు చర్చ కావాలంటే, స్పీకర్ గారి అనుమతి తీసుకుని, మీకు కావాలంటే, నిబంధనలు అనుమతిస్తే, ఇక్కడ చర్చ పెట్టించండి, లేకపోతే పార్లమెంటులో చర్చ పెట్టించండి, థరోగా డిస్కస్ చేయవచ్చు. నేను అవేమీ తప్పని అనడం లేదు.

నేను అపీల్ చేసేది ఒకటే. వారు అనేక పదవులు అనుభవించిన వారు. వారు చెయిర్‌ను ఉద్దేశించి '' నేనేమి మాట్లాడాలో నువ్వు వ్రాసి ఇవ్వు '' అని మాట్లాడడం కరెక్ట్ కాదు. వారు నన్ను అన్నా, నేను వారిని అన్నా అది వేరే విషయం. చెయిర్‌ను ఉద్దేశించి ఆ మాట మాట్లాడడం కరెక్ట్ కాదు. నేను తమరిని మరొకసారి రిక్వస్ట్ చేసేది ఏమిటంటే, మనం సభను ఇట్లానే నడుపుదాము, సర్దుబాటు చేసుకుందాము చెట్టు క్రింద పంచాంగం

లాగ అంటే కరెక్ట్ కాదు.  సభ్యుల అభిప్రాయాలు తెలుసుకుని ఆ ప్రకారంగా సభను నడుపుదామని తమరికి మనవి చేస్తున్నాను.

( తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

MR.SPEAKER: That is O.K. Let us not convert it into a debate.

SRI Y.RAMAKRISHNUDU: He has misquoted a word.  I want to correct it. రోశయ్య గారు చెప్పను చెప్పను అంటూనే రాంగ్‌గా స్పెల్ అవుట్ చేసారు.  మా నాయకులు మాట్లాడుతూ ★★ అని అనలేదు.  ఆయన రాంగ్‌గా కోట్ చేస్తున్నారు.

శ్రీ కె.రోశయ్య :  వారు చెప్పినదానికి నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ కె.అచ్చన్నాయుడు : మరి మీరు చెప్పిన దానికీ, మా నాయకులు చెప్పిన దానికీ చాలా తేడా వుంది.

శ్రీ కె.రోశయ్య :  అచ్చన్నాయుడు గారూ, మీకు మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.  మీ పాత్ర కొంచం మార్చుకోండి, మీ గౌరవమూ, సభా గౌరవమూ పెరుగుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య :  సర్, నను పదే పదే ఈ ఫ్లోర్ నుంచి చెబుతున్నాను.  ఆబోతులు, ఆబోతులు పోట్లాడుకుంటుంటే, లేగదూడలు కాళ్లు విరగగొట్టు కుంటున్నాయి.  ఇది తెలంగాణాలో రైతాంగానికి తెలిసిన పచ్చి నిజం.  పాలక పక్షం వారికీ, ప్రతిపక్షం వారికీ రోజూ ఇదే పని.  ప్రజా సమస్యలు ఏమైనా వున్నపుడు మేమూ చెబుతూనే వున్నాము, కాదని కాదు.  ప్రభుత్వ పక్షాన మంత్రులు సమాధానాలు చెప్పేటపుడు వారిని కర్టెయిల్ చెయ్యండి.  అట్లాగే మమ్మల్ని కూడా కర్టెయిల్ చేయండి.  మేము సభా గౌరవాన్ని ఉల్లంఘించడానికి సిద్ధంగా లేము.  సమాధానాన్ని సూటిగా చెప్పమని కోరుతున్నాను.  ఆ విధంగా సూటిగా చెప్పేటపుడు కొన్ని అవాంతరాలు వచ్చాయి.  ఉదయం 930 తరువాత సింగిల్ సప్లిమెంటరీలు అన్నారు.

గౌరవ ప్రతిపక్ష నాయకులను మాట్లాడమని మీరు చెప్పగా, వారు లేచి మాట్లాడుతూ, ★★ అన్నారు, ఆ విధంగా చెయిర్‌ను ఉద్దేశించి అనడం కరెక్ట్ కాదు.  ఎందుకు కరెక్ట్ కాదు అంటే,  '' స్పీకర్ నాట్ ఫంక్షనింగ్ ప్రాపర్లీ '' అని మీరు భావించినపుడు మీరు అవిశ్వాశ తీర్మానం పెట్టండి.  చాతకాకపోతే ఊరుకోవాలి. పైగా ప్రతిపక్షంలో వున్న ఒక మిత్రుడు నా వెనుక నుంచి ఒక మంచి మాట చెబితే, ప్రధాన ప్రతిపక్ష మిత్రుడు మీరు అమ్ముడుపోయారని అన్నారు.  నేను అడుగుతున్నాను, మీరు ఎవరికీ అమ్ముడు పోకుండా ఇక్కడ కూర్చున్నారా ?

అందువల్ల నేను చెప్పేది, మీరు ప్రతిపక్షాలను కంట్రోల్‌లో పెట్టండి, పాలకపక్షాన్ని కంట్రోల్‌లో పెట్టండి, అప్పుడు మాత్రమే మనకు బాగా ఉపయోగం జరుగుతుంది.  అంతే కాని, మిమ్మల్ని ★★అనడం కరెక్ట్ కాదు.  ముఖ్యమంత్రి గారినో, రోశయ్య గారినో అంటే అనవచ్చు కాని, చెయిర్‌ను ఉద్దేశించి ఆ విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదనేది మాకున్న అభిప్రాయం.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, గత వారంలోనే నా ఆవేదనను వ్యక్తం చేసాను. పదే పదే ఈ సభలో ఇది చర్చనీయాంశంగా వస్తోంది. రన్నింగ్ కామెంటరీ ఎక్కువ అయిపోతోంది. అందువల్ల ఆవేశకావేశాలకు లోనై చర్చ పక్కదారి పడుతున్న పరిస్థితి వుంది. మన ప్రధాన ప్రతిపక్ష నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ, ★★చెయిర్‌ను ఉద్దేశించి అన్నారు. నిరసనను 10 నిమిషాలు చెప్పవచ్చు, 15 నిమిషాలు చెప్పవచ్చు, అరగంట కూడా చెప్పవచ్చు.

ప్రతిపక్షాల వారు నిరసనను తెలియజేసేటపుడు మేము సమయం ఎక్కువ తీసుకోవడం జరుగుతుంది. మీరు సభను టైమ్ ప్రకారం నడపాలని ఆలోచిస్తారు. మీ ఆలోచనలకు తగినట్లుగా మేము సహకరించకపోవడం వల్ల, ఎక్కువ సమయం తీసుకోవాలని అనుకున్నందువల్ల సమస్యలు ఏర్పడుతున్నాయి. మీకు విశేష అధికారాలు వున్నాయి. మీరు నిర్ణయించిన ప్రకారం మేము నడుచుకుని, సహకరించాలి. అందుకు భిన్నంగా వ్యవహరించినందువల్ల ఈ తేడాలు వస్తున్నాయి..

ఏది ఏమైనా ఈ రోజు ప్రధాన ప్రతిపక్ష నాయకులు మిమ్మల్ని ఉద్దేశించి మాట్లాడిన పదం కరెక్ట్ కాదని నేను అభిప్రాయపడుతున్నాను. రన్నింగ్ కామెంటరీ కూడా ఇటు నుంచి మాట్లాడుతూ వుంటే అటు వైపు, అటు వైపు మాట్లాడుతూ వుంటే, ఇటు వైపు నుంచి కామెంటరీలు వస్తూ వుంటాయి. ప్రజాస్వామ్యంలో ఎవరి అభిప్రాయాలను వారు వ్యక్తం చేసే స్వేచ్ఛ వుంది. అదే సమయంలో సభా సమయం వృధా కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది, మా మీద కూడా వుంది. మేము ఎంత సహకరిస్తే, మీరు అంత రెగ్యులేట్ చేయగలరనే అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అందువల్ల తమరు సభను ఇంకా ఎక్కువగా రెగ్యులేట్ చేయాలని కోరుతూ, మా సహాయ సహకారాలు ఎప్పుడూ వుంటాయని మనవి చేస్తున్నాను.

ఉ.10.40

جناب اکبرالدین اویسی۔ محترم اسپیکر صاحب میں یہ بات کہنا چاہتا ہوں کہ تمام اراکین اسمبلی کو چاہیئے کہ وہ اسپیکر صاحب کا احترام کریں۔ یہاں پر نئی نئی چیزیں پیدا ہو رہی ہیں میں اس کی مذمت کرتا ہوں اور افسوس کا اظہار کرتا ہوں۔ میں ساتھ ہی ساتھ یہ بھی کہنا چاہتا ہوں کہ انگلش میں ایک محاورہ ہے :

There is a very good quotation. I am a very young member. Opposition members are very senior legislators. There is one quotation in English, "Whistling in the air." If I really have to say anything, it would be just trying to whistle in the air. That is the reason that last time a week back also when all the Floor Leaders had given their opinion regarding the procedure and the behaviour of the Members, I never spoke because it is of no use. We keep expressing our opinion that we have to behave well. But nobody is listening.

The second thing on which I want to request the Chair is to please issue orders to switch off the live telecast on such occasions. A legislator should understand that speaking in the streets giving a speech in some Chowrasta or some junction is different from the speeches, which are supposed to be delivered in the House. One has got to understand it. Here what is happening is we are more on political gains and political speeches trying to dig the old grave. Whatever a question is, a Member has a right to raise a question, but if we see the Assembly Rules Book, it says that the Government and the concerned Minister holds all the authority to give a reply as much as he or she thinks is right. No Member can force a Minister to tell only like this. No Member can

direct the Government and in that process the Speaker comes for their rescue. The Chair's respect is not being taken care of by the Members. It is very sad. I would like to go on record saying that the Government, when replying, should confine particularly to the subject or to the question and they should not deviate from it.

Regarding the opposition I would say, though being a junior I need not say, but the fact is that Hon'ble Leader of the Opposition is sitting in the opposition for the last three years. If we see the history right from the Telugu Desam came into power, first they were into power and again Congress came to power. Probably he still has to groom him to be a successful Opposition Leader. So, I hope that the Government should understand this in giving him some more time to become a successful leader. I would like to say that we all respect the Chair. The people are looking at us and watching us on the televisions to know what their legislator is doing in the House. Every morning giving adjournment motions and wasting much time and question hour taking 51/2 hours has become a daily practice. For protesting on a single question we are taking one hour. Protest should be short and sweet. A successful orator is the one who says everything in very short time. A successful leader is the one who tells everything in a short time not giving speech for one hour and still wandering here and there. I request all the Hon'ble Members not to waste the valuable time, but to raise public issues. Trying to get political gain is not proper. It is very said. It is only going down the level of a legislator. There is no healthy debate. No replies are coming to the questions. We all have to look into our behaviour. Let the ruling party behave like a ruling party and opposition behave like a healthy opposition party.

SRI N.KIRAN KUMAR REDDY (Vyalpadu): Sir, this is page 120 of Kaul and Shakdher. "The Speaker's ruling as already said cannot be questioned except on a substantive motion. A member who protests against the ruling of the Speaker commits contempt of the House and the Speaker. The Speaker's decision is equally binding whether given in the House or on a departmental file. He is not bound to give reasons for his decision. Members cannot criticize directly or indirectly inside or outside the House on a ruling given, opinion expressed or statement made by the Speaker." So, it is very clear in the rules. Everyone has to respect the Speaker. దయచేసి అపోజిషన్ లీడర్‌ను నేను కోరుతున్నాను. వారు ఇక్కడ వున్నపుడు రూల్స్‌ను పాటించండి, ప్రజలు చూస్తున్నారని అపోజిషన్ మెంబర్లకు పదే పదే చెప్పేవారు. మరి అటువంటి వారు ఈ విధంగా ప్రవర్తించడం మంచిది కాదు. I request the Leader of the Opposition to withdraw whatever he has said and his gestures are not proper. ఆ ఫైల్‌ను తీసి కొట్టడం, it is not proper. I request him to withdraw.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, వారు రూలింగ్ రూలింగ్ అని మాట్లాడుతున్నారు. లాస్ట్ టైమ్ కూడా ముఖ్యమంత్రి గారు బుక్ తీసుకుని స్పీకర్ గారు రూలింగ్ ఇచ్చారని అన్నారు. సరే, ఎందుకులే అని నేను ఇంటర్‌ఫియర్ కాలేదు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

సర్ లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారిని వారి సభ్యులకు చెప్పమనండి. రూలింగ్‌ను అసలు ఈ రోజున ఎక్కడైనా, ఏ సందర్భంలోనైనా ఇచ్చారా ? రూలింగ్ అంటే అర్థం ఏమిటి ? ఒక మెంబర్ ఏమైనా రెయిజ్ చేసిన దానికి కౌంటర్‌గా ఇంకొకరు ఏమైనా రెయిజ్ చేస్తే, దాని మీద తమరు రూలింగ్ ఇస్తారు. ఏ సందర్భంలో రూలింగ్ ఇచ్చారు, ఏ సందర్భంలో లేదు అనేది చూడకుండా బుక్ తీసుకుని, స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చారు, దానికి భిన్నంగా వ్యవహరించారని చెప్పడం కరెక్ట్ కాదు. It is nothing but deviation from the Rules Sir.

MR.SPEAKER: Casting aspersions on the Chair is not correct. Now we will leave it there. You made your point.

శ్రీ వై.రామకృష్ణుడు : సర్, చీఫ్ విప్ గారు చెప్పిన దాంట్లో, తమరు ఏదో రూలింగ్ ఇచ్చారు, నేను ఏదో దానిని ధిక్కరించినట్లుగానూ వుంది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

I am not saying anything otherwise Sir. తమరు ఏదో రూలింగ్ ఇచ్చినట్లుగానూ, మేము దానిని డెనై చేసినట్లుగానూ, వారు కరెక్ట్ చేస్తున్నట్లుగానూ వుంది, అది కరెక్ట్ కాదు. తమరు రూలింగ్ ఇవ్వలేదు, మేము దానిని డెనై చేయలేదు. రూలింగ్ ఇచ్చిన తరువాత దానిని రెవ్యూ చేయమనే అధికారం మెంబర్స్‌కు వుంది.

ఇక రెండో విషయం ఏమిటంటే, మా పార్టీ నాయకులు, ప్రతిపక్ష నాయకులు నిరసన వ్యక్తం చేసేటపుడు ఉద్రేకంలో, సీరియస్ ఇష్యూస్ చెప్పేటపుడు మీరు అడ్డం పడుతున్నారు, మైక్ కట్ అవుతోందనే ఉద్దేశ్యంతో, మనసులో వుండే బాధను వ్యక్తం చేసారు తప్ప స్పీకర్ గారి మీద గౌరవం తక్కువ వుండి కాదు. స్పీకర్ గారంటే మాకు చాలా గౌరవం వుంది. మాకు మైకు కట్ అవుతోంది, మాట్లాడే అవకాశం రావడం లేదనే బాధతో ఆ విధంగా అన్నారు తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను.

ఉ. 10.50

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, అనుభవం కలిగిన వారు రామకృష్ణుడు. న్యాయవాదిగా మంచి ప్రాక్టీస్ వున్న వారు. థరోగా రూల్స్ తెలిసిన వారు. నా దృష్టిలో బాగా చదువుకున్న వారు. నిబంధనావళి క్షుణంగా తెలిసిన అనుభవం కలిగిన వారు. సర్, రూలింగ్‌కు సంబంధించి పార్లమెంటరీ ప్రాక్టీస్‌లో, కౌల్ అండ్ షక్‌దర్‌లో ఎక్కడా లేని కొత్త డెఫినిషన్ వారు యిచ్చారు. ఉదాహరణకు చెయిర్‌లో వుండి తాము గాని, వారు గాని, మరొకరు గాని నన్ను ' యు టేక్ యువర్ సీట్ ' అంటారు. No I dont take my seat. I will go on speaking like this...అంటే నేను తమను ఖాతరు చేయకుండా వ్యతిరేకించినట్లు అవునా, కాదా? అధ్యక్షా, వారికి గుర్తు చేస్తున్నాను. ఆరోజున జరిగిన సంఘటన వివరాలలోకి నేను పోవడం లేదు. ★★అది రూలింగ్ అవునా, కాదా? కొన్ని వాద ప్రతివాదాలు వస్తే మీరు డెసిషన్ చెబితే అది మాత్రమే రూలింగా? Sir, time of the House is very precious. నేను ఒకటే తమకు అప్పీలు చేస్తున్నాను. ఈ రకంగా కాదు వారు మాట్లాడవలసింది. చంద్రబాబు నాయుడు గారు పెద్ద మనసుతో ఇది సవ్యంగా లేదు అనుకుంటే వారు ఒక మాట చెప్పవచ్చు. లేదా ఉపసంహరించుకోను అంటే సభ అభిప్రాయం తాము తెలుసుకొని ఆ రకంగా నడిపిస్తే బాగుంటుందని ఫైనల్‌గా నేను మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను. దీనిపైన యింకా చర్చ అక్కరలేదు. మీరు ఫైనలైజ్ చేయండి.

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారూ, మాట్లాడండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, వన్ మినిట్.

MR. SPEAKER: Ramakrishnudu garu, now let me clarify from the Chair. Let us have no more on this. We have enough discussion. It is all a question of interpretation. మీరు వినాలి. You have to listen to me.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, వారు నా మీద ఎలిగేషన్ చేశారు. I want to answer him.

MR. SPEAKER: I would also like to make it clear. A ruling, a direction or an observation, whatever comes from the Chair is final. It can not be further questioned. It is final. There is no ambiguity on that. I made it very clear. ఎప్పుడైనా , ఎవరైనా ఈ చెయిర్ నుండి ఏదయినా డైరెక్షన్ యిచ్చినా, రూలింగ్ యిచ్చినా that cannot be questioned. రామకృష్ణుడు గారు అంతకుముందు యిచ్చినా, ఎప్పుడు ఎవరు గౌరవనీయమైన ఛెయిర్ నుండి రూలింగ్ గాని, డైరెక్షన్ గాని, ఆదేశం గాని యిస్తే that cannot be questioned.

SHRI Y. RAMAKRISHNUDU: He made allegation against me sir.

MR. SPEAKER : I made it very clear. Whenever a direction comes from the Chair, it is final. Let us not go into further details. There is no technical problem. మీరు కూర్చోండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, తమరు చాలా క్లియర్‌గా చెప్పారు స్పీకర్స్ అథారిటీని క్వశ్చన్ చేయడానికి ఎవరికీ హక్కు లేదని. మీరుండే పరిస్థితిలో మీరు చేస్తారు. రోశయ్యగారు చాలా సీనియర్ మెంబర్. స్పీకర్ అథారిటీని ఎలా క్వశ్చన్ చేస్తారు, పాత హౌస్ గురించి? చెప్పమంటే నేను డిటెయిల్స్ చెబుతాను. ఈ రోజు ఈ హౌస్‌లో , పాత హౌస్‌లో జరిగింది వారు క్వశ్చన్ చేయవచ్చా?

MR. SPEAKER: Let me set the record straight. Whether present or past direction from the Chair, can not be questioned. There is no ambiguity on it. I have made it very clear. If at all somebody mentions that and question that, it will not become part of the proceedings.

శ్రీ వై. రామకృష్ణుడు: క్వశ్చన్ చేయవచ్చు అంటే నేను సమాధానం చెబుతాను. క్వశ్చన్ చేయవచ్చు అంటే నాకు పర్మిషన్ యివ్వండి నేను ఆయనకు సూటబుల్ సమాధానం చెబుతాను. I never pressurized the Chair. This is the first time I am pressurizing. He made a personal allegation against me.

MR. SPEAKER: I made it very clear. Any direction from the Chair is final, nobody should question it. Char got an undisputed authority. Whether present or in the past, the action taken by the past and present Speaker can not be questioned. The matter is very clear. If at all somebody questions it, it will be expunged. Now, the matter is abundantly clear. He has only supported you. He had only substantiated the fact that the direction given by the Chair can not be questioned. That is what he substantiated.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, రామకృష్ణుడు గారికి మనవి చేస్తున్నాను. నేను అంత ఫూలిష్‌గా మీ రూలింగ్ క్వశ్చన్ చేసిన వాడిని కాను. I cited an example. Speaker's ruling is final. ఆ రోజు వారిని మాట్లాడడానికి వీలు లేదు అంటే మాట్లాడకుండా వున్నారు తప్ప క్వశ్చన్ చేయలేదు అని అన్నాను.

ఒక్క మాట, Page No. 120 of Kaul and Shakdhar. Sir it says that " the ruling by the Speaker or a Speaker's decision, whether within or outside the House or on departmental file is final. He is not bound to give reasons for his decision."

ఇప్పుడు కిరణ్‌కుమార్ రెడ్డి చెప్పారు. Another sentence. " Members can not criticize directly or indirectly, inside or outside the House. దయచేసి రామకృష్ణుడు గారిని వినమనండి... any ruling given by the Speaker, opinions expressed, statements made or observations made by the Speaker have to be followed. నేను చెప్పింది యిన్ సపోర్ట్ ' మీరు చేసిన పని ఆరోజు తప్పు పట్టలేదు, ఆక్షేపించలేదు. కరెక్ట్‌గా రూలింగ్ యిచ్చారు. మీకు అధికారం వుంది' అని చెప్పాను, అంతే.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, వన్ మినిట్. ఆయన చదువుకుంటూ పోతే నేను వినాలా? ఆ బుక్ పూర్తిగా చదివిన వాడిని. రోశయ్యగారి చేత చెప్పించుకునే విధంగా నేను స్పీకర్‌గా పని చేయలేదు. ఎప్పుడు ఎవరికి ఎలా రూలింగ్ యివ్వాలో నాకు తెలుసు, ఆ విధంగానే చేయడం జరిగింది. నేను చాలా క్లియర్‌గా చెప్పాను. అధ్యక్షా, తమరు కూడా యిక్కడ చెప్పారు. రూలింగ్ వేరు, డైరెక్షన్ వేరు, సభ్యులను మందలించడం వేరు. రూలింగ్‌కు, డైరెక్షన్‌కు, ఆదేశానికి తేడా వుంది. రూలింగ్, ఆదేశాలు మొత్తం ఒకటే అన్న రీతిలో చెబుతున్నారని నా వుద్దేశం . దాన్ని నా అనుభవంతో క్లారిఫై చేయదలచుకున్నాను. తమరు క్లారిఫై చేశారు. రూలింగ్, డైరెక్షన్, ఆదేశాలు వేరు. రూలింగ్‌ను పట్టుకొని డైరెక్షన్ అంటే , డైరెక్షన్‌ను పట్టుకొని రూలింగ్ అంటే చూస్తూ కూర్చోవడానికి అనుభవం లేని పరిస్థితి కాదు.

MR. SPEAKER: Ruling , Objervation, Direction... whatever comes from the Chair, it should be followed.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, తమరు ఒక్క నిముషం మా ఆవేదనను అర్థం చేసుకోవాలి.

( అధికార పార్టీ సభ్యుల నుండి ' ఆహా, ఓహో' అంటూ కామెంట్స్ )

ఆహా, ఓహోలు వాళ్లు ఎన్ని చేసినా ప్రతిపక్షాల నోరు నొక్కలేరు. అది వారికి సాధ్యం కాదు అనే విషయం వారు గుర్తు పెట్టుకోవాలి. ఇవన్నీ రోశయ్యగారికి వినపడవు. అదే ముఖ్యమంత్రిగారిని గురించి ఇక్కడ మాట్లాడుతే , రన్నింగ్ కామెంటరీ చేస్తున్నారంటూ వారికి ఆవేశం వస్తుంది, మీరూ చూస్తున్నారు.

ఉ.11.00

మీరు ఈ సభలో సభ్యునిగా ఉన్నారు. నేను ఈ రోజు మాట్లాడిన దానిని , ఆరోజు జరిగిన దానిని మీరు బేరీజు వేసుకోవాలని కోరుతున్నాను. ఆనాడు రాజశేఖరరెడ్డి గారు ప్రతిపక్షనాయకుడిగా ఉన్నారు. ఛైయిర్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ, 'మీపై ప్రభుత్వం నుండి వత్తిడి వస్తున్న విషయం మాకు తెలుసు, స్లిప్పులు పంపుతోంది, మనుషులు వచ్చి పైరవీలు చేస్తున్నారు, ఇవన్నీ చూసి మా సభ్యులు మీ దగ్గరకు వచ్చి నచ్చ చెప్పారు, నేను నిలుచుని ఉన్నాను, అయినా మీరు మా వైపు కావాలని చూడలేదు. నేను ఉపయోగించిన పదం అభ్యంతరకరమైతే, అభ్యంతరకరం అని మీరు భావిస్తే 'పనికి మాలిన పని స్థానంలో' ఆరోజు స్పీకర్ విషయంలో ఇది, మా విషయంలో కాదు, ఇదే ముఖ్యమంత్రి ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉండి మాట్లాడిన విషయాన్ని చూస్తే, నేను ఉపయోగించిన పదం అభ్యంతరకరం అని భావిస్తే, '' పనికిమాలిన పని'' స్థానంలో

'యూజ్‌లెస్' అని పెట్టుకోండి. ఇవి స్పీకర్ గురించి మాట్లాడిన మాటలు. ఇక్కడ తీసుకోవాల్సిన సాంకేతిక అంశం కాదు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల సమస్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ రోజు సభలో ఏమి జరిగింది. మంత్రి గారు మాట్లాడారు. పదే పదే నన్ను గురించి విమర్శించారు. ఒక రోజు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ 'బుద్ధి లేదని' అన్నారు. ఆ రోజున మీరు ఇంటర్వీన్ కాలేదు. రోశయ్య గారు మా సభ్యుని 'చెయ్యి తీసేస్తాం' అని అంటే ఆ రోజు ఏమీ కాలేదు. అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్ ఉన్నారు. నేను మాట్లాడుతున్నప్పుడు మీరు ఎన్నోసార్లు కామెంట్ చేస్తున్నారు. ఎన్నో సార్లు కూర్చోమని అంటున్నారు. అదే రూలింగ్ పార్టీ వారు మాట్లాడినప్పుడు మీరు ఏమీ చెప్పడం లేదు, డైరెక్షన్స్ ఇవ్వడం లేదు. నేను ఒక నిమిషం మాట్లాడి వాకౌట్ చేస్తానని చెప్పాను. ప్రొటెస్ట్ తెలిపేవారం. మీరు ఇంటర్వీన్ అయినప్పుడు బాధ కలిగి నేను ఆ న్నాను. ఎందుకంటే, నేను కూడా ఆ సమస్యను మీ దృష్టికి తీసుకు వచ్చాను. ముఖ్యమైన అంశం కాబట్టి మాకు అవకాశం ఇవ్వండి అని స్పష్టంగా కోరాను. మీరు సమయం లేదు ప్రొటెస్ట్ తెలియజేయమని అన్నారు. ప్రొటెస్ట్ చెప్పే సమయంలో మేము చెప్పాల్సిన విషయం చెప్పాలి కాబట్టి, చెప్పాను. మమల్ని కించపరచాలనో మరొకటో కాదు. ప్రజాస్వామ్యంలో ఒకోసారి ప్రభుత్వంపైన వత్తిడి తీసుకురావడం మా బాధ్యత. ఒక్కోసారి స్పీకర్ గారు కూడా మేము చెప్పింది వినకపోతే , మీ పైన కూడా చెప్పడం ఒక్కోసారి వత్తిడి తీసుకురావడం మా సమస్యలను వినమనడం చేయాలి. పార్లమెంట్‌లో మనం చూశాము. స్పీకర్ గారు కన్వీన్ చేసే బి.ఎ.సి. సమావేశాన్ని ఎన్.డి.ఏ. బాయికాట్ చేసింది. మళ్లీ సామరస్యపూర్వకంగా వారు కూర్చొని సమస్యను సార్ట్‌అవుట్ చేశారు. ప్రజాస్వామ్యంతో ఎవ్వరం అతీతులం కాదు. స్పీకర్ స్థానాన్ని గౌరవించాలి. మేము మిమ్మల్ని ఏ విధంగా గౌరవిస్తామో, మీరూ మమ్మల్ని ప్రొటెక్ట్ చేయాలి. మా వాదన వినిపించకపోతే, ప్రతిపక్ష వాయిస్ లేకుండా, ప్రభుత్వం ఏమి చెప్పినా ఫర్వాలేద ని అనుకొంటే అది సరికాదు. మా సెంటిమెంట్స్‌ని కుడా కాపాడాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి :-అధ్యక్షా, one submisiion sir,

MR.SPEAKER : What is your submission.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి :-అధ్యక్షా, మీకు అపాలజీ చెప్పమని వారిని పదే పదే కోరాము. ఆయన స్పీకర్‌గారిపై కమెంట్ చేశారు. అన్ని ప్రతిపక్షపార్టీల నాయకులు కూడా కోరడం జరిగింది. పదే పదే చెప్పాము. మళ్లా ఎక్స్‌ట్రా కామెంట్ చేస్తున్నారు. ఇది మంచిది కాదు. Sir, the Leader of the Opposition should express his apology to the Chair. Otherwise, we would like to move a motion to take action against him. I request that voting may be taken on this.

Sir, with your permission, I beg to move "

" That this House expresses its displeasure on the comments made by the Leader of the Opposition against the Chair and resolve that the Leader of the Opposition should express his regrets to the Chair."

Mr. SPEAKER: One minute

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అదే బాధ వేస్తోంది. ఇవన్నీ ముఖ్యమంత్రి గార్కి, ఆర్థిక శాఖ మంత్రి గార్కి కనిపించవు. వారికి సంఖ్యా బలం ఉంది. వారు సస్పెండ్ ఎన్నిసార్లైన చేయవచ్చు. మోషన్ మూవ్ చేయవచ్చు. వారికి అధికారం ఉంటే డిస్మిస్ కూడా చేయవచ్చు. మేము బాధ పడడం లేదు. sprit is important. ఆ ఉద్దేశ్యంతో బాధ కలిగి మేము ఆ మాట అన్నాము తప్ప మరో ఉద్దేశ్యం కాదు. దీనిని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

అనేక సార్లు చెప్పాను. ఎక్కడ బాధ కలుగుతోందంటే, మీరు కూరోమన్నప్పుడు మేము కూర్చొంటున్నాము. మొన్న మీరు రూలింగ్ కుడా ఇచ్చారు. సభా నాయకుడు లేచినప్పుడు ఎంత గౌరవం ఇవ్వాలో, అలాగే ప్రతిపక్ష నాయకుడు లేచినప్పుడు కూడా అంతే గౌరవం ఇవ్వాలని మీరు రూలింగ్ ఇచ్చారు. మీరు ఎన్నిసార్లు కూర్చోమంటే మేము కూర్చొంటున్నాము. రోశయ్య గారు లేచినప్పుడు కూర్చొంటున్నాము. కిరణ్‌కుమార్ రెడ్డి గారు కూర్చోమన్నప్పుడు కూడా కూర్చొంటున్నాం. ఇంకొకళ్లు లేచినప్పుడు కూడా కూర్చొంటున్నాము. Is it the way అధ్యక్షా. మాకు బాధ కలుగదా. ఈ సభలో మాకు హక్కులు లేవా. ప్రతి ఒక్కరికి హక్కులు ఉన్నాయి. ఆ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మీపైన ఉంది. అధ్యక్ష స్థానం పట్ల మాకు గౌరవం ఉంది. దీంట్లో ఏ మాత్రం అనుమానం లేదు. పదే పదే స్పీకర్‌పైన వత్తిడి తీసుకురావడం మంచిది కాదు. ఎవరు వత్తిడి తీసుకువస్తున్నారో ప్రజలకు తెలుసు. నేను ఇంతకు ముందు చాలా స్పష్టంగా చెప్పాను. ఈ రోజు జరిగిన సీక్వెన్స్ ఆఫ్ ఇన్‌సిడెంట్స్ చూస్తే, పాలక పక్షం వారు మాట్లాడినప్పుడుచాలా సమయం ఇచ్చారు. నేను ఒక్క నిమిషం మాట్లాడక ముందే మీరు కామెంట్ చేయడం వల్ల నాకు బాధ కలిగింది. అందుకే నేను చెప్పాను. ఛెయిర్ అంటే మాకు ఎప్పుడూ గౌరవం ఉంటుంది. మా పార్టీ తరపున ఇప్పుడు ప్రొటెస్ట్ చెప్పమంటారా.

SRI N. KIRAN KUMAR REDDY : Sir, kindly take up the resolution to voting.

MR. SPEAKER : The Leader of the Opposition had already expressed regrets during his speech.

SRI P. KESHAV (Uravakonda) : Sir, had they took your prior permission to move the motion?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఈ ఓక్స్‌వ్యాగన్ విషయంలో ప్రభుత్వానికి పూర్తిగా సంబంధం ఉంది. వీరి అవినీతికి ఓక్స్ వ్యాగన్ బలైపోయింది. ఈ ఓక్స్ వ్యాగన్ సంస్థ పూనాకు వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. మన పరువు ప్రపంచమంతా పోయింది కానీ ఈ ప్రభుత్వానికి ....

(Interruptions from Treasury Benches)

మిస్టర్ స్పీకర్ :- ఒక్క నిమిషం. During the course of his speech that the Leader of the Opposition had expressed his regrets on that matter.

SRI N. KIRANKUMAR REDDY: Sir, first, let him apologize. You kindly take the opinion of the House.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఇంతకు ముందు నేను చాలా స్పష్టంగా చెప్పాను. స్పీకర్ గారి ఛైయిర్ అంటే, మాకు గౌరవ ఉంది. ఆ గౌరవాన్ని ఎప్పుడు కాపాడతామని స్పష్టంగా చెప్పాను. మీరు ఇంకా ఏమి చెప్పమన్నా చెపుతాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి :- అధ్యక్షా, ఆవేశం వచ్చినప్పుడు ఒకమాట దొర్లవచ్చు. విత్‌డ్రా చేసుకొంటేనే ఆయన ఇదైపోడు. Let him express his regrets first.

MR. SPEAKER : Chandrababu Naidu Garu, what I can understand is, during the course of your speech you have expressed regrets on the remarks made by you against the Chair. That is what I can understand.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి :-గౌరవం ఉండేది వేరు. చెప్పిన మాటాలు విత్‌డ్రా చేసుకోవడం వేరే. రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేసుకోవడం వేరే. ఎక్స్‌ప్రెస్ చేయడానికి గౌరవం అందరికి ఉంటుంది. ఆయన చెప్పిన దానికి 'విత్‌డ్రా' చేసుకోమని చెప్పండి. Sir, this incident can not be taken for granted. ఈ హౌజ్‌ని ప్రొటెక్ట్ చేయాల్సిన బాధ్యత స్పీకర్ గార్కి ఉంది. స్పీకర్ గారి గౌరవాన్ని ప్రొటెక్ట్ చేయాల్సిన బాధ్యత మా అందరిపైనా ఉంది. మీరు ఉదాశీనంగా ఉన్నా కూడా .. it is not proper. ఇది మంచిది కాదు.

ఉ.11.10

Let him withdraw and apologise and then continue. మాకు అభ్యంతరం లేదు.

MR. SPEAKER: Let us not get too much into technicalities. Chandrababu Naidu Garu, in the course of your speech, I presume that you have expressed regrets on your remarks. Do you want to add anything to it?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మాకు మీ మీద గౌరవం లేదు అన్న మాట వారు అంటున్నారు. ఎవరికి మీ మీద గౌరవం లేదు అధ్యక్షా ? మీ మీద గౌరవం లేకుండా మీ పర్మిషన్ లేకుండా మోషన్ మూవ్ చేసే పరిస్థితికి వారు వచ్చారంటే ఏం చెప్పాలి అధ్యక్షా ? సభా సంప్రదాయాలను అందరం పాటించాలి. మీరు చెప్పిన దానికి నేను కన్విన్స్ అయ్యాను. వాళ్లు కన్విన్స్ కావడం లేదు. ఇప్పుడు వారు చెప్పిన దానికి వారికి నేను రిగ్రెట్స్ చెప్పాల్సిన పరిస్థితిలో ఉన్నారు. ఈ విధంగా స్పీకరు గారు ఈ హౌస్‌లో ఏ విధంగా పని చేస్తారు? ముఖ్యమంత్రి గారు లే లే అంటూ ఉంటే అక్కడ వారు లేస్తున్నారు. ఇదేమిటో నాకేమీ అర్థం కావడం లేదు. ఏ విధంగా పని అవుతున్నదో దీనిని బట్టి కూడా మనకు అర్థమవుతున్నది. ముఖ్యమంత్రి గారు ఒకవైపు పార్షియల్‌గా కావాలని రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారు తప్ప నాకు ఇంకోటి కనపడటం లేదు. నేను ఒకటే చెబుతున్నాను. నేను చాలా హుందాగా ప్రవర్తిస్తున్నాను. వేరే విధంగా నాకు చేత కాదు. ముఖ్యమంత్రి మాదిరిగా దబాయించడం నాకు చేత కాదు, నా జీవితంలో అలా ఎప్పుడూ చేయలేదు. ఏదైతే ఈ ఓక్స్ వాగెన్ ఉందో ......

( ట్రెజరీ బెంచ్‌ల నుంచి అంతరాయం )

మీరు చెప్పమంటే చెబుతాను. నాకు అభ్యంతరం లేదు. ఛైర్ అంటే మాకు గౌరవం ఉందని చెప్పాను. నేను ఈ విషయం ముందుగానే చెప్పాను. నేను క్రానలాజికల్‌గా వచ్చిన విషయం చెప్పాను. నేను ఏదయితే మైకులో మాట్లాడుతున్నానో అప్పుడు మధ్యలో వారు వచ్చినప్పుడు నాకు బాధ కలిగింది . నాకు ఛైర్ అంటే ఎప్పుడూ గౌరవం ఉందని చాలా స్పష్టంగా చెప్పాను. అదే విధంగా నేను ఇలాంటివి ఉన్నప్పుడు చాలా హుందాగా విత్ డ్రా చేసుకున్నాను అని చెప్పాను. నాకు ఏమీ అభ్యంతరం లేదు. ఆ హుందాతనం అక్కడ రావాలి అన్న విషయం వారు గుర్తు పెట్టుకోవాలి. మేము ఎన్నోసార్లు ఈ హౌస్‌లో ఇలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవడం , వాకౌట్ చేయడం జరిగింది. మేము ప్రజా సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వాన్ని పట్టింపులకు పోవద్దని, సమాధానం చెప్పించాలనే ప్రయత్నాలు చేస్తున్నాము. అపోజిషన్ పార్టీల రైట్ అది. ఈ రోజు వోక్స్ వాగెన్‌లో వాళ్లు చేసిన అవినీతి వల్ల అది పూనే వెళ్లిపోయే పరిస్థితికి వచ్చింది. ఆ ఫ్యాక్టరీలో తప్పు చేశారని స్టోర్స్ వారిని డిస్మిస్ చేశారు. కానీ ఈ ప్రభుత్వం మంత్రిని ఇండస్ట్రీస్ నుంచి మార్కెటింగ్‌కు వేయడం జరిగింది. ప్రపంచం మొత్తంలో ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ పరువు పోయే పరిస్థితి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ అంటే ఇది ఒక అవినీతి ప్రభుత్వం అనే పరిస్థితి వచ్చింది. అందుచేత వారు ఫ్యాక్టరీని ఇండియాలో పెట్టాలనుకున్నప్పటికీ, దానిని ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టకుండా పునేలో పెట్టడం జరిగింది. అందుకు పూర్తి బాధ్యత ఈ ప్రభుత్వానిదే. ఈ నాడు ఈ ప్రభుత్వంలోని అవకతవకల వల్ల, అందుకు సంబంధం ఉన్న ఏ ఒక్కరిపైనా ప్రభుత్వం యాక్షన్ తీసుకోలేదు. దీనిని బట్టి చూస్తే, ముఖ్యమంత్రి గానీ, మంత్రి గానీ పూర్తి భాగస్వామ్యంతో ఇంత పెద్ద ఎత్తున ఇది జరిగిందని తెలుపుతూ, దీనిని మా పార్టీ వ్యతిరేకిస్తూ, అందుకు నిరశనగా వాకౌట్ చేస్తున్నాము.

( గౌ. తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులంతా సభనుంచి వాకౌట్ చేశారు.)

డా. జె. గీతా రెడ్డి : అధ్యక్షా, లీడర్ ఆఫ్‌ది అప్పోజిషన్ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ క్వశ్చన్ 9.30 గంటలకు ముందుగానే మొదలైంది అన్నారు. నేను రికార్డ్సు చెక్ చేయించాను. I want to go on record that actually the Volks Wagon question has started at 9.31 a.m. ఆ తర్వాత ఆయన ఏమన్నారంటే మేము డైరెక్టు వోక్స్ వ్యాగన్ తోనే కంట్రాక్ట్‌లో ఉన్నాము. వాళ్లకు రాస్తున్నాము అన్నారు. Sir, I need your attention. I would like to bring to your attention that Mr. Chandrababu Naidu has written letters directly to Mr. Schuster. Mr. Schuster is somebody, who is very well known to Chandrababu Naidu. మేము ఆయనకు రాశాము. నేను ఆయనకు అన్నీ చెప్పాను. Sir, he went on record. I would like to say that Mr. Chandrababu Naidu hosted dinners in the honour of Dr. Schuster and officially he went on record that he had extended courtesies and infact he treated him as Son-in-Law of the House. నేను ఆయనకు అన్ని సకల మర్యాదలు చేసి, గౌరవాలు చేసి, ఆయనను ఇంటి అల్లుడిగా చూశానని చెప్పి ఆయన అన్నారు. వాళ్లు మమ్మల్ని అనడం ఏమిటి? అలాగే he has also pointed out about Ashok Jain. Sir, Mr. Ashok Jain is the associate of Dr. Schuster and he was made as the Director to the A.P. Tourism Corporation. వీళ్లు మమ్మల్ని అంటున్నారు. అశోక్ జైన్‌తో ఏమి సంబంధం? మరి డైరెక్టర్ ఆఫ్ ఎపి టూరిజం చేస్తూ, ఆ రోజుల్లో చంద్ర బాబు నాయుడు ఛైర్మన్ ఆఫ్ ఎ.పి. టూరిజం . "Schuster" అసోసియేట్ అయినటువంటి అశోక్ జైన్‌ని ....... Director చేశారు. అంటే దానికి అర్థం ఏమిటి? ఎందుకు చేశారు? తర్వాత వాళ్లందరూ కూడా రూ. 50 లక్షలకు యాంబులెన్స్ కొంటామని అన్నారు. గౌ. సభ్యులు యనమల రామకృష్ణుడు గారు, విద్యాధర రావు గారు అందరూ కూడా హై పవర్

డెలిగేషన్ ఎందుకు వెళ్లారు సార్? మేము అది చేయలేదు కదా? ఇక్కడ ఖరీదు రూ. 5 లక్షలు ఉండే యాంబులెన్సు రూ. 50 లక్షలకు కొంటామని అక్కడ ఒప్పందం చేసుకు వచ్చారు. వారి లెటర్సు ఉన్నాయి. వారా సార్ ఇక్కడ ఈ ప్రభుత్వం అవినీతి అని మాట్లాడుతున్నది. మమ్మల్ని సిబిఐ ఎంక్వయిరీ కావాలని చెప్పి అడిగితే, దానికి ముఖ్యమంత్రి గారు సిబిఐ ఎంక్వయిరీకి ఆదేశించినపుడు, ఇక ఇక్కడ అవినీతి ఏమిటి? ఇప్పుడు ఇక్కడ గొంతు చించుకుని అన్నారు. అది చేస్తున్న వారు సిబిఐ ఎంక్వయిరీ అథారటీ ముందుకు వెళ్లి డందుకు చెప్పడం లేదు? నేను మిమ్మల్ని అడిగేదేమంటే ఇక్కడ వారు రాజకీయ దుమారం లేపాలన్న ఉద్దేశ్యంతో చెబుతున్నారు తప్ప, సిబిఐ ఎంక్వయిరీ పెట్టినప్పుడు అక్కడికి వెళ్లి ఎందుకు చెప్పడం లేదు. చంద్రబాబు నాయుడు లెటర్‌లో కూడా - " Dear Dr. Schuster, it was such a pleasure meeting with you and your team. My State is looking forward eagerly for the announcement of the Visakhapatnam location and I shall give you whatever incentives you want. I would like to spell out certain assurances given by us for your comfort." Sir, these are letters written by the Leader of Opposition to Mr. Schuster. The first letter was dated 30th September, 2003 and the other letter is written on 6th November, 2003. Again, he has written to Schuster saying that వోక్స్ వ్యాగన్ పూనాలో పెట్టడానికి , ఒక వేళ మహా రాష్ట్రలో ఏమైనా ఇన్సెంటివ్స్ ఉంటే దానికి బరాబర్‌గా మేము tax deferment కూడా ఇస్తామని చెప్పి అప్పుడు కూడా రాశారు. ఒకవేళ మా వద్ద అవినీతి ఉంటే ఈ లెటర్‌లో ... మళ్లీ మళ్లీ నేను చదువుతాను. వాళ్లు దానిని అర్థం ఇచేసుక్కోక పోతే అది మా తప్పు కాదు. గవర్నమెంటు తప్పు కాదు. We have contacted the same Schuster, who is the Head of Volks Wagon. Sir, my answers are upto the point and are very, very self-explanatory. Here, I would like to read this letter, where Mr. Burner Pitz Rider, who is the Chairman of Board of Management for Volks Wagon. He has written from Germany stating that Volks Wagon will assume the responsibility for the damage caused due to suspected illegal proceedings by Dr. Helmet Schuster. తప్పు వాళ్లది. వాళ్లు ఒప్పుకోకుండా మా తప్పు అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. ఇంకొకటి తేది. 21-8-2006 - The last letter that we got from Mr. Waters, who came after Mr. Schuster as Head of Volks Wagon India Project and Mr. Frank Elbey, who is the Special Envoy of the Board of Management, International Affairs. వాళ్లిద్దరూ కలసి ముఖ్యమంత్రి గారికి రాసిన లెటర్‌లో ఈ ఒక భాగాన్ని నేను చదివి వినిపిస్తాను.

It is very relevent. He says that we wish to express our gratitude for the constructive and friendly spirit that guided the negotiations between the Government of Andhra Pradesh and the representatives of Volks Wagon AG. We have appreciated the effort of the Government of Andhra Pradesh to provide a comprehensive and meaningful package of financial incentives to attract an investment of the Volks Wagon AG in the state. But the car industry world wide is now forced to thrive for utmost competitiveness. With regard to the decision to set up production facility in India, the Volks Wagon AG has been obliged to observe an additional specific criteria viz., the local presence of meaningful automotive suppliers and the geographic proximity to produce units of Volks Wagon AG, already existing in India." Sir, this paragraph clearly says that..
ఉ.11.20

మనవద్ద అలాంటి మీనింగ్‌ఫుల్ ఆటోమోటివ్ సప్లయర్స్ లేరు, జాగ్రఫిక్ ప్రాగ్జిమిటీ లేదు. కాబట్టి, మేము for all these reasons we are going back. After diligent and careful examination we regret to inform you that Volks Wagon AG has decided not to set up a production facility in Andhra Pradesh." Sir, based on this I would like to say that our Government has accorded sanction to set up automobile spares in Medak by M.L.R. Medak. This is

something, which they did not achieve during their nine years regime, but our Government under the Chief Ministership of Dr. Y.S. Rajasekhara Reddy has achieved this in less than three years period. ముఖ్యమంత్రిగారి చొరవవల్ల ఎమ్.ఎల్.ఆర్. మోటార్స్ ఇక్కడ ఆటోమోటివ్ ఫ్యాక్టరి పెట్టటంవలన తప్పనిసరిగా ఎన్నో కార్ ఫ్యాక్టరీస్ మనకు వస్తాయి. మిమ్మల్ని ఎన్నో మాటలు అన్నారు. I am feeling bad because the Leader of Opposition has said that you are shielding the Government. Here I would like to remind the House that the Hon'ble Chief Minister, Dr. Y.S. Rajasekhara Reddy was then Leader of Opposition and Mr. Chandrababu Naidu was sitting on this side. ఆ రోజుల్లో Speaker was a lady, మహిళా స్పీకర్ ఉండేది. మాటల ధోరణిలో అప్పుడు అపోజిషన్ లీడర్‌గా ఉన్న రాజశేఖరరెడ్డిగారు 'అమ్మ' అన్నారు. 'అమ్మ' అనటం తప్పా సర్? వీరు ఎంత రభస చేశారు సర్! ఆరోజు మేము మెంబర్‌గా లేము, కాని విన్నాము, చూశాము. 'అమ్మ' అన్నందుకు ఎంతో రభస చేశారు. 'అమ్మ' అనేది తెలుగు భాషలో అతి గౌరవప్రదమైన పదం. 'అమ్మ'ను మించిన పదం లేదు. వీరికి అమ్మ అనటం కూడా తప్పంటే, I would like to go on record, అటువంటివన్నీ సృష్టించినవారు ఈరోజు మమ్మల్ని తప్పపట్టి మిమ్మల్ని shielding the Government అని అనటం ఎంతో తప్పని గుర్తుచేస్తున్నాను. కిషన్‌రెడ్డిగారు చాలా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ అవినీతి, అవినీతి అని చెప్పారు. మరలా మరలా సభ్యులందరకూ చెబుతున్నాను, including the Leader of the Opposition, investigation is going on by the highest investingating agency in the country. అక్కడకు వారందరూ వెళ్లి ఫోర్స్ చేయవచ్చు కదా? అక్కడకు వెళ్లి మాట్లాడవచ్చు కదా? వారు చెప్పాల్సిన అవినీతిగురించి చెప్పేదేదో అక్కడకు వెళ్లి చెప్పుకోవచ్చు కదా? అన్నింటిని రాజకీయంచేస్తూ ఇక్కడెందుకు చెబుతున్నారు? అవినీతిగురించి మాట్లాడే హక్కు కిషన్‌రెడ్డిగారికి ఉందా? టి.వి.లో బ్రైబ్ తీసుకుంటూ పట్టుబడింది ఎవరు? ఎవరి అధ్యక్షులు? తెహల్కా ఏమిటి? ఒక్కసారి తెహల్కాగురించి గుర్తుచేసుకోవాలి. వీరా మాగురించి, అవినీతిగురించి మాట్లాడుతున్నారు? ఏ మంచి పనిచేసినా అవినీతిగురించి మాట్లాడుతున్నారు. ఈరోజు రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను చూసి వారు ఓర్వలేకపోతున్నారు. ఈరోజు ఐ.టి. రంగంలో, ఇండస్ట్రీస్ రంగంలో రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో మన రాష్ట్రప్రభుత్వం ముందుకువెళుతున్న విషయాన్ని వారు జీర్ణించుకోలేకనే ఇవన్నీ చేస్తున్నారని తెలియచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఈరోజు మొత్తం మీద జరిగిన విషయాలు కొంచెం బాధాకరంగా ఉన్నాయి. ప్రతిపక్ష నాయకులుగారు ఆఖరకు విత్‌డ్రా చేసుకుంటానని అనటానికి ఎంత సమయం తీసుకున్నారో, ఎన్నిసార్లు మాతో అడిగించుకున్నారో; చేస్తారా, లేదా, అపాలజి చెబుతారా, లేదా, రిగ్రెట్స్ చెబుతారా, లేదా అని పదేపదే అడిగించుకుని ఆఖరకు విత్‌డ్రా చేసుకుంటానని అన్నారు. అంత ప్రెస్టేజ్‌కు పోవలసిన అవసరం ఏముంది? Speaker's Chair is supposed to be respected by all of us. స్పీకర్‌గారి కుర్చీని మేము గౌరవించలేకపోతే మమ్మల్ని మేము గౌరవించుకోలేనట్టే లెఖ్క. ఏదైనా ఒక మాట పొరపాటున దొర్లినప్పుడు ఇది పొరపాటని అనటానికి ప్రజాస్వామ్యంలో ఇంత సమయం తీసుకోవలసిన అవసరం లేదు. అనవసరంగా గంటసేపు వేస్ట్ చేశారు.

ఎక్కడైనా, ఎప్పుడైనా ఇక్కడి కుర్చీగురించి పొరపాటున ఏ ఒక్కరైనా మాట్లాడితే 'I am sorry' అని చెబితే అది తప్పు కాదు. మన గౌరవం ఇనుమడిస్తుంది. In the course of the discussion, ఏ ఒక్క చోట అయినా పొరపాట్లు జరగటం అనేవి సాధారణంగా జరుగుతూనే ఉంటాయి. స్పీకర్‌గారు ఎప్పుడైనా పొరపాటుగా మాట్లాడితే స్పీకర్‌గారు అయినా రిగ్రెట్స్ చెప్పవచ్చు. రిగ్రెట్స్ చెప్పటంవల్ల గౌరవం ఇనుమడిస్తుంది తప్ప తగ్గదు. అనవసరం గంటసేపు సభా సమయం వేస్ట్ చేశారు.

ఈరోజు కూడా ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ వారేమైనా మాపైన ఆరోపణలుచేసినప్పుడు మేము ఎదురుదాడి చేస్తున్నామని అంటున్నారు. ఈ ఎదురుదాడి అనే పదానికి కొంచెం అర్ధం చెప్పవలసిన అవసరం ఉన్నది. ఆయన ఎదురుదాడి చేయవచ్చు. మేము దానిపై షీల్డ్ చేసుకోకూడదు, మేము దానిపై ప్రొటెక్ట్ చేసుకోకూడదు. ఆయన ఏదైనా దాడి చేసినప్పుడు మేము మాట మాట్లాడకుండా we have to take all his attacks and lying low without uttering a single word. అప్పుడు ఆయనకు సంతోషం. అప్పుడు ఎదురుదాడి చేసినట్లు కాదు. ఆయన ఏదైనా మాట్లాడితే మేము దానికి జవాబు చెబితే ఎదురుదాడి అవుతుంది. ఇది తప్పు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షంగా వారు మాట్లాడవచ్చు, అధికార పక్షంగా మేము మాట్లాడవచ్చు. అల్టిమేట్‌గా వారు చేసిన ఆరోపణల్లో ఏదైనా ఆబ్జక్టివిటి ఉంటే, ఆరోపణలకు సంబంధించిన ఏదైనా నిజమైన పరిస్థితి ఉందా, లేదా; మేము ఇచ్చిన జవాబు ప్రజల్లో విశ్వాసాన్ని, నమ్మకాన్ని కలిగించగలిగామా, లేదా అనేది అల్టిమేట్‌గా నిర్ణయించుకోవాల్సింది ప్రజలే. ఈరోజు ఎన్నెన్ని మాటలు అన్నారు! మామూలుగా ప్రొటెస్ట్ అంటే ప్రభుత్వం ఫలానా విషయంలో సరిగా చేయటంలేదు, వ్యవహరించటంలేదు కాబట్టి మేము ప్రొటెస్ట్ చేస్తున్నామని ఒక మాట చెప్పి బయటకు వెళితే మేము మరలా జవాబు చెప్పాల్సిన అవసరం కూడా లేదు. మీరు ఎన్నెన్ని మాటలు అన్నారు? గుడ్డిగా సంతకం పెట్టామంట, ముఖ్యమంత్రివరకు గుడ్డిగా సంతకం పెట్టామంట, వోక్స్‌వ్యాగన్ విశాఖపట్నంలో ఏ ప్రాంతంలో అయితే వస్తుందో ఆ ప్రాంతంలో మేమంతా భూములు కొన్నామంట, మేమందరం అవినీతిలో ఇరుక్కుపోయామంట, రూ.11 కోట్లు ఇచ్చేప్పుడు క్యాబినెట్‌లో చర్చ పెట్టలేదంట. దాదాపు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఈరోజు ఇక్కడ రెండుసార్లు అంటాడు. ఆరోజు మేజర్ ఇండస్ట్రీస్ మంత్రిగా ఉన్నటువంటి బొత్స సత్యనారాయణగారిని ఎలిగేషన్స్ వచ్చినప్పుడు, ఆ ఎలిగేషన్స్‌లో ప్రైమాఫేసి ఏమాత్రం నిర్ధారణకాని పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రజాస్వామ్యం అంటే సంపూర్ణంగా గౌరవం ఉన్నవారము కాబట్టి ప్రతిపక్షం అడిగినమేరకు సి.బి.ఐ. ఎంక్వైరీ వేయమని అడిగితే వెంటనే సి.బి.ఐ. ఎంక్వైరి వేశాము. ఎంక్వైరి వేసిన తరువాత అదే మంత్రి ఆధ్వర్యంలో ఆ పర్టిక్యులర్ డిపార్ట్‌మెంట్ ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఆ మంత్రిని తప్పించి మార్కెటింగ్‌శాఖకు పంపితే మేజర్ ఇండస్ట్రీస్‌కంటే మార్కెటింగ్ పెద్ద శాఖ, మేజర్ ఇండస్ట్రీస్‌నుండి మార్కెటింగ్‌కు పంపించటం ప్రమోషన్ అని అంటున్నారు. ఇక్కడ చాలమంది మంత్రులుగా పనిచేసినవారు ఉన్నారు, మంత్రులు ఉన్నారు, సీనియర్ శాసనసభ్యులు ఉన్నారు. మార్కెటింగ్ అనేది పెద్దశాఖా, మేజర్ ఇండస్ట్రీస్ పెద్దశాఖా? ఈరోజు ఇక్కడ ఈ సభలో రెండుసార్లు మార్కెటింగ్ పెద్దశాఖ, మేజర్ ఇండస్ట్రీస్ పెద్దశాఖా అని మమ్మల్నందరినీ తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారు. ఇది చాలా తప్పు. ఇంకొకటి అన్నారు. సి.బి.ఐ. ఎంక్వైరి వేశామంటే సి.బి.ఐ. క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కాదు, కాంగ్రెస్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అన్నారు. ఎంత అన్‌ఛారిటబుల్ రిమార్క్స్ పాస్ చేశారు! సి.బి.ఐ. ఎంక్వైరి వేయమని ఆయన అడిగిన వెనువెంటనే మేము సి.బి.ఐ. ఎంక్వైరి వేశాము. ఒక ప్రధాన ప్రతిపక్ష నేతగా ఆయన అడిగిన మేరకు సి.బి.ఐ. ఎంక్వైరి వేశాము. ప్రతిపక్ష నాయకులు అడిగిన వెనువెంటనే మేము సి.బి.ఐ. ఎంక్వైరి వేశాము.

ఉ.11.30

అధ్యక్షా, ఆయన దాదాపు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ రోజులలో ప్రతిపక్షంగా మేం అడిగిన చాలా సందర్భాలలో ఒక్కసారైనా సిబిఐ ఎంక్వయిరీ కాని వేశారా అని అడుగుతున్నాను. అయన అడిగిన ప్రతి సారి మేం జుడీషియల్ ఎంక్వయిరీ వేశాం..... సిబిఐ ఎంక్వయిరీ వేశాం..... కాని ఆయన ఒక్కసారైనా జుడీషయల్ ఎంక్వయిరీ కాని, సిబిఐ ఎంక్వయిరీ కాని ఆయన ప్రభుత్వం పైన వేసుకోవటానికి ఒప్పుకున్నారా? సిబిఐ గురించి అంత న్యూనతగా మాట్లాడుతున్నారు. ఈ భారత దేశంలో

అత్యంత ఉన్నతమైన న్యాయస్థానం సుప్రీం కోర్టు . The Supreme Court very clearly expressed the opinion that the CBI is an independent Investigating Agency. The highest authority in judiciary is the Supreme Court. The Supreme Court categorically states that the CBI is the independent Investigating Agency. అలాంటి సిబిఐ గురించి న్యూనతపరచే విధంగా ఇది కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అనటం చాలా బాధాకరమైన విషయం. ఒక కాన్స్టిట్యూషనల్ అథారిటీని కేవలం బ్లాక్‌మెయిల్ చేస్తూ మాట్లాడే కార్యక్రమం తప్ప మరొకటి కాదు. He is straight away casing aspersions. The allegation that CBI means 'Congress Bureau of Investigation' amounts to contempt of Supreme Court. చాలా తప్పు జరుగుతోంది అధ్యక్షా ఇక్కడ..... నేనల్లా ఒక్కటే మనవిచేయదలచుకున్నాను. వారడిగిన ప్రకారమే సిబిఐ ఎంక్వయిరీ వేశాం. ఒకవైపేమో ఈ షూస్టర్ అనే వ్యక్తి మేం తీసుకొచ్చిన వ్యక్తి కాదు. ఓక్స్ వ్యాగన్ వారు వారి ఏజెంట్‌గా ఇండియాకి పంపించిన వ్యక్తి. ఇండియాలో వారి కంట్రీ హెడ్‌గా షూస్టర్‌ను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంటర్‌టెయిన్ చేయటం కాని, డిన్నర్‌లు ఇవ్వటం కాని చేయలేదు. ఆ రోజు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన ఈ షూస్టర్‌కి డిన్నర్ ఇచ్చిన విషయాన్ని నేను ఇక్కడ ప్రత్యేకంగా చెప్పదలచుకోలేదు. ఆనాటి చీఫ్ మినిస్టర్ చంద్రబాబు నాయుడు గారు ఆయనను ఇంటి అల్లుడులా చూసుకున్నట్లుగా అయనంతకు ఆయనే చెప్పారు. అలగ్‌రాజా అనే వ్యక్తి నాకు తెలియదని అన్నట్లున్నారు. ఆయనను టూరిజం కార్పోరేషన్‌కు ఒక మెంబర్‌గా నామినేట్ చేసిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిది. అధ్యక్షా, Volks Wagon, Germany themselves have categorically stated with respect to the payment of Vasista Vahan arranged by State of Andhra Pradesh, Volks Wagon will assume responsibility for the damage caused by the suspected illegal activity of Dr. Helmet Suster. అధ్యక్షా, వారే చాలా క్లియర్‌గా అంటారు. According to the present finding, the former Indian Director, Dr. Helmet Suster entered into India without authority and furthermore misled the State of Andhra Pradesh. అంత కేటగేరికల్‌గా, అంత క్లియర్‌గా వారికి సంబంధించిన డైరెక్టర్ ..... వోక్స్‌వ్యాగన్ కంపెనీకి సంబంధించిన డైరెక్టర్ ..... ఐ యాం సారీ ...... అలగ్‌రాజాను డైరెక్టర్ టూరిజంగా వేశారని అన్నాను .... అలగ్‌రాజా కాదు. అశోక్ జైన్ ...... ఐ యాం సారీ ..... ఐ కరెక్ట్ మై మిస్టేక్ ..... అధ్యక్షా, వోక్స్‌వ్యాగన్ కంపెనీకి సంబంధించిన డైరెక్టర్. He has misled the State of Andhra Pradesh. He has entered without authority. ఆయన చేసిన తప్పులకు మా కంపెనీగా మేం రెస్పాన్సిబుల్ అవుతాము. మా కంపెనీకి మీ ప్రభుత్వం ఇచ్చిన రు. 11 కోట్లు మళ్లీ చెక్ ద్వారా తీసుకొచ్చి మా కు ఇవ్వటానికి వాళ్లు సిద్ధపడితే మేం అన్నాము .... ఒక వస్తువు దొంగతనం అయినప్పుడు ఆ దొంగతనానికో లేక మిసప్రాప్రియేషన్‌కో కారణం మా కంపెనీకి సంబంధించిన ఇండియన్ డైరెక్టర్ అని ఆ కంపెనీ హెడ్ ఆడబ్బు వాళ్లకు రికవరీ కాకపోయినా వారి దగ్గర నుంచి ఆడబ్బును మళ్లీ మనకు పంపించారు. కాని అప్పటికే మేం సిబిఐ ఎంక్వయిరీకి ఆర్డర్ చేశాం కాబట్టి ఆ డబ్బును మేం యాక్సెప్ట్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికైతే నష్టం లేకుండా పోతుంది కాని మొత్తం వ్యవహారం బయటకి రాదు. నిజం పూర్తిగా బయటకి రాకుండా పోవటానికి ఇది ఆస్కారం ఇస్తుందేమోనని మేం ఆ డబ్బు కూడా తీసుకోకుండా, మొత్తం వోక్స్‌వ్యాగన్ వ్యవహారాన్ని సిబిఐ ఎంక్వయిరీ చేయమని కోరాం కాబట్టి లేట్ అయినా సిబిఐ ఎంక్వయిరీ అయిన తరువాతనే ఆ డబ్బు రావటం కరెక్ట్ అనుకున్నాం కాబట్టి ఆ విధంగానే కార్యక్రమాన్ని అమలుపరచాలనుకున్నాం. నేను ఒకటే అడుగుతున్నాను. ఇన్ని రకాలుగా నోటికి వచ్చినట్లు అలిగేషన్స్ అన్నీ చేశారు. ఇవ్వాళ సిబిఐ ఎంక్వయిరీ జరుగుతోంది. ఆ సిబిఐ ముందు వారి దగ్గరున్న అవినీతి ఆరోపణలు అన్నీ ఫలానా ఫలానా వారి మీద చేసిన అవినీతి ఆరోపణలు ఒక్కటి కాకపోతే ఒక్కటైనా రుజువు చేయటానికి ప్రయత్నం చేశారా? ఇది బట్ట కాల్చి ముఖం మీద వేయటం తప్ప మరొకటి కాదు. ఇది బురద చల్లటం తప్ప మరొకటి కానే కాదు. అయినప్పటికీ ఏది వస్తే అది ఎప్పుడు పడితే అప్పుడుఏవిధంగానైనా

అవినీతి ఆరోపణలు చేయటం, వెళ్లటం తప్ప మరొకటి కాదు. ఇవాళ ఎంక్వైరీ ఆర్డర్ చేశాం. ఏ ఒక్క తప్పు ఏ ఒక్కరు చేసినా why don't you try to prove it. అయినప్పటికీ ఏ ఒక్క ఆరోపణ కూడా మీరు రుజువు చేయడానికి ప్రయత్నం చేయలేదు. ఓఈ సిబిఐ కంటె పెద్ద ఇన్వెస్టిగేటింగ్ ఏజన్సీ ఏదైనా ఉందేమో చెప్పమనండి, దాన్ని కూడా వేయడానికి మేము సిద్ధంగా వున్నాం . కేవలం పొలిటికల్ మైలేజీ తీసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరొకటి కానే కాదు.ఇంతకంటే మేం ఏమి చేయాలో చెప్పండి అధ్యక్షా? వారు అధికారంలో ఉన్నప్పుడు ఎటువంటి ఎంక్వయిరీ వేయలేదు. ఏ ఒక్క ఎంక్వంకూడా వేయటానికి సిద్ధపడకపోగా మేం వాళ్లు అడిగిన వెంటనే ఎంక్వైరీ వేస్తే అదేదో తప్పు చేసినట్లు మాట్లాడుతున్నారు. ఒకవైపు సిబిఐ ఎంక్వైరీ చేస్తోంది, మరొక వైపు లోకాయుక్త ఇన్వెస్టిగేషన్ చేస్తోంది. ఇవాళైనా సరే ఈ భారత దేశానికి సంబంధించినవేకాకుండా ప్రపంచంలో ఎక్కడైనా ఇంతకంటే పెద్ద ఇన్వెస్టిగేటింగ్ ఏజన్సీలు ఏవైనా ఉంటే వాటితో ఇన్వెస్టిగేషన్ చేయించమని చెప్పినా మేము చేయించడానికి సిద్ధంగా ఉన్నాం . ఇది ఒకటేకాదు గతంలో కూడా పరిటాల రవి హత్య కేసుతో మా కేబినెట్ మంత్రి దివాకర్ రెడ్డిగారికి, మా కుమారుడుకి సంబంధం ఉందంటే, కాకాన్స్పిరసీ ఉందని చెబితే దానికి సంబంధించి లోకల్ పోలీసులతో ఎంక్వైరీ చేయకూడదని, సిబిఐ ఎంక్వైరీ చేయించాలని కోరితే అడిగిన కొన్ని గంటల్లోనే సిబిఐ ఎంక్వైరీ వేయించిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఏ ఒక్క అంశంపైనైనా వారి కాలంలో అలిగేషన్ చేస్తే ఏ ఒక్క కేసులోనైనా ఈవిధంగా వాళ్లు సిబిఐ ఎంక్వైరీ వేయించారా అని అడుగుతున్నాను. ఈవిధంగా ఒక ముఖ్యమంత్రి తన కొడుకుపైన సిబిఐ ఎంక్వైరీ వేయించిన ఘటన భారతదేశంలో ఎక్కడైనా ఉందా అని అడుగుతున్నాను.

(అధికార పక్షం వైపు నుంచి హర్షధ్వానాలు )

ఎప్పుడు వెనక్కి పోయాం అధ్యక్షా? సిబిఐ ఎంక్వైరీ అయినా రుజువు చేయలేకపోయారే. ఇప్పుడు కూడా అవుటర్ రింగు రోడ్డు పనులు జరుగుతున్నప్పుడు వారు అడిగినప్పుడెల్లా వెంటనే ఎం క్వయిరీలు వేశాం కదా . ఎన్ని ఎంక్వయిరీలు వేశామో కూడా గుర్తు ఉండటంలా ..... ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఎన్నెన్నో రకాలుగా మాట్లాడారు. మేము ప్రాజెక్టులు కడితే వారి ఉనికికే ప్రమాదమని వారి అనుమానం .

ఉ.11.40

ముందేమో డబ్బులెక్కడివన్నారు, నీళ్లెక్కడివన్నారు. అవినీతి అన్నారు . అవినీతంటూ హైకోర్టుకు వెళ్లారు, సుప్రీంకోర్టుకెళ్లారు. సుప్రీంకోర్టుకు వ్యాజ్యానికి పోయిన పెద్ద మనిషిని పట్టుకుని, ఇది పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్‌లా లేదు, ప్రైవేటు ఇంట్రెస్ట్ లిటిగేషన్‌లా వుంది, రాష్ట్ర ప్రభుత్వం చాలా కష్టపడి ప్రాజెక్టులు కడుతుంటే, దీన్ని అడ్డుకునే ప్రయత్నం మంచిది కాదని సుప్రీంకోర్టు అక్షింతలు వేసిన తర్వాత వదలేశారు. మళ్లీ అవినీతి అవినీతంటే, 41 ప్రాజెక్టుల దగ్గర, 41 ఆదివారాలు మీడియా ముందు, కెమెరాల ముందు, పత్రికల ముందు, అన్ని ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన ప్రతినిధులను పిలిపించి అక్కడ ఏవిధమైన అవినీతి వున్నా రుజువు చేయమని ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించినట్లుగా మొత్తం భారతదేశంలో మరొక్క రాష్ట్రంలో ఎక్కడైనా జరిగిందేమో చెప్పమని అడుగుతున్నాను. ఇంకేమి చెయ్యమంటారు అధ్యక్షా !

అవినీతి ఆరోపణలు మామీద వచ్చిన ప్రతిసారీ ఇన్వెస్టిగేషన్ చేయమంటున్నాం . చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టరేట్‌లో కమిషనర్‌గా ఆంజనేయులురెడ్డి గారున్నారు. ఆరోజు ఐఎంఎఫ్ కొనుగోలులో రూ. 200 కోట్లకు పైగా అవినీతి జరిగిందని ఆయన ఫైండింగ్ ఇస్తే, దాని మీద ఒక సిబిఐ ఎంక్వైరీ వేయండి, జుడీషియల్ ఎంక్వైరీ వేయమని అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా రెండు రోజులు, మూడు రోజులు చాలా గట్టిగా మేము డిమాండ్ చేసినా ఆయన వేసిన

పాపాన పోయాడా? వేయకపోగా మరొకరెవరో కోర్టుకెళ్లి, కోర్టులో ఇన్వెస్టిగేషన్ చేయించుకునే ప్రయత్నం చేస్తే, ఈయనగారు హైకోర్టు చుట్టూ, సుప్రీంకోర్టు చుట్టూ తిరిగి స్టే లు తీసుకొచ్చి, ఆ ఇన్వెస్టిగేషన్ కాకుండా ఉండే ప్రయత్నం చేసిన విషయం నిజం అవునా కాదా?

ఏలేరు స్కాం విషయంలో ఆరోజు ప్రతిపక్ష నాయకులుగా ఉన్న పి. జనార్ధన్‌రెడ్డిగారు హైకోర్టు చుట్టూ, సుప్రీంకోర్టు చుట్టూ ఎంతగానో తిరిగి దీన్ని ఎంక్వైరీ చేయించే ప్రయత్నం చేసినా, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ఈ ఏలేరు స్కాంను బయటకు తీసుకరావడానికి ప్రయత్నం చేసినా, కోర్టుల చుట్టూ తిరిగి, ఏదో ఒక విధంగా టెక్నికల్ పాయింట్ ద్వారా దాన్ని ఆపించిన ఘనత ఎవరిది? ఆయనేమో మామీద అలిగేషన్స్ చేయవచ్చు, మేము దానికి జవాబు చెప్పి పూర్తిగా పారదర్శకంగా ఉంటున్నాం . మీరు అధికారంలో ఉన్నపుడు మీ మీద వచ్చిన ఏ ఒక్క అలిగేషన్ మీదైనా ఎంక్వైరీ చేయించడానికి మీరు సిద్ధపడలేదని మేమంటే అది ఎదురు దాడి అంటారు. ఆయన మామీద దాడి చేయవచ్చు, కానీ మేము దానికి జవాబు చెప్పకూడదట . ఇది చాలా తప్పు . ఒక రాష్ట్రంలో గడచిన మూడు సంవత్సరాలుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేతగా ఉంటూ, అంతకు ముందు దాదాపుగా తొమ్మిది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి ఈవిధంగా ప్రవర్తించడం ఏమాత్రం బాగాలేదు. సభ్య సమాజం చూస్తోంది, ఈరోజు ఆయన స్పీకర్‌గారిని ఉద్దేశించి మాట్లాడిన మాట పూర్తిగా క్షంతవ్యం కాని నేరం . అటువంటి తప్పుడు పని చేసి కూడా దాన్ని విత్‌డ్రా చేసుకోండి, అపాలజీ చెప్పండి, రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేయండంటే, రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేయడానికి ఆఖరి నిముషం వరకు ఆయన ముందుకు రాలేదు . గంటసేపు సభా సమయాన్ని వృధా చేసి, ఆఖరికి ఆయన రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేస్తారా లేకపోతే సభాపతి గౌరవం, స్పీకర్ ఛైర్ గౌరవాన్ని కాపాడే బాధ్యత సభలో ఉన్న వారందరికీ వుంది కాబట్టి , ఆయన ఆవిధంగా ఎక్స్‌ప్రెస్ చేయకపోతే మేము సబ్‌స్టాన్సివ్ మోషన్ తీసుకొచ్చి ఆయన మీద చర్య తీసుకోవలసి వస్తుందని అంటే అప్పటికి ఆఖరి నిముషంలో విత్‌డ్రా చేసుకునే కార్యక్రమం చేశారు . ఇది అందరూ చూస్తున్నారు, రాష్ట్రమంతా కూడా చూస్తోంది. ఇది ఏమాత్రం మంచి పని కాదు. ఇప్పటికైనా మంచి పద్ధతులు నేర్చుకుంటే మంచిది. ఇన్ని సంవత్సరాల తర్వాతైనా కూడా ప్రతిపక్షంలో ఏవిధంగా ఉండాలో నేర్చుకుంటే ఆయనకే మంచిది, ప్రతిపక్షానికి కూడా మంచిది.

MR. SPEAKER : Rest of the Questions are deemed to have been answered (అనుబంధము -1)except the Questions postponed at the request of the Members concerned. Both the Short Notice Questions viz., SNQ.Nos. 7521-V and 7521-N are also postponed. Now, we will have tea break for ten minutes.

(The House then adjourned at 11.44 a.m. for tea break for ten minutes. )

************

**THE HOUSE REASSEMBLED AT 11.58 A.M. WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR**

MR.SPEAKER: Both the issues posted under Rule 74, Calling Attention, will be taken-up at a latter date. Now Zero Hour.

## జీరో అవర్

శ్రీ పి. కేశవ్ః అధ్యక్షా, ఈ రోజు పత్రికలలో ఒక అంశం వచ్చింది. ప్రభుత్వానికి చెందిన రు.1000కోట్ల భూమిని ప్రయివేటు వ్యక్తులు యధేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు.

మ. 12.00

సరే, పత్రిక ఎవరిదనేది పక్కన పెట్టి, అందులో వాస్తవాలు ఏమున్నాయో సభలో మాట్లాడొద్దు అనే పరిస్థితి కల్పించొద్దని మిత్రులని కోరుతున్నాను. వెయ్యి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు రిజిస్ట్రేషన్స్ చేస్తూ అమ్ముకుంటున్నారు. అక్కడ ఆరు వందల ఎకరాల భూమి ఉంటే ఇప్పటికే నాలుగు వందల ఎకరాల పైచిలుకు భూమిని అమ్మేశారు. ఇంకా రెండు వందల ఎకరాలు మాత్రమే ఉంది. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం నాదర్‌గుల్ గ్రామంలో 12 వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఈ ప్రభుత్వ ప్రోత్సాహంతో, అధికార యంత్రాంగ ప్రోత్సాహంతో అమ్ముతున్నారు. రాజా శివరాజ్ బహదూర్‌కి చెందిన పన్నెండు వందల ఎకరాల జాగీర్ భూమిని జాగీర్ రద్దు అనంతరం ప్రభుత్వానికి స్వాధీనం చేయబడింది. అది ప్రభుత్వ రికార్డ్స్‌లో కూడా ఉంది. యాభై సంవత్సరాల తరువాత శివరాజ్ బహదూర్ వారసులమంటూ కొందరు వ్యక్తులు వచ్చి దానిని అమ్మకం చెయ్యడం, కొంతమంది కొనుగోలు చెయ్యడం జరిగింది. రిజిస్ట్రేషన్ ప్రొహిబిషన్ ఉన్నా రిజిస్ట్రేషన్ చెయ్యడం చూస్తే ఈరోజు ఎంత నిర్లిప్తంగా ప్రభుత్వ యంత్రాంగం ఉందో అర్థం అవుతుంది. మరోవైపు ప్రభుత్వానికి, ప్రైవేట్ వ్యక్తులకీ మధ్య వివాదాం ఉంది. రెండు వందల ఎకరాలకు సంబంధించి కోర్టులో ఈ డిస్‌ప్యూట్ ఉంది. ఆ భూమిని కూడా రిజిస్ట్రేషన్ చెయ్యడం జరిగింది. కాపాడవలసిన రెవెన్యూ యంత్రాంగం వాళ్లే దీనికి ప్రోత్సాహం ఇచ్చే పరిస్థితులలో ఉన్నారు. రాష్ట్రంలో ఈరోజు ఎందుకు ఇది జరుగుతుందని చూస్తే ఇందులో పాత్రదారులు, సూత్రదారులు ప్రధానంగా పాలకపక్షానికి చెందిన వ్యక్తులున్నారని అర్థమవుతుంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని తెరచాటు నుండి నడిపిస్తున్న వ్యక్తి ఒకరైతే కాంగ్రెస్ నేత నూకాలపు సూర్యప్రకాశ్ అనే వ్యక్తి ప్రధాన పాత్రదారి అనేటువంటిది ప్రధానంగా పత్రికలలో వచ్చింది. భూమి కోసం పోరాటాలు జరిగిన రాష్ట్రం ఇది. భూమిని కాపాడడంకోసం ఈరోజు పోరాటాలు చెయ్యవలసి వస్తుంది. జనార్థన రెడ్డి గారు ఏమేమి పోరాటాలు చేసారో చెప్పమంటున్నారు. మొన్న దెందులూరులో, నిన్న కడపలో , ఈరోజు కీసరలో అయాయి. రేపొద్దున నాదర్‌గుల్ లో చెయ్యబోతున్నాము. భూమిని కాపాడటంకోసం పోరాటాలు చేస్తున్నాము. ఎట్టి పరిస్థితులలో కూడా 12 వందల ఎకరాలను కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ముందుకు వచ్చి దీనిని కాపాడడానికి ఏమి చర్యలు తీసుకుందో చెప్పాలి. దీని మీద ప్రభుత్వాన్ని స్టేట్‌మెంట్ ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే, జీరో అవర్‌ను అడ్డం పెట్టుకొని సభలో లేని వాళ్ల పేర్లు ఇక్కడ చెబుతున్నారు. సభలో లేని వారి గురించి చెప్పడం, అలిగేషన్స్ చెయ్యడం కరెక్ట్ కాదు. ఏ భూమిని అన్యాక్రాంతం చెయ్యడం కరెక్ట్ కాదు. వెంటనే చర్య తీసుకుంటాము. చర్య తీసుకోడానికి రెడీగా ఉన్నాము. ఏదో 306999 ఫోన్ నెంబర్ ఇచ్చి, అర్థరాత్రి అయినా ఫోన్ చెయ్యమని అన్నారు. అసెంబ్లీ నుండి పొలిటికల్ మైలేజ్ తీసుకోకుండా నియంత్రించాలని మేము కోరుతున్నాము. ఏదిఏమైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది.

(INTERRUPTIONS FROM SRI P. KESHAV)

MR. SPEAKER: If you want a Statement, you will give me a notice.

(INTERRUPTIONS FROM SRI P. KESHAV)

Now, leave it there. It is Zero Hour. You can give me a notice. You cannot expect anything more on this. You give me a notice. We cannot compel it.

(INTERRUPTIONS FROM SRI P. KESHAV)

It is already 12.00 PM. మీరు మెన్షన్ చేశారు. The Minister has made a note of it.

No, this is not a procedure. If you want a Statement, you give me a notice. That is enough. జీరో అవర్‌లో స్టేట్‌మెంట్ ఇవ్వడానికి వీలు లేదు.

(INTERRUPTIONS FROM SRI P. KESHAV)

Let the other Members also get their chance. Please give me a notice. నోటీస్ ఇవ్వమని చెబుతున్నాను. You will definitely be given.

మ. 12.10

శ్రీమతి యం. పద్మాదేవేందర్ రెడ్డి (రామాయంపేట): అధ్యక్షా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గురించి 144 పోస్టులకు ప్రభుత్వం డిసెంబర్‌లో నోటిఫికేషన్ ఇష్యూ అయ్యింది. ఈ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ నియామకాలలో వయోపరిమితిని నాలుగు సంవత్సరాలు మాత్రమే సడలించారు. దీని వల్ల ఇబ్బంది వస్తుంది. కొత్త నోటిఫికేషన్ మొన్న ఫిబ్రవరి నెలలో ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం నాలుగు సంవత్సరాల సడలిస్తున్నారు. విద్యార్థినీవిద్యార్థులు 25 సంవత్సరాలు వచ్చేవరకూ లా కోర్సు చదువుతూనే ఉంటారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల గురించి పది ఏళ్ల నుండి నోటిఫికేషన్ వెలువడలేదు. కాబట్టి వాళ్లకు ఎగ్జెంప్షన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. వీళ్ల వయోపరిమితిని నాలుగు సంవత్సరాలకు సడలించారు. మానవతా దృష్టితో ఈ ప్రభుత్వం దానిని ఎనిమిది సంవత్సరాలకు సడలించి తెలంగాణా యువకులకు ఎక్కువ అవకాశం వచ్చే విధంగా ఫెయిర్ షేర్‌ను పాటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్స్ వాళ్లు ఎనిమిది సంవత్సరాలకు పొడిగించవచ్చని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. కాబట్టి వయోపరిమితిని ఎనిమిది సంవత్సరాలకు సడలిస్తే చాలా మంది యువకులు నియామకం అయ్యే అవకాశం ఉంటుంది. పది సంవత్సరాల నుండి నోటిఫికేషన్ వెలువడలేదు. అది ప్రభుత్వ పొరపాటు కాబట్టి వాళ్లందరినీ ఉద్యోగాలకు అర్హులుగా ప్రకటించడం కోసం వయోపరిమితిని ఎనిమిది సంవత్సరాలకు సడలించి, వాళ్లకు అవకాశం ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి చెప్పి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పది ఐ.టి.డి.ఎలలో గిరిజన సమస్యల పరిష్కారానికి ధర్నా, ముట్టడి కార్యక్రమాలు జరుగుతున్నాయి. గిరిజనులు సమాజంలో ఉన్న అన్ని వర్గాల కంటే వెనుకబడి ఉండడమే కాకుండా ఆధునిక సమాజానికి దూరంగా విసిరినట్లు కొండల్లో, గుట్టలలో నివసిస్తున్నారు. ప్రభుత్వ పరంగా అందవలసిన సంక్షేమ పథకాలు అందడం లేదు. చెట్టు చాటున, పుట్ట చాటున, క్రూరమృగాల బారి నుండి గిరిజనులు సేకరిస్తున్న చింతపండుకు ఆరు రూపాయలు ఇస్తున్నారు. గత సంవత్సరం పన్నెండు రూపాయలు ఇచ్చారు. ఈ సంవత్సరం పదిహేను రూపాయలు ఇవ్వాలని గిరిజనులంతా ధర్నా చేస్తున్నారు. చింతపండును జి.సి.సి ద్వారా కొనుగోలు చెయ్యాలని ఆందోళన చేస్తున్నారు. 1980నుండి 753 గిరిజన గ్రామాలు ఉన్నాయి. అవి నాన్ షెడ్యూల్డ్ ఏరియాలుగా ఉన్నాయి. దీని గురించి ఆనాడు కేంద్రప్రభుత్వానికి మన రాష్ట్రప్రభుత్వం చెప్పింది. కేంద్ర ప్రభుత్వం నుండి ఆమోదం రాలేదు. మనతోపాటు 1980లో హర్యానా, బీహార్ లాంటి రాష్ట్రాలు పంపించినటువంటి వాటిపై స్పందించింది ఇప్పుడు అవి షెడ్యూల్డ్ ఏరియాలుగా కొనసాగుతున్నాయి, గిరిజన సంక్షేమ పథకాలు, ఇతర పథకాలు అమలుజరుగుతున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం వెంటపడకపోవడం వల్ల ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 753 గ్రామాలు షెడ్యూల్డ్ జాబితాలో చేరలేదు. వెంటనే షెడ్యూల్డ్ జాబితాలో చేర్చి, వాళ్లందరికీ అన్ని రకాల సంక్షేమ పథకాలు ఇవ్వాలని నేను కోరుతున్నాను. టి.ఎస్.పి ఫండ్స్ విషయంలో రాష్ట్ర జనాభా ప్రకారం 6.6 శాతం జనాభాతో ఉన్న మా గిరిజనులకు 1980 నుండి 2007 వరకూ చూస్తే ఆరు వేల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమానికి ఉండవలసిన అవసరం ఉంది. అట్లాగే గిరిజన భూముల రక్షణకు గిర్గ్లాని టి.వి.ఎస్. మూర్తి గారు ఏజెన్సీ అంతా తిరిగి గిరిజనుల భూముల, గిరిజనులకు దక్కాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. వాటి పై శాసనసభలో చర్చించి, అన్యాక్రాంతమైన గిరిజనుల భూములు గరిజనులకు దక్కించాలని కోరుతున్నాను. అరవై లక్షల జనాభా అనుభవిస్తున్న బాధలు సార్. మా గిరిజనుల బాధలను, స్థితిగతులను చర్చించడానికి అవకాశం ఇవ్వాలి. ప్రత్యేకంగా చింతపండుకు కేజికి పదిహేను రూపాయలు ఇవ్వాలి, 753 గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ ఏరియాలో చేర్చాలి. అలాగే టి.ఎస్.ఫి ఫండ్స్ వేరే వాటికి డైవర్ట్ అయ్యాయి, అవి మాకు వచ్చే విధంగా చూడాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. ఇది సందర్భం కాదు కాని, చింతపండు మీద రేపు మీటింగ్ పెట్టాను, తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. మిగతా విషయాలపై కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని చెబుతున్నాను.

(సి.పి.ఐ. (ఎం) పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: Minister has made a note of it. నర్సింహయ్య గారు మీకు తెలుసు. జీరో అవర్‌లో ......

(సి.పి.ఐ. (ఎం) పార్టీ సభ్యులచే అంతరాయం)

I called Ravindra Kumar garu. నర్సింహయ్య గారు! It is Zero Hour. మీకన్నీ తెలిసి కూడా మీరు చెబుతుంటే ఎట్లా? రాజయ్య గారు మెన్షన్ చేశారు, Minister has made a note. చింతపండు పైన వారి దగ్గర సమాచారం ప్రకారం, రేపు మీటింగ్ పెడతామని చెప్పారు. మిగతా ఇష్యూస్ పైన he will reply to the Hon'ble Member.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, ఇది పాఠశాల విద్యాశాఖ మంత్రి గారికి సంబంధించినది. ఆంధ్ర రాష్ట్రం మొత్తంలో పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీవిద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజనానికి సంబంధించిన విషయం. మధ్యాహ్న భోజన పనివారలకు సంబంధించి విషయం కూడా. మధ్యాహ్న భోజనం క్రింద యాభై మంది విద్యార్థులు కలిగిన పాఠశాలలో రోజుకు ఒక విద్యార్థికి రెండు రూపాయల యాభై పైసలు, యాభై నుండి వంద మంది ఉన్న విద్యార్థినీవిద్యార్థులకు రోజుకు రెండు రూపాయలు ఇరవై అయిదు పైసలు, వంద మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులకు రోజుకు రెండు రూపాయల చొప్పున మధ్యాహ్న భోజనం వండి పెట్టేవారికి, పప్పు, చింతపండు, మంచినూనె ఇతరత్రా వస్తువులు కొనుగోలు చేసే నిమిత్తం ఇస్తున్నారు. మధ్యాహ్న భోజనాన్ని మంచి పోషక పదార్థలతో వండి పెట్టడానికి ఒక విద్యార్థికి రోజుకు రెండు రూపాయల చొప్పున కేటాయిస్తున్నారు. ఈ మధ్యకాలంలో వారానికి రెండు సార్లు కోడిగ్రుడ్లు ఇవ్వాలని జి.ఓ కూడా ఇష్యూ చేశారు. ఒక విద్యార్థికి రెండు రుపాయలలో వారానికి రెండు సార్లు కోడిగ్రుడ్లు మరియు ఈ వస్తువులు కొనుగోలుకు ఇబ్బంది అవుతుందని మొన్న పదవ తేదీన మధ్యాహ్న భోజన పనివారల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రసదస్సు ఏర్పాటు చేశారు. వీళ్లకు సంబంధించిన ఆర్థిక పరమైన ఇబ్బంది ఉంది. అందులోకి మహిళలు విద్యార్థులకు వండిపడుతున్నారు కాబట్టి ఒక విద్యార్థికి కనీసం మూడు రూపాయలు ఇవ్వాలని గతంలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాము, మొన్న సదస్సులో కూడా చెప్పాము. అదే విధంగా వీళ్లకు వంట పాత్రలు లేవు, వంట పాత్రలు వీళ్ల స్వంతంగా కొనుక్కొని తెస్తున్నారు. ప్రభుత్వమే ఈ వంట పాత్రలు సప్లై చెయ్యాలని కోరుతున్నాను. వంట పాత్రలను భద్రపరచడానికి గదులు లేవు. గ్రామంలో జరిగిన ప్రతి విషయంలో కూడా సర్పంచులు మొదలుకొని ప్రజాప్రతినిధులు వీరి మీద పెత్తనం చెలాయిస్తున్నారు. వీరికి ఉదోగభద్రత లేదు. వీరికి రావలసిన డబ్బు కూడా రావడం లేదు. మధ్యాహ్న భోజనం వండి పెట్టే మహిళలు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారు. ప్రతి విద్యార్థికి రోజుకు మూడు రూపాయలు చెల్లించే విధంగా, కోడిగ్రుడ్లకు సంబంధించి డబ్బు వేరే రకంగా ఏర్పాటు చేసేవిధంగా, వంటపాత్రలు ప్రభుత్వమే సప్లై చేసే విధంగా, వాటిని భద్రపరచడానికి ఏదైనా సౌకర్యాన్ని కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. దీని మీద ఇప్పటికే సమీక్షలు జరిపి నిర్ణయాలు తీసుకుంటున్నాము. చాలావరకు పనులు కూడా పూర్తి చేస్తున్నాము. వివరంగా వారికి సమాధానం పంపడం జరుగుతుంది.

جناب سید احمد پاشاہ قادری۔ محترم اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر اقلیتی بہبود کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ وقف کی جائیدادیں تباہ و برباد ہو رہی ہیں جسکا سلسلہ مسلسل عرصہ دراز سے چل رہا ہے۔

جل پلّی میں ایک بہت ہی قدیم مسجد اور قبرستان ہے وہاں پر مسلم میتوں کو دفن کیا جاتا ہے۔ وہاں پر چند فرقہ پرست لوگ تدفین کرنے سے روکتے ہوئے لاء اینڈ آرڈر کا مسئلہ پیدا کر رہے ہیں۔ یہ قبرستان وقف کے ریکارڈ میں موجود ہے' گزٹ میں موجود ہے اور حکومت کے پاس ریونیو ریکارڈ میں بھی موجود ہے۔ وہاں پر مسلمانوں کو تدفین کرنے کے لئے روکا جارہا ہے۔ اس تعلق سے وقف بورڈ اور حکومت کی جانب سے کیا اقدامات کئے گئے ہیں۔

مسجد عالمگیر خانم شیر لنگم پلّی منڈل میں آتی ہے جہاں پر خود وزیر اقلیتی بہبود نے بھی دورہ کیا تھا لیکن آج تک بھی اس مسئلہ کو حل نہیں کیا گیا۔ اس مسجد میں مسلمانوں کو نماز پڑھنے کی اجازت نہیں دی جارہی ہے۔ یہ وقف کی جائیداد ہے لیکن خود اس کی حفاظت نہیں کر سک رہا ہے۔ وقف بورڈ کو چاہیئے کہ فوری اس جائیداد کی حفاظت کرے اور مسلمانوں کو نماز ادا کرنے سے جو عناصر روک رہے ہیں اُن کے خلاف قانونی کاروائی کرے ۔

گٹلہ بیگم پیٹ کی زمین جو وقف کی جائیداد ہے اس کے تعلق سے ہم حکومت سے نمائندگی کر چکے ہیں اور منسٹر صاحب بھی اس وقف کی جائیداد سے بخوبی واقف ہیں۔ اس جائیداد کے تحفظ کیلئے وقف بورڈ کیا اقدامات کر رہا ہے۔

بیگم پیٹ میں وقف کی ایک جائیداد پر پولیس ٹاسک فورس آفس ایک طویل عرصہ سے قابض ہے وہاں پر ایک کمپنی کے اشتہار کا بورڈ لگا کر اُس کمپنی سے لاکھوں روپیہ پولیس کھارہی ہے۔ وہ حرام کا پیسہ کھارہی ہے۔ یہ مسلمانوں کی جائیداد ہے اس کا بیجا استعمال ہو رہا ہے۔ پولیس اس وقف کی عمارت پر قابض ہے اور وہاں پر وقف کی زمین سڑک کی توسیع میں چلی گئی ہے اُس کا معاوضہ بھی وقف بورڈ کو ادا نہیں کیا گیا ہے۔ اب اس عمارت کو پولیس خالی کر چکی ہے لیکن یہ عمارت وقف بورڈ کے حوالہ نہیں کی گئی۔ وقف بورڈ اس عمارت کو حاصل کرنے کے لئے کیا اقدامات کیا ہے۔ وقف اس عمارت کی حصولیابی کے بجائے صرف تماشہ دیکھ رہا ہے۔

اس طریقہ سے سلطان بازار میں ایک وقف کی جائیداد ہے اس جائیداد کے تعلق سے بھی کورٹ کا فیصلہ بھی وقف بورڈ کے حق میں آیا تھا لیکن وقف بورڈ کے حق میں فیصلہ آنے کے باوجود بھی یہ وقف جائیداد وقف بورڈ حاصل نہیں کر سکا جس کی وجہ سے ایک مندر قائم کردی گئی ہے۔ وقف بورڈ صرف تماشائی بن کر بیٹھا ہوا ہے۔ اس جائیداد کو واپس حاصل کرنے کیلئے وقف بورڈ کیا اقدامات کیا۔

---

سکندرآباد ریلوے اسٹیشن چلکل گوڑہ میں ایک مسجد جمال الدین صاحب کے نام سے موسوم ہے ریلوے والے اُس کو شہید کرنے کی کوشش کر رہے تھے۔ ہم نے وہاں پر جاکر اُس مسجد کو شہید کرنے سے رُکوادیا۔ وہاں پر کمپاؤنڈ وال اٹھانے کیلئے کوئی کاروائی نہیں کی گئی۔ وہاں پر ایک فرقہ پرست عہدیدار ( شیلا مسرا) اِس مسجد کو شہید کروارہی تھی۔ اس عہدیدار کے خلاف کوئی کاروائی نہیں کی گئی۔ اس تعلق سے وقف بورڈ کیا اقدامات کیا۔

جناب اسپیکر ۔ پاشاہ صاحب آپ کے پاس کافی مواد موجود ہے۔ آپ اُس کو منسٹر صاحب کے پاس Submit کر دیں۔ وہ آپ کو اس کا جواب بھیج دیں گے۔

بیگم پیٹ ایرپورٹ کے پاس ایک مسجد کی بے حرمتی کی گئی اور وہاں پر وقف کی زمینات پر جو عمارتیں ہیں اُن کو توڑنے کی کوشش کی گئی اور ہماری پارٹی مجلس اتحادالمسلمین کی جانب سے اُن کو توڑنے سے رکوادیا۔

چنچل گوڑہ جیل میں اور اُس کے بازو ایک بہت بڑا قبرستان اُس کی حفاظت کرنے کے لئے کیا اقدامات کیئے گئے ہیں۔ سنتوش سپنا تھیٹر کی زمین وقف کی جائیداد ہے جس پر ایک اُردو اخبار کا ایڈیٹر قبضہ کیا ہوا ہے۔ ان کے خلاف کیا کاروئی کی گئی ہے۔میں منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ جتنی بھی وقف کی جائیدادیں تباہ و برباد ہو رہی ہیں اُن کے تحفظ کیلئے حکومت کو چاہیئے کہ ٹھوس کاروائی کرے۔

جناب محمد فرید الدین۔ معزز رکن نے جو شکایت کی ہے میں اُس کو نوٹ لیا ہوں اس پر کل ایک میٹنگ طلب کی گئی ہے اسمیں اس تعلق سے مزید معلومات حاصل کرتے ہوئے کاروائی کی جائے گی۔

....

మ.12-20

డా.ఎస్.శైలజానాథ్ (శింగనమల)ః అధ్యక్షా, ముందుగా మీకు క్షమాపణలు చెప్పుకుంటున్నాను. యాక్చ్యువల్‌గా నేను ఈ విషయం మెన్షన్ చేయవద్దని అనుకున్నాను గానీ మెన్షన్ చేయక తప్పలేదు. అసెంబ్లీలో మా హక్కులను కాపాడాల్సిన బాధ్యత మీపై ఉంది. మీద్వారా శాసనసభ వ్యవహారాల శాఖమంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. అసెంబ్లీలో కేవలం పార్టీల అభిప్రాయలకే ఎల్లకాలం విలువిస్తూ పోతే మాలాంటి సాధారణ శాసనసభ్యుల పరిస్థితి ఏమిటని వారు ఆలోచించాలి. శాసనసభ్యులుగా మేం అనేక అంశాలు మా జిల్లాలకు సంబంధించి గానీ, మా నియోజక వర్గాలకు సంబంధించి గానీ మీ ముందు ఉంచుతాం. ఆ ప్రశ్నలకు సమాధానాలకు గానీ, చర్చకు గానీ నోచుకోకుండా పోతున్నాయి. దయచేసి మీద్వారా

మొత్తం సభకు, పెద్దలందరికీ విన్నవించుకుంటున్నాను. దయచేసి సాధారణ సభ్యుల హక్కులను కాపాడండి. అసెంబ్లీ పార్టీల వేదిక కాదు. శాసనసభ్యుల వేదిక మాత్రమే.

మీ ద్వారా ఆర్ అండ్ బీ మంత్రిగారిని కోరుతున్నాను. రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న కొన్ని దశాబ్దాల వయసుగల చెట్లను నిర్దాక్షిణంగా కొట్టివేస్తున్నారు. ప్రత్యేకించి రాయలసీమ ప్రాంతంలో, అందునా అనంతపురం జిల్లాలో చెట్లు నరికివేసిన తరువాత వేరే చెట్లు పెరిగే అవకాశం లేదు. కాబట్టి దయచేసి రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమంలో మా అనంతపురం జిల్లాలోని, రాయలసీమలోని చెట్లను కొట్టకుండా కాపాడమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకొంటాం .

MR. SPEAKER : You wanted Members being given more opportunities. గౌరవసభ్యులు ఇంకా ఎక్కువ సేపు మాట్లాడాలని, వారికి అవకాశం రావాలని మీ అభిప్రాయం వ్యక్తం చేశారు. Definitely, we are trying to ensure that more Members are given an opportunity to participate in the Debates. And more so, today being the very appropriate day, today is the 12th March, the Commonwealth Day. Let us all re-dedicate ourselves to ensure that there is more debate in the House which would eventually ensure for the benefit of the people and more benefit would be derived from the various deliberations which would be taken place in this House.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి(మలక్‌పేట)ః అధ్యక్షా, నా నియోజకవర్గంలోని సరూర్‌నగర్ మండలంలో 900 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకున్నారని వార్త ఈ రోజు పత్రికల్లో వచ్చింది. పత్రికల్లో వచ్చిన వార్త నిజమైన వార్తేనా, లేకపోతే అక్కడున్న దాని కంటె ఎక్కువ రాసిందా అని కూడా తెలియదు. నా నియోజకవర్గ పరిధిలోనిది అయినా ఇంతవరకు నా దృష్టికి రాలేదు. దాని మీద ప్రభుత్వం తక్షణం దర్యాప్తు జరిపించి, అవి ప్రభుత్వ భూములైతే, పత్రికల్లో వచ్చిన వార్తలో నిజముంటే వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ భూములను కబ్జా చేసిన వారు లేక బినామీపేర్లమీద చేయించారో అవన్నీ వెలికితేసి ఆ భూములను కాపాడవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కావున తక్షణమే ప్రభుత్వం దర్యాప్తు జరిపించి నిజానిజాలు వెలికితీయమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, మామూలుగా అయితే ఈ సందర్భంలో ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకొని ఎంక్వయిరీ చేయించాలి. కానీ ఈ రోజు పెద్ద అక్షరాలతో పత్రికల్లో వచ్చిన వార్తను దృష్టిలో పెట్టుకొని, ఉదయం ముఖ్యమంత్రిగారు నిద్ర లేవగానే ఆ వార్తను చూసి ఎంక్వయిరీకి ఆదేశించడం జరిగింది.

(బీజేపీ శాసనసభ్యులు శ్రీ జి.కిషన్‌రెడ్డి గారు "ముఖ్యమంత్రిగారు ఆ పత్రికలు చదవరు కదా' అని అన్నారు)

కిషన్‌రెడ్డిగారూ, మామూలుగా సమయం లేనప్పుడు అన్ని ప్రతిక్రలు చూడలేరు. సమయమున్నప్పుడు మీలాంటి వారి మంచి మాట ఉంటే చదవాలి కదా. ముఖ్యమంత్రిగారు ఆ పత్రికలను చూశారు, ఆ విషయం వారి నోటీసుకు వెళ్లిన వెంటనే సీసీఎల్‌ఏను ఎంక్వయిరీ చేయమని కూడా ఆదేశించడం జరిగింది.

(తెలుగుదేశం శాసనసభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ థ్యాంక్ అని చెప్పారు)

కేశవ్‌గారి థ్యాంక్స్‌ను ఎక్‌నాలెడ్జ్ చేస్తున్నాను. నేను ఇంతకు ముందు సభలో లేను. ఇప్పుడు వచ్చిన తరువాత సభ్యులు రంగారెడ్డిగారు ప్రశ్నిస్తే ఆ విషయం తెలుసు కాబటి నేను చెప్పాను. తెలియనిదైతే నేను గానీ, మరొకరు గానీ సర్వసాధారణంగా నోట్ చేసుకొన్నాను, ఎంక్వయిరీ చేయిస్తామని చెబుతాము. ఈ విషయంలో అలా కాదు. ఈ రోజు ఉదయమే దీనిపైన ఎంక్వయిరీకి ఆదేశించడం జరిగిందని చెప్పాను.

శ్రీ పి.జనార్ధనరెడ్డిః అధ్యక్షా, పటాన్‌చెరుకు సమీపంలోని పాశమైలారంలో ఫిర్బీ బిల్డింగ్ సిస్టమ్ ఇండియా లిమిటెడ్ అనే ఇండస్ట్రీ ఉంది. గత శుక్రవారం అనగా 8వ తేదీ నాడు రాజ్‌కుమార్ అనే కాంట్రాక్టు కార్మికుడు ఉదయం 7.30ల సమయాన విధి నిర్వహణలో క్రేన్ ప్లాంట్‌కు వెల్డింగ్ చేస్తుండగా రెండు టన్నుల బరువున్న క్రేన్ అతని కుడికాలిమీద పడి గాయపడడం జరిగింది. రక్తం కారుతున్న ఆ కార్మికుడిని వెంటనే రామచంద్రాపురంలోని ఈఎస్ఐ హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా వారు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తీసుకెళ్లమని చెప్పడంతో ఒకటి రెండు హాస్పిటల్స్‌కు తీసుకెళ్లిన తరువాత ఆ కార్మికుడిని బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్‌కు తీసుకెళ్లడం జరిగింది. కేర్ హాస్పిటల్ డాక్టర్లు అతనిని క్యాజువల్ వార్డ్‌లో ఉంచి, ఇరవై ఐదువేల రూపాయలు డిపాజిట్ మొత్తం చెల్లిస్తేనే చికిత్స చేయడం జరుగుతుందని లేకపోతే చికిత్స చేయమని చెప్పడం జరిగింది. నగరంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులన్నీ మానవతా దృక్పథంతో రోగులను చూడని పరిస్థితి ఉంది. నిమ్స్ హాస్పిటల్ అంతే, గ్లోబల్ హాస్పిటల్ అంతే, మెడ్విన్ అంతే, యశోదా హాస్పిటల్ అంతే, కామినేని హాస్పిటల్‌లో కూడా అదే పరిస్థితి. ఆ పరిస్థితుల్లో ఆ కంపెనీ ఐఆర్ డిపార్టుమెంట్ జనరల్ మేనేజర్ అక్కడికక్కడ ఇరవై రెండు వేల రూపాయలు కలెక్ట్‌చేసి ఇచ్చినా కూడా ఇంకా మూడు వేల రూపాయలు తక్కువ ఉన్నాయని, మిగతా మొత్తం చెల్లిస్తేనే గానీ ట్రీట్‌మెంట్ ఇవ్వమని చెప్పి ఆ కార్మికుడి కాలువిరిగి, రక్తం కారుతున్నా డాక్టర్లు చూసినా కూడా ఆ బాధితునికి చికత్స అందించలేదు. 45 నిమిషాల తరువాత వారు మిగతా మూడు వేల రూపాయలు తెచ్చి ఇచ్చిన తరువాత అప్పుడు ఆ బాధితుడ్ని ఎమర్జెన్సీ వార్డుకు పంపడం జరిగింది. ఆ బాధితుడు అతని తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కొడుకు. తండ్రి చనిపోయాడు. అక్క విధవరాలు, ఈ బాధితుడికి ఒక పెండ్లిగాని చెల్లెలు కూడా ఉంది. బాధితుని రక్త సంబంధీకులు బాధితుని దగ్గర ఉన్నప్పుడు డాక్టరు మీ కొడుకు కాలు తీసివేయవలసి వస్తుందని చెప్పారు.

మ 12.30

మీ కొడుకు కాలు ఉండాలంటే అతని ప్రాణం పోతుంది ఏమి చేయాలి అంటే కాలు తీసివేయమని చెప్పారు. మళ్లీ రెండవ రోజు ఉదయం 11 గంటలకు డాక్టరు వేరే వాళ్ల నుంచి నా నెంబరు తీసుకుని నాకు ఫోన్ చేసి ఆ పేషెంట్ రెండు గంటలలో చనిపోతాడు అని నాకు చెప్పడం జరిగింది. నేను ఆ యూనియన్ ప్రెసిడెంట్‌ను అధ్యక్షా. అక్కడున్న మా యూనియన్ వాళ్లు నాకు ఫోన్ చేసి అతను చనిపోయాడని చెప్పారు. నేను వెంటనే హాస్పిటల్‌కు వెళ్లాను. ఎమర్జన్సీ వార్డ్ దగ్గరకు వెళ్లి డెడ్ బాడీని చూసి బయటడిస్కస్ చేసి ఆ డాక్టర్‌తో మాట్లాడేది ఉంది అంటే అప్పుడు డాక్టర్ గోపాలకృష్ణ అని అయ్యంగార్ డాక్టర్‌ను పిలిపిస్తాను అని అరగంటసేపు

వెయిట్ చేయించారు. అరగంటసేపు అయినా ఆ డాక్టర్ రాలేదు. ఒక వాచ్‌మన్ వచ్చి మీరు ఇక్కడ నిలబ డవద్దు బయటకు వెళ్లిపోవాలంటే నేను పదిమందిని తీసుకుని అలాగే బయటకు వెళ్లిపోయాను. నేను వెళ్లేట ప్పుడు చెప్పాను. సరే ఇప్పుడు గొడవ పెట్టుకోకండి మీరు డెడ్ బాడీ తీసుకుని గాంధీ హాస్పిటల్‌కు వెళ్లమని చెప్పాను. అదే రోజు 16 తారీఖు ఉదయం ఇ.ఎస్.ఐ హాస్పిటల్ వారు లెటరు ఇవ్వడం జరిగింది. మేము ఇత నికి రు.75 వేలు పే చేస్తాము మీరు ఇతనికి ట్రీట్‌మెంట్ ఇవ్వమని 10 వ తేదీ ఉదయమే చెప్పారు. అయినా ఇంకా ఆ హాస్పిటల్ యాజమాన్యం ఇంకా రు.55 వేలు కట్టాలని రిసీట్ ఇచ్చారు. ఆ రిసీట్ కూడా నా దగ్గర ఉంది.

అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్. అందుకని చెబుతున్నాను. వారేమో డబ్బు కావాలి, లేకపోతే చెక్ కావాలి, ఇ.ఎస్.ఐ ది ఎప్పుడు వస్తుందో ఏమో అన్నప్పుడు జి.ఎమ్ ఇమీడియటగ్‌గా అతను ఒక లెటరు రాసి ఇచ్చాడు. పర్సనల్ డిపార్ట్‌మెంట్ వారు ఎంత ఖర్చయినా మేము ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము మీరు ఆ డెడ్ బాడీ ఇవ్వమని చెప్పారు. 11 గంటలకు చనిపోతే 5 గంటల వరకు డెడ్‌బాడీ ఇవ్వలేదు. డబ్బు కడతాము అని ఇ.ఎస్.ఐ వారు లెటరు ఇచ్చిన తరువాత కూడా, యాజమాన్యం లెటరు ఇచ్చినా కూడా హాస్పిటల్ వారు ఇబ్బంది పెట్టారు. 25 వేలు మొదలే కట్టారు. మిగతా రు.55 వేలు అంటే రు.75 వేలు సరిపోతుంది. అయినా కూడా పైసలు కట్టేవరకు డెడ్‌బాడీ ఇవ్వను అంటే నేను కూడా అక్కడకు పోవడం జరిగింది. నేను పోయి చూసిన తరువాత డాక్టర్‌కు తెలియజేయడం జరిగింది. హాస్పిటల్ వారి నెగ్లిజెన్స్ వల్ల టైములోపల మూడు వేల రూపాయలు కట్టలేనందువల్ల రక్తమంతా వెళ్లిపోయి చనిపోవడం జరిగింది. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఎవ రైనా ఎమర్జన్సీగా పోయినా, గుండె నొప్పితో పోయినా , కాళ్లు, చేతులు విరిగినా, యాక్సిడెంట్ అయి వెళ్లిన ప్పుడు ఈ హాస్పిటల్ వారు ఎందుకు ఇమీడియటగ్‌గా అడ్మిట్ చేసుకోరు అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఎందుకంటే చావుబ్రతుకులలో ఉండి పేషెంట్స్ వచ్చినప్పుడు వారిని ఆదుకోవాలి. వారిని చూడాలి. ఇంత పెద్ద హాస్పిటల్స్‌కు మానవతా దృక్పథం లేదు. మూడు వేల రూపాయలు తక్కువ ఉన్నాయని అడ్మిట్ చేసుకోలేదు. మళ్లీ వారి చేతులలోనే చనిపోవడం జరిగింది. కేర్ చాలా పెద్ద హాస్పిటల్. ఆ హాస్పిటల్ ఒక్కటే కాదు. సిటీలో అన్ని హాస్పిటల్స్ అలాగే ఉన్నాయి. చనిపోయిన తరువాత డబ్బు కట్టేంతవరకు డెడ్‌బాడీ ఇవ్వలేదు. సి.ఎమ్ రిలీఫ్ ఫండ్ ఉంది. ఎమ్.ఎల్.ఏ లు ఎవరైనా లెటరు రాస్తే సి.ఎమ్ గారు రిలీఫ్ ఫండ్ ఇస్తారు. రు.50 వేలు కానీ లక్ష రూపాయలు కానీ సి.ఎమ్ రిలీఫ్ ఫండ్ నుంచి ఇస్తే ఆ పేషెంట్ చనిపోతే ఆ మిగిలిన డబ్బు సి.ఎమ్ రిలీఫ్ ఫండ్‌కు వాపస్ వెళుతుందో, లేదో నాకు తెలియదు. ఆ పేషెంట్‌కు కూడా మిగిలింది ఇవ్వరు. ఆ విధంగా హాస్పి టల్స్ వారు లూటీ చేస్తున్నారు. నేను మంత్రి గారికి మనవి చేసేది ఏమంటే – వారికి మీరు డైరెక్షన్ ఇవ్వండి. చట్టం తీసుకు రండి. ఇటువంటిది అయినప్పుడు క్రిమినల్ కేసు పెట్టమని పోలీస్ కంప్లయింట్ దీని మీద ఇచ్చాను. భానూరు పోలీస్ స్టేషన్, మెదక్ డిస్ట్రిక్ట్. కావున వారికి క్రిమినల్ కేసు పెట్టమని చెప్పాను. నేను మంత్రి గారిని కోరేది ఈ కేసు మీద జుడిషియరీ ఎంక్వయిరీ వేయండి. తప్పు చేసిన డాక్టర్లను అరెస్టు చేయండి. ఎవరి పొరపాటు వల్ల పిల్లవాడు చనిపోయాడో అతనికి కాంపెన్సేషన్ ఇవ్వండి. మేము యాజమా న్యంతో ఇప్పించే కాంపెనేసషన్ ఇప్పిస్తాము. హాస్పిటల్ నుంచీ కూడా కాంపెన్సేషన్ ఇప్పించాలి. ఎందుకంటే నెగ్లి జెన్స్ వల్ల చనిపోయాడు. ఈ విధంగా అన్ని హాస్పటల్స్‌లో వారు అడ్వాన్ పే చేయకపోతే ట్రీట్‌మెంట్ చేయరు సీరియస్ కేసుల మీద. దీని మీద మంత్రి గారు ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను. అన్ని ఫెసిలిటీస్ తీసుకుంటారు. గవర్నమెంట్ స్థలాలు తీసుకుంటారు. ఎక్సయిజ్ డ్యూటీ ఎగ్జంప్షన్స్ తీసుకుంటారు.

మిస్టర్ స్పీకర్:– బాగా వివరంగా పరిశీలించే అంశం ఇది. మంత్రి గారు చెబుతారు.

శ్రీ కె. రోశయ్య:- సర్. జనార్ధన రెడ్డి గారి వివరణ విన్న తరువాత ప్రతి ఒక్కరికీ మనసు బాధ వేస్తుంది. అలాంటివి జరగకూడదు అని కూడా మనం అందరమూ కోరుకుంటాము. కానీ దురదృష్టం ఏమంటే నాకు తెలిసినంతవరకు ఈ ప్రైవేట్ హాస్పిటల్స్ కానీ, నర్సింగ్ హోమ్‌లు కానీ వాటిపైన మనకు ఎలాంటి కంట్రోలుకాని, లైసెన్సింగ్ కానీ రిజిస్ట్రేషన్ కానీ లేవు. 2002 లో ఒక చట్టం తీసుకురావాలని ప్రయత్నం మొదలు పెట్టారు. ఆ చట్టం అయింది. అ చట్టాన్ని మళ్లీ మనం వచ్చిన తరువాత అందరినీ సంప్రదించి కొంత సవరణ కూడా చేశాము. నిబంధనలు జారీ చేయాలి. అవి కూడా లా డిపార్ట్‌మెంట్‌కు వెళ్లాయి. త్వరలో నిబంధనలు వస్తాయి.

శ్రీ నోముల నర్సింహయ్య:- నిబంధనలు వచ్చేసరికి ఇంకో రెండు సంవత్సరాలు పడుతుందా?

శ్రీ కె. రోశయ్య:- ఏమిటి? నిబంధనలా? నేను మీతో మాట్లాడి బహుశా రెండేళ్లు కాలేదనుకుంటా. మీతో మాట్లాడిన తరువాతే నేను పంపించాను. ప్రభుత్వం కూడా జనార్ధన రెడ్డి గారు కోరినట్లుగా, మిగతా అందరి సభ్యుల అభిప్రాయ ప్రకారంగా కొంత నిఘా, అజమాయిషీ రావడానికి మనం ప్రజాస్వామ్య పద్ధతిలో చట్టం చేసి నిబంధనలు జారీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ పర్టిక్యులర్ కేస్ మీద దీనికి సంబంధించినంతవరకు నేను అనుకుంటున్నాను. జుడీషియరీ ఎంక్వయిరీ ఒక ప్రైవేటు హాస్పిటల్ సంఘటన మీద నేను ఏవిధమైన హామీ ఇవ్వడం అనేది చెప్పలేను. పోలీసు కేసు పెట్టామన్నారు. నేచురల్లీ పోలీసు వారు ఇన్వెస్టిగేషన్ చేస్తారు. నేను చేయగలిగేది మనకు చట్టంలో అధికారం లేకపోయినా డి.ఎమ్.ఇ గారితో చెప్పి అసలు ఏమి జరిగిందీ మంచీ, చెడ్డా - అవసరం అయితే హాస్పిటల్‌కు వెళ్లి హాస్పిటల్ వారితో మాట్లాడి అ రికార్డులు కూడా చూచి డి.ఎమ్.ఇ గారి దగ్గర నుంచీ రిపోర్టు తెప్పించుకుని ఆలోచిస్తాను.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి:- వారి మీద చర్యలు తీసుకోవాలి.

శ్రీ కె. రోశయ్య:- మనకు చర్య తీసుకోవడానికి చట్ట రీత్యా అధికారం లేదు. ఇప్పుడు కేర్ హాస్పిటల్ అన్నారు. కేర్ వారికి స్థలం ఇచ్చామో, లేదో నాకు తెలియదు. మనం ఇవ్వలేదట. కనుక మనకు కంట్రోలు లేదు. ఇటీవల మెడికల్ హై ఎక్విప్‌మెంట్ ఏదైతే ఉందోదానిని ఒకప్పుడు ఎక్జంప్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం రికమెండ్ చేస్తే ఆ రికమెండ్ చేసిన సందర్భంలో వాళ్లు మనకు ఒక అండర్‌టేకింగ్ ఇచ్చేవారు. ఇంత పర్సెంటేజ్ ఫ్రీగా చేస్తాము వైట్‌కార్డ్ హోల్డర్స్‌కు అని కానీ లేక ఇన్‌పేషెంట్స్‌గా ఒక టెన్ పర్సెంట్ చేస్తాము అని కానీ ఇదివరలో అండర్‌టేకింగ్ ఉండేది. ఎక్సయిజ్ డ్యూటీ తీసి వేసిన తరువాత వాళ్లంతట వాళ్లే ఎక్విప్‌మెంట్ తెచ్చుకుంటున్నారు. As on date ఎలాంటి నిబంధనావళి మనం ఎంపవర్ చేసేదానికి లేదు. అది తీసుకురావడానికి ప్రయత్నం మొదలయ్యింది. 2002 లోనే మొదలు పెట్టారు. దాని తరువాత ఆగిపోయింది. మళ్లీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొదలు పెట్టాము. నేను ప్రతిపక్షనాయకులతో కుడా ఒకటి, రెండు సమావేశాలలో మాట్లాడాను. సంబంధించిన రూల్స్ ఫ్రేమ్ చేసి వీలున్నంత వరకు రూల్సు జారీ చేయడం ఒక రకం. ఇది కాకుండా ఇమీడియట్‌గా ఈ కేసు విషయంలో కూడా నేను డి.ఎమ్.ఇ ద్వారా ఎంక్వయిరీ చేయించి మనకు పవర్ లేకపోయినా, ఏమి జరిగిందీ ఎట్లా జరిగిందీ అనేది తెలుసుకుంటాను.

MR. SPEAKER:- Now we will take up 304s. It is already 12.35 p.m. Each Member can speak for 10 to 15 minutes ఆ తరువాత మినిస్టర్ గారు సమాధానం చెబుతారు. ఆ తరువాత మిగతా పొలిటికల్ పార్టీస్ can seek clarifications. మనం 304 లో ఈ పద్ధతిలో మనం ఒక నిర్ణ యానికి వచ్చాము. ఈ పద్ధతిలో 304 టేకప్ అవుతుంది. We will try to end it fast.

శ్రీ ఇ. దయాకర రావు:- మాకు మాట్లాడడానికి ఇద్దరికి అవకాశం ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:- మీ పార్టీ నుంచి సభ్యులు ఒకరు మాట్లాడతారు. ఆ తరువాత మినిస్టర్ గారి స్టేట్ మెంట్ ఉంటుంది. Then we will seek clarification. Both the 74s have been postponed to a later date.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- With your permission Sir. యాక్చ్యుయల్‌గా ఇది ఫిబ్రవరి 22 వ తేదీ అడ్మిట్ చేశారు. దాదాపు 18 రోజులు గ్యాప్ వచ్చింది. దానిలో కొన్ని అంకెలు మారినాయి. నేను మళ్లీ చెబు తాను. ఎందుకంటే వాళ్ల అంకెలు రిఫర్ చేసేటప్పుడు ఈ 18 రోజులలో వచ్చిన మార్పులను బట్టి మళ్లి నేను రిప్లయ్‌లో చెప్పినప్పుడు చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు మాట్లాడిన తరువాత మీ రిప్లయ్‌లో ఫుల్‌వర్షన్ మీరు ఇవ్వవచ్చు.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం):- ఈ రోజు వస్తుంది అని తెలిసినప్పుడు ముందే మార్చి ఇవ్వాలి కదా సర్?

మిస్టర్ స్పీకర్:- 304 నోట్ ఉంది. అరుణ గారూ మీరు పది నిముషాలలో కంప్లీట్ చేయండి. మిని స్టర్ గారి రిప్లయ్ తరువాత మళ్లీ క్లారిఫికేషన్స్ వస్తాయి.

## 304 నియమ ం క్రింద ప్రస్తావించబడిన అంశము

## నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి

మ.12.40

శ్రీమతి పి. అరుణః నిత్యావసర ధరలు చాలా అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం. మనిషి మనుగ డకు ప్రతి మనిషి సహకరించవలసిన అవసరం ఉంది. దానిని ఈ రోజు మాట్లాడుకునే పరిస్థితిలో కూడా సమయాన్ని కుదిస్తామనడం బాగా లేదు. గత నెలలో ఇచ్చాము. ఈ రోజు రేట్లు మారాయని కనీసం రీ-నోట్ ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యంఅని మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఈ ప్రశ్న ఎప్పటినుండో వస్తోంది. కనీసం 14 రోజులు అయింది. మార్చామంటున్నారు. అయినా కూడా దురదృష్టకరం

శ్రీ నోముల నర్సింహయ్యః అన్ని పార్టీలకు క్లారిఫికేషన్స్‌కి సమయం ఇవ్వండి

మిస్టర్ స్పీకర్ః వారు 304 గురించి మాట్లాడతారు. మంత్రిగారు రెస్పాండ్ అవుతారు.

ఈ ఒక 304 కాదు. అన్నింటికి ఈ పద్ధతిలో టేకప్ చేస్తాము.

శ్రీమతి పి. అరుణః అధ్యక్షా, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటే విధంగా ఉన్నాయి. విమానం, రాకెట్‌కన్నా వేకంగా వెళ్లేది ఏముందో తెలియదుకానీ అంతకన్నా వేగంగా నిత్యావసర ధరలు పెరిగే పరిస్థితి కనబడుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్షనాయకులుగా ఉన్నప్పుడు ఎన్నికల ముందు పాదయాత్ర చేస్తున్నప్పుడు ప్రతి మహిళకి ఉత్తరాలు వ్రాశారు. ఎందుకంటే, మేము అధికారంలోకి వస్తే, గ్యాస్ ధర చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం ఇచ్చిన దానికన్నా రు.100 సబ్సిడీ ఇస్తాము, వారు రు1,000 ఇస్తే, మేము రు.750 చేస్తామని చెప్పడం జరిగింది. నిత్యావసర ధరంలు అన్ని పెరిగాయి. వారు చెప్పిన మాటలు మాటలుగానే మిగిలాయి. గ్యాస్ ధర చూసినట్లయితే షుమారు ఆరు సార్లు పెరిగింది. పప్పుధాన్యాలు సామాన్య మానవుడు కొనలేని పరిస్థితి ఉంది. ఈ ప్రశ్న వచ్చిన తరువాత ఆదరాబాదరాగా ముఖ్యమంత్రిగారు ఒక సమావేశం పెట్టి అందరూ విజిలెన్స్ దాడులు చేయండి, ఎక్కడ నిల్వలు ఉన్నాయో, వాటిని పట్టుకోండని చెబితే ఎలా? నిత్యావసర ధరలు అదుపులో లేవు. ఎవరికి తోచిన ధరలు వారు పెట్టుకున్నారు. మినపప్పు చూస్తే, కిలో రు.61, చింతపండు రు.50, కందిపప్పు రు.48 ఉంది. ఈ విధంగా రేట్లు ఉంటే, అప్పటికప్పుడు ఆదరాబాదరాగా సమావేశం పెట్టి అసెంబ్లీ జరిగేటప్పుడు, మేము ప్రశ్న వేసినప్పుడు సమావేశాలు ఏర్పాటు చేయడం నిజంగా దురదృష్టకరం. కాయగూరలు కొందామంటే సంచుల్లో డబ్బులు వేసుకొని జేబుల్లో కాయగూరలు తీసుకువచ్చే పరిస్థితి ఉంది. ఆకుకూరలు కొనే పరిస్థితి లేదు. ప్రభుత్వ పని తీరు చూస్తే ఎలా ఉందంటే, కట్టెలు, గ్యాస్, కిరోసిన్ అవసరం లేదు, ధరల మంటతో కాయగూరలు ఉడికే పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం ధరల మీద ఏ విధంగా నియంత్రణ కల్పిస్తుందో ఆలోచించాలి. ప్రతి మహిళా నిత్యావసర ధరల మీద ఎంతో ఇబ్బందులను ఎదుర్కొంటోంది. చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వ హయాంలో గ్రామాలలో గ్యాస్ స్టౌకి అప్పట్లో కనెక్షన్స్ ఇచ్చారు. ఈనాడు చూసినట్లయితే 20 రోజుల ముందు బుక్ చేసుకోవాలి. బ్లాక్ మార్కెట్‌లో రు.400, రు.450కి కొనుక్కునే పరిస్థితి ఉంది. కిరోసిన్ ప్రతి తెల్లకార్డ్‌కి లేదు. పింక్ కార్డ్‌ల మీద గ్రామీణ ప్రాంతాలలో 5 లీటర్లు ఇవ్వవలసి వస్తే 3 లీటర్లు మాత్రమే ఇస్తున్నారు. బ్లాక్ మార్కెట్‌లో షుమారు లీటర్ రు.26, రు.27కి కొనుక్కునే పరిస్థితి ఉంది. హైదరాబాద్ నగరంలో 18 లీటర్లు ఉంటే, దానిని 10 లీటర్లకు కుదించే పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిగారు అధికారంలోకి రాకముందు ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా అన్నీ చేస్తామని కలలోచేస్తామని చెప్పే పరిస్థితి వచ్చింది. ముఖ్యమంత్రిగారి హామీలన్నీ గాలిలో ఉన్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్‌కార్డులలో పింక్ కార్డ్‌కి పంచదార ఇవ్వని పరిస్థితి ఉంది. ఆ విధంగా ఉంటే ఆ కార్డులు ఎందుకు ఇచ్చారో తెలియని పరిస్థితి ఉంది. ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో అలా అనుకుంటున్నారు. పంచదార బయట కొంటే రు.23 కిలో, ప్రతి నెలా కార్డ్ మీద పంచదార ఇవ్వడం లేదు. ఆ ఇచ్చేది కూడా 1 కేజీ, అర కేజీ ఇచ్చే పరిస్థితి గ్రామీణ ప్రాంతాలలో ఉంది. రేషన్‌కార్డ్‌లు పెంచామన్నారు. ఎంతవరకూ పెంచారో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు నిత్యావసర వస్తువులు చూసినట్లయితే చింతపండు, తేనె జి.సి.సి ద్వారా కొనుక్కునే పరిస్థితి ఉంది. కిలో రు.8 ఉంటే బయట రు.35 ఉంది. ఉల్లిపాయలు బయట రు.20 ఉంది. ఇప్పటికిప్పుడు మార్కెటింగ్ మంత్రిగారు, వ్యవసాయ శాఖామాత్యులను కోరేదేమంటే, ధరల నియంత్రణ ఎక్కడ చేస్తున్నారు. ఆ రోజు తెలుగుదేశం ప్రభుత్వం రైతుబజార్లను పెట్టడం జరిగింది. ఈ రోజు వాటిని నిర్వీర్యం చేసి వీరు అమ్ముకునే పరిస్థితి కలిగింది. రైతులు వేసుకునే పంటలకు వారే నియంత్రించుకొని వారే చేసుకోవాలని చూస్తే, ఈనాడు మధ్యదళారుల మాటలు విని ఈ విధంగా చేయడం జరుగుతోంది. ఇక సిమెంట్, ఇసుక ధరలు చూసినట్లయితే అవి ఏమయ్యాయి? వాటి ధరలు నియంత్రించలేదు. రు.225కి బస్తా ఉంది. ఇంతవరకూ దానిని నియంత్రించే పరిస్థితి లేదు. మొన్ననే పేపర్లో

చూశాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కంట్రోల్ చేస్తామన్నారు. ఇందిరమ్మ పేరు చెప్పుకొని ఇళ్లు కడతామని సామాన్యుల మీద భారం మోసే ఆలోచన ఎందుకు వచ్చింది. ముఖ్యమంత్రిగారిని సిమెంట్ ధర తగ్గించమనండి. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాము, కట్టుకుందామని చెప్పారు. ధరలను అదుపు చేసే పరిస్థితి లేదు. సామాన్య మానవుడు కనీస అవసరాలను కొనుక్కునే పరిస్థితి లేదు. పామాయిల్, పల్లీనూనె కనుక్కోలేని పరిస్థితి ఉంది. ధరలు నియంత్రించడం లేదు. ఆ రోజు తెలుగుదేశం ప్రభుత్వంలో రేషన్‌కార్డుల ద్వారా పప్పులు, చింతపండు పండగలు వస్తే ఎక్స్‌ట్రా కోటాలోఇచ్చేవారు. పేద ప్రజలను ఆ విధంగా ఆదుకునే పరిస్థితి ఉంది. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పెడతామన్నారు. యు.పి.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నోసార్లు సమావేశాలు ఏర్పాటు చేశారు. ఎంత కంట్రోల్ చేశారనేది ఆలోచించాలి. టమాటా గురించి నిన్ననే పేపర్లో చూశాను. కడపలో 50 పై. కిలో అన్నారు. ఇక్కడ రు.15 ఉంది. ధరలు నియంత్రించే పరిస్థితి లేదు. మంత్రిగారు సమావేశాలు పెట్టుకొని ఎక్కడ ఎలా జరుగుతుందో మానిటోరింగ్ చేసే ఆలోచన లేదు. ఈ ప్రభుత్వానికి ఆ ఆలోచన లేదు. కిరోసిన్, డీజిల్, పెట్రోల్ ఇప్పటికే ఐదుసార్లు పెంచారు. కిరోసిన్ కోటా లేనందువల్ల గ్రామీణ ప్రాంతాలలో పిల్లలకు చదువుకునేందుకు కూడా చాలా ఇబ్బందిగా ఉంది. ఉచిత విద్యుత్ పేరుతో కరెంటు ఎప్పుడూ ఇవ్వడం లేదు. గ్రామాలలో కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియదు, కిరోసిన్ దీపంతో చదువుకుందామంటే బయట దానిని కొనుక్కునే పరిస్థితి లేదు. ప్రభుత్వం దీని మీద శ్రద్ధ వహించాలి. అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని చెప్పడం మాటలే. అభివృద్ధి అనేది కాంగ్రెస్ నాయకుల అభివృద్ధి తప్ప వేరేది లేదు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అన్నారు. ఇదంతా చూస్తే, గ్రామాలలో ఇంటింటా సంక్షోభం, వారు బాగు పడే పరిస్థితి ఉందా? ఈ ధరలు నియంత్రించవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం ఉప్పు ధర కూడా కనీసం కంట్రోల్ చేయని పరిస్థితి ఉంది. అయోడిన్ ఉప్పు రు.10కి కిలో ఉంది. కల్లుప్పు కిలో రు.3.50 ఉంది. ప్రభుత్వం కంట్రోల్ చేయని పరిస్థితి ఉంది. మహాత్మాగాంధిగారు ఉప్పు సత్యాగ్రహం ఆనాడు చేశారు. ఈ రోజు ఉప్పు ధర రు.3.50 ఉందంటే వారు ఉండి ఉంటే, చాలా బాధపడే పరిస్థితి ఉండేది. నిత్యావసర వస్తువుల ధరలను ఎప్పటికప్పుడు పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. జిసిసి ద్వారా ఎప్పటికప్పుడు గ్రామీణ ప్రాంతాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇస్తామని మంత్రిగారుచెప్పడంజరిగింది.

మ.12.50

చెప్పడం మాత్రం జరిగింది, ఆచరణలో ఏమాత్రం జరగలేదు. మాటలు కోటలు దాటాయి కాని, చేతలు గుమ్మం వరకు కూడా రాలేదు. ధరలను నియంత్రిస్తామని చెప్పడం కేవలం అబద్ధపు ప్రకటనగానే మిగిలిపోయింది. ఎందుకంటే ధరలు ప్రభుత్వ అదుపులో ఏ మాత్రం లేవు. మధ్యదళారీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మీ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నో హామిలు ఇచిచంది. ఆ హామీలు హామీలుగానే ఉండిపోయాయి. ఇందిరమ్మ పేరుతో ప్రజలకు టోపీ వేసే పరిస్థితి వచ్చింది. కనీసం నిత్యావసర వస్తువుల ధరల్ని నియంత్రించలేని పరిస్థితిలో మీ ప్రభుత్వం ఉంది. పేద మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో లేవు నిత్యావసర వస్తువుల ధరలు. బియ్యం పరిస్థితి చూస్తే అధ్యక్షా, పంజాబు బియ్యం దిగుమతి చేసుకుంటున్నది ఈ ప్రభుత్వం. కనీసం దేశవాళీ బియ్యం కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. పంజాబు బియ్యం సరిగా ఉడకవు. అటువంటి ఉడకని అన్నం తినడానికి ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. హాస్టళ్ల విద్యార్థులకు కూడా పంజాబు బియ్యమే వండిపెడుతున్నారు. దీనిని నియంత్రించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రభుత్వానికి ఈ విషయంలో చిత్తశుద్ధి లోపించింది. ఒకటి స్పష్టం చేయదలచుకున్నాను--వాళ్లు ఏమనకుంటున్నారంటే, మేము అధికారంలో ఉన్నాము, మేము ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందనే

ఆలోచనతో ముందుకు పోతున్నది. కాబట్టి పేద, బడుగు, బలహీన వర్గాల కష్టాల్ని గమనించే స్థితిలో ప్రభుత్వం లేదు. ఈనాడు ఇందిరమ్మ ఇళ్లు అని చెప్పి అనర్హులకు ఇళ్లు కట్టబెడుతున్నారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ద్వారా ఎప్పటికప్పుడు, వారానికి, పది రోజులకు ఒకసారి మీరు అధికారులతో సమావేశాలు నిర్వహించి, ధరల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నియంత్రిస్తూ ఉండాలి. మార్క్‌ఫెడ్ ద్వారా కందులు, మినుములు, పెసలు వంటి పప్పుదినుసుల్ని కొని, చౌకధరలకు ప్రజలకు సరఫరా చేసి, తద్వారా ధరల్ని నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉంది. గత ఆరు నెలలుగా ధరల్ని ప్రభుత్వం కంట్రోలు చేయని సందర్భంగా అసెంబ్లీలో క్వశ్చన్ వేసిన తర్వాత, విజిలెన్స్ శాఖ దాడులు చేసింది. దాడులు జరిగాక ధరలు ఎంత తగ్గించారు? కిలోకు కేవలం మూడు, నాలుగు రూపాయలు మాత్రమే తగ్గించారు. కాని ఈనాడు మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఉల్లిపాయల్ని కిలో ఏడు రూపాయలకే రైతు బజార్ల ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్నామని. వాటిని ఎక్కడ ఇస్తున్నారని అడుగుతున్నాను. ఎందుకంటే ఈరోజు కూడా కిలో ఉల్లిపాయల్ని రూ.12 నుండి 15 లకు ప్రజలు కొనుక్కొనే పరిస్థితి ఉంది. ఉల్లిపాయలు కోయకుండానే, మహిళల కళ్ల వెంట నీళ్లు వస్తున్నాయి. పేద ప్రజల సంక్షేమ కోసం ఆ కార్యక్రమాలు చేస్తున్నాము, ఈ కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పుకుంటూ ఉంటారు. సంక్షేమం మాట దేవుడెరుగు, కనీసం నిత్యావసర వస్తువుల్ని కూడా కొనుక్కోలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.....

(బెల్)

రెండు నిమిషాల్లో ముగిస్తాను అధ్యక్షా. అంతేకాదు అధ్యక్షా, మీకు తెలుసు యు.పి.ఏ. ఛైర్ పర్సన్, మీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీగారే స్వయంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. నిత్యావసర వస్తువుల అధిక ధరల వల్లే పంజాబు, ఉత్తరాంచల్‌లో మీ పార్టీ ఓడిపోయిందని. అంటే ధరల నియంత్రణ మీద మీ ప్రభుత్వానికి ఎంత నమ్మకం ఉందో ఆలోచించుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇందాకే సోదరులు రాజయ్యగారు చెప్పారు. జి.సి.సి. నుండి చింతపండు కొనుగోలు చేస్తున్నారని, అయితే ప్రభుత్వం గిరిజనుల నుండి నామమాత్రపు రేటుకు కొనుగోలు చేసి, బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నదని. ఈరోజు జి.సి.సి. గిరిజనుల నుండి పూర్తి స్థాయిలో చింతపండును కొనుగోలు చేయడం లేదు. సరైన రేటు ఇవ్వడం లేదు. దాన్ని నియంత్రించవలసిన అవసరం ఉంది. అదే విధంగా మార్క్‌ఫెడ్ ద్వారా పప్పుదినుసులు కొనుగోలు చేసి, సరసమైన ధరలకు రైతుబజార్ల ద్వారా గాని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా గాని ప్రజలకు అందించవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు ప్రజా పంపిణీ వ్యవస్థలోని చౌకధరల దుకాణాలు కాంగ్రెస్ నాయకులకు పునరావాస కేంద్రాలుగా మారుతున్నాయి. ఇతరులకు చెందిన పాత చౌకధరల దుకాణాల మీద అప్పటికప్పుడు ఆర్.డి.ఓ.లను పంపించి, అనవసర దాడులు చేయించి, డీలర్‌షిప్పులు రద్దు చేయించి, వేధింపులకు గురి చేస్తున్నారు. మీరు ఎలక్షన్లో ప్రజలకు ఏవయితే హామీలు ఇచ్చారో, వాటిని పూర్తిగా అమలు చేయవలసిన అవసరం ఉంది. రూ.500 కోట్లు ఏదయితే ఉందో, దాన్ని మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌కు కేటాయించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేసినట్లయితేనే ధరలు కంట్రోలులో ఉంటాయి. గతంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, మండలానికి ఒకటి, నియోజకవర్గానికి ఒకటి చొప్పున రైతు బజార్లను ఏర్పాటు చేసి, మధ్యదళారీల దోపిడి నుండి అటు రైతుల్ని, ఇటు వినియోగదార్లను కాపాడటం జరిగింది. కాని ఈనాడు రైతు బజార్లన్నీ మధ్యదళారీల దోపిడిలకు బజార్లుగా తయారయ్యాయి. వీటిని కంట్రోలు చేసి, రైతు బజార్లను కొనసాగించాలని మీ ద్వారా గౌ.మంత్రివర్యుల్ని కోరుతున్నాను. అదే విధంగా గ్యాస్ పైన మీరు రూ. 100 కోట్ల సబ్సిడీ ఇస్తామన్నారు. ఆ

వంద కోట్ల రూ.లను మీరు ఎప్పటిలోగా ఇస్తారు? ఎక్కడ ఇస్తారు? ఎలా ఇస్తారు? ఆ విషయాల్ని తెలియచేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే మీ మ్యానిఫెస్టోలోనే చెప్పారు. అదే విధంగా ముఖ్యమంత్రిగారు పాదయాత్రలు చేస్తున్న సందర్భంగా మహిళలకు ఉత్తరాలు కూడా వ్రాశారు. కాబట్టి వంద కోట్ల రూ.ల సబ్సిడీ కాని, వంద రూ.లు కాని, పది రూ.లు కాని ఇచ్చి, గ్యాస్ ధరల్ని తగ్గించవలసిన అవసరం ఉంది. గ్యాస్ ధరను రూ. 200 ల నుండి రూ.310 లకు పెంచేసింది ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత. కాబట్టి ధరల నియంత్రణ కోసం ఒక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

(శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

చంద్రబాబునాయుడుగారి హయాంలో కూడా ఉల్లిపాయల కొరత వచ్చింది. నేను అప్పుడు మంత్రిగా ఉన్నాను. అయితే ఆనాడు పక్క రాష్ట్రాల నుంచి ఉల్లిపాయలు తెప్పించి, రైతు బజార్ల ద్వారా, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావడమయింది. అదే విధంగా పంట అధికంగా వచ్చిన సమయంలో పెద్ద సంఖ్యలో మార్కెట్ యార్డులు ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధరలు ఇప్పించడమయింది. కాని ఈనాడు పేపర్లో చూస్తున్నాము. రాష్ట్రంలో ఒక వైపు లారీల కొద్దీ టమాటల్ని రోడ్ల మీద రైతులు పారబోసుకుంటున్నారు. పండించిన పంటకు రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించడంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందుతోంది. కాబట్టి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయవలసిన అవసరం ఉంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అన్ని సరుకుల్ని అందించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం మహిళల్ని మోసం చేస్తోంది. ఎందుకంటే ఇళ్లల్లో వాళ్లే వంట చేయాలి. మహిళలకు అంతా చేస్తామని ఒక వైపు ప్రభుత్వం చెపుతూ, మరోవైపు వాళ్లపైనే భస్మాసుర హస్తం పెడుతోంది.

కాబట్టి, ధరల్ని నియంత్రించి, పేద, బడుగు, మధ్యతరగతి కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందుబాటులోకి తీసుకుని రావాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి స్పీకర్‌గారికి ధన్యవాదాలు తెలుపుతూ, కూరగాయల ధరల్ని మాత్రం వెంటనే అదుపులోకి తీసుకొని రావాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌ.సభ్యురాలు నిత్యావసర వస్తువుల ధరలకు సంబంధించి మాట్లాడారు.......

శ్రీ ఇ. దయాకర్‌రావు : సార్, మంత్రిగారిని వాస్తవాలు చెప్పమనండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ధరలు పెరిగిన మాట వాస్తవము. మన రాష్ట్రంలో పెరిగాయి. ఇతర రాష్ట్రాల్లో పెరిగాయి. అంతర్జాతీయంగా కూడా పెరిగాయి.....

శ్రీమతి పి. అరుణ : అందుకే రెండు రాష్ట్రాల్లో ఓడిపోయారు ...

ఛైర్మన్ : అరుణగారు, మధ్యలో వ్యాఖ్యానాలు వద్దు. మంత్రిగారిని చెప్పనీయండి.

Sri N.Raghuveera Reddy : I am not disputing. అనేక కారణాల వల్ల ధరలు పెరిగాయి. ఫ్రీ మార్కెట్ విధానం వల్ల గాని, On line trading వల్ల కాని, 2002వ సం.లో ఆనాడు ఉన్న ఎన్.డి.ఏ. ప్రభుత్వం నిత్యావసర వస్తువుల జాబితా నుండి కొన్ని ప్రధానమైన పప్పుదినుసుల్ని తొలగించడం వల్ల గాని, అదే విధంగా పెట్రోలియం ధరలు పెరగడం వల్ల గాని ధరలు పెరగడానికి కారణాలయ్యాయి.
మ.1.00

వాటి మూలాల్లోకి పోవలసిన అవసరం లేదు. ఈ పెరిగిన ధరలను రాష్ట్ర ప్రభుత్వంగా, కేంద్ర ప్రభుత్వంగా మేము చేస్తున్న ప్రయత్నాలను సభ ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఇటీవలనే ఈ ఉల్లిపాయల ధర బాచా పెరిగినపుడు కేపీ–ఆనియన్ 7,600 క్వింటాళ్లు మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి, రైతు బజార్ల ద్వారా రూ.6కి కిలో చొప్పున అమ్మేము. అంటే ఒక్కొక్క కిలో మీద రూ.6 సబ్సిడీ ఇచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. ఇక్కడ తక్కువ ఉంటే, మహరాష్ట్రలోని నాసిక్ నుంచి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా 25 వేల క్వింటాళ్ల ఉల్లిపాయలను తీసుకువచ్చి రూ.14 కు కేజీ పడితే రూ.7కు రైతు బజార్లో విక్రయించడం జరిగింది. అదే విధంగా రెడ్గ్రామ్ దాదాపు 7,200 క్వింటాళ్లు ఈ నాటికీ కూడా రైతు బజార్లో మొదటి గ్రేడు రూ.30కి కేజీ ఉంటే, 2వ గ్రేడ్ రూ.26 ఇప్పటికీ విక్రయిస్తున్నారు. చింతపండు జిసిసి ద్వారా కొనుగోలు చేసి, ఈ నాటికీ దాదాపు 4,200 క్వింటాళ్లు రూ.30 కిలో చొప్పున రైతు బజార్లు, ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారాను విక్రయిస్తున్నాము.

అధ్యక్షా, ఈ ఆయిల్ ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో పామాయిల్ ఇప్పటికే 1 లక్షా 40 వేల లీటర్ల పైన రైతు బజార్ల ద్వారా, బయట రూ.46 ఉంటే, ఇక్కడ రూ.44కి విక్రయిస్తున్నాము. ఈ విధంగా దాదాపు 4–5 మాసాలుగా గ్రీన్గ్రామ్, బ్లాక్ గ్రామ్లను రైతుల ద్వారా అమ్మడం జరిగింది. ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాము, మార్క్ఫెడ్కి. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఈ రోజు 10 వేల క్వింటాళ్ల కందిపప్పు కొనుగోలు చే యమని చెప్పారు. 3 వేల క్వింటాళ్ల పెసలు, గ్రీన్గ్రామ్ ప్రొక్యూర్ చేయమన్నారు. అదే విధంగా 500 క్వింటాళ్ల మినపప్పు ప్రొక్యూర్ చేసి, రైతు బజార్ల ద్వారా విక్రయించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రొక్యూర్మెంటు జరుగుతోంది.

ఇంతేకాకుండా, గతంలో పల్సెస్ ఎవరు ఎంత స్టాకు పెట్టుకున్నప్పటికీ 2002 వ సంవత్సరంలో నియంత్రణ లేదు. కాని ఇప్పుడు గౌ. ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి, సోనియాగాంధీ గారితో మాట్లాడి, కేంద్ర ప్రభుత్వంలో ఎసెన్షియల్ కమోడిటీస్లో చేర్పించడానికి ప్రయత్నం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంది. గత 6 మాసాలుగా గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఫిబ్రవరి 28న గడువు పూర్తి అయితే, గౌ. ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, మరో 6 మాసాలు ఎసెన్షియల్ కమోడిటీస్ పరిధిలోకి వచ్చే విధంగా చేశారు. ఇప్పటికే 2024 మందికి లైసెన్సులు ఇచ్చాము. అందరికీ చెప్పాము. లైసెన్సులు తీసుకుని ఎంత నిల్వ ఉంచుకోవాలో అంత ఉంచుకోండి అని చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తు, ఇంకా కొంం దరు హోల్డింగ్ చేస్తే తప్పనిసరి పరిస్థితులలో గౌ.ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం పెద్ద ఎత్తున ఏకకాలంలో దాడులు జరిగాయి. 1071 చోట్ల రెయిడ్స్ చేశారు. అయితే 335 చోట్ల అక్రమ నిల్వలు ఉన్నాయని కనుగొన్నారు. 6 ఎ కింద కేసులు బుక్ చేశారు. 3 లక్షల 70 వేల 500 క్వింటాళ్ల పప్పు ధాన్యాలను సీజ్ చేశారు. దాదాపు రూ. 73 కోట్ల 47 లక్షల విలువైన పప్పు ధాన్యాలను అధికారులు సమర్థవంతంగా సీజ్ చేశారు. దీనిలో పార్టిసిపేట్ అయిన అధికారులను అభినందించవలసిన అవసరం ఉంది. ఈ విధంగా సీజ్

చేసిన వాటిని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆర్డర్సు ప్రకారం ఆక్షను వేయాలి. దానికి సంబంధించిన ఆర్డర్సును సంబంధిత జాయింట్ కలెక్టర్లకు ఇవ్వడం జరిగింది. కొందరు కోర్టుకు వెళ్లారు. హైకోర్టులో అఫ్రెష్ ఆర్డర్సు ఇవ్వమని చెప్పడం జరిగింది. అడ్వకేట్ జనరల్‌తో నిన్ననే కమిషనర్ గారు మాట్లాడేరు. ఫైనల్‌గా ఎ.జి. గారు ఈవాళో రేపో తమ ఒపీనియన్ ఇస్తారు. ఇప్పుడు సీజ్ చేసిన దాదాపు 3 లక్షల 70 వేల క్వింటాళ్ల పప్పు ధాన్యాలను వినియోగదారులకు ఎంత సులభతరంగా, ఎంత త్వరగా తీసుకువెళ్లాలన్నది లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నాము. అది వచ్చిన వెంటనే వాటిని అందుబాటులోకి తీసుకువస్తాము.

అదే విధంగా ఒక మానిటరింగ్ సెల్ ఉండాలని గౌరవ సభ్యురాలు అడిగేరు. ఇప్పటికే కమిషనర్ ఆఫీసులో మానిటరింగ్ సెల్ ఉంది. రాష్ట్రంలో 102 కేంద్రాల నుంచి పర్యవేక్షణ చేస్తూ, ప్రతిరోజూ నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాము.

ఒక్క విషయం మనవి చేయాలి అధ్యక్షా. గత 4-5 మాసాలుగా చేసిన ప్రత్యేక ప్రయత్నాల వల్ల కొంత పాజిటివ్ ట్రెండ్ కనిపిస్తోంది. ఇక్కడ చెప్పడానికి, బియ్యం విషయంలో పెద్ద మార్పు లేదు. పెరగడం గాని, తరగడం గాని లేదు. పప్పుధాన్యాలపై గతంలో ప్రభుత్వానికి అధికారం లేదు. గౌ. ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడేక మనకు అధికారం వచ్చింది. వచ్చేక రెయిడ్స్ చేశాక బ్లాక్ గ్రామ్ రూ.49 గతంలో ఉంటే ఈ 4-5 మాసాల తర్వాత కేజీకి ఇప్పుడు దాదాపు రూ.2 తగ్గింది. గ్రీన్ గ్రామ్ రూ.46 నుంచి రూ.44 అయింది. బెంగాల్ గ్రామ్ రూ.38 నుంచి రూ.33 అయింది. చింతపండు ఇప్పుడు బాగా వస్తోంది మార్కెట్‌లో. అందువల్ల అది రూ.44 నుంచి రూ.28 కి తగ్గింది. చిల్లీస్ రూ.66 నుంచి రూ.46కు వచ్చింది. ఇంకా తగ్గుతుందని ఆశిస్తున్నాము. పామాయిల్ కేంద్రప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల రూ.47 నుంచి ఈ రోజు 45కి తగ్గింది. అలాగే ఉల్లిపాయలు రూ.13 నుంచి రూ.9కి మార్కెట్‌లో తగ్గింది.

అధ్యక్షా, అన్ని చోట్లా ధరలు పెరిగాయి. కాని ఒకటి రెండు ఉదహరిస్తాను. ఇతర రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలో పరిస్థితి మెరుగుగా ఉంది అని చెప్పే దరల స్టేట్‌మెంటు మీ ముందు ఉంచుతాను. మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ ఎఫైర్స్, ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ , 9వ తేదీ. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్ల ఇంటర్నెట్‌లో ఉంది. ఒకసారి చూస్తే, ఢిల్లీలో రైస్ రూ.14.50 ముతక బియ్యం. బొంబాయిలో రూ.13.25. హైదరాబాదులో రూ.9. అదే విధంగా కందిపప్పు రూ.35 ఢిల్లీలో ఉంటే, బొంబాయిలో రూ.35, హైదరాబాదులో రూ.30. చక్కెర ఢిల్లీలో రూ.18 ఉంటే, బొంబాయిలో రూ.17, హైదరాబాదులో రూ.15. గ్రౌండ్‌నట్ ఆయిల్ ఢిల్లీలో రూ.97 ఉంటే, బొంబాయిలో రూ.82, హైదరాబాదులో రూ.70. వనస్పతి ఢిల్లీలో రూ.56, బొంబాయిలో రూ.62, హైదరాబాదులో రూ.55. ఉల్లిపాయలు ఢిల్లీలో రూ.15, బొంబాయిలో రూ.9, హైదరాబాదులో రూ.8 ఉంది. ఉప్పు, అయోడైజ్డ్‌తో కలిపి బొంబాయి, ఢిల్లీలలో రూ.9 ఉంటే, మన వద్ద రూ.7 ఉందని మనవి చేస్తున్నాను.
మ . 1 . 10

ఈ విధంగా ప్రతి ఒక్కటి మేము ప్రయత్నాలు చేస్తున్నాము . ప్రొక్యూర్‌మెంట్ ఆఫ్ .........

( అంతరాయం )

నాకు అభ్యంతరం లేదు . నేను మాట్లాడిన తరువాత మీరు అప్పీల్ చేసుకోండి . నాకు అభ్యంతరం లేదు . ఈ పంజాబ్ రైస్ ఈ రోజు వినియోగదారులకు, హాస్టల్స్‌లో ఇస్తున్నారు అనే ఆందోళన గౌరవసభ్యురాలు వ్యక్తం చేశారు . అది మాకు కూడా ఆందోళన కలిగిస్తున్నది . ఇది ఎప్పటినుండి ప్రారంభం అయింది . గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు పంజాబ్ రైస్ ఎప్పుడు తీసుకుని రాలేదు . పంజాబ్ రైస్ ప్రారంభం అయింది గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి ముఖ్యమంత్రిగా అయిన తరువాతే ప్రారంభం అయింది . అందుకే ఈ సారి గట్టి ప్రయత్నం చేస్తున్నాము . పిడిఎస్‌కు కూడా చివరకు హాస్టల్ విద్యార్థులకు కూడా అయామ్ గోయింగ్ ఆన్ రికార్డ్ .

( అంతరాయం )

మీకు ఫుడ్ ఫర్ వర్క్ అది ఒక్కటే గుర్తుంటుంది , వేరేవి గుర్తు ఉండవు . ఐదువేల కోట్లు మింగారు కాబట్టి అదే గుర్తుంటుంది . ప్రొక్యూర్‌మెంట్ ఆఫ్ రైస్‌కు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నాము .

ఛైర్మ న్ : మినిస్టరుగారూ, టైం చూడాలి .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : వాళ్లు సమస్యలు లేవనెత్తారు కాబట్టి చెప్పాను . ఈ సమస్యలు కూడా మన రాష్ట్రంలో పండించిన బియ్యం అందుబాటులో వీలయినంతవరకు తేవడానికి ప్రయత్నం చేస్తున్నాము . 1 కోటి 20 లక్షల మెట్రిక్ టన్ను బియ్యం ప్రొక్యూర్ చేశాము . సెప్టంబరు వరకు అవకాశం ఉంటుంది, దానికి కూడా ప్రయత్నాలు చేస్తామని మనవిచేస్తున్నాను . పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం గురించి, బియ్యం, గోధుమలు, ఎల్పిజి, కిరోసిన్ గానీ రు 4316 కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో ఇస్తుంది . 1 కోటి 76 లక్షల తెల్లకార్డులు ...........

( అంతరాయం )

మీకు ఇష్టం లేకపోతే చెవులు మూసుకో, ఇంతకుముందు మూసుకున్నావు కదా, మళ్లీ మూసుకో . అధ్యక్షా, కిరోసిన్ గురించి చెప్పారు . కిరోసిన్ గతంలో 74 వేల కిరోలీటర్ల వస్తుంటే, ఆనాడు ఉన్న ముఖ్యమంత్రిగారు , టిడిపిలో వున్న ముఖ్యమంత్రిగారు మాకు దీపం వచ్చింది కనుక ప్రతి దీపం కనెక్షను మీద 5 .5 లీటర్ల కిరోసిన్ మీరు తగ్గించవచ్చు అని అక్కడి ప్రభుత్వంతో చెప్పిన తరువాత 20 వేల కిలోలీటర్ల ఆనాటి ప్రభుత్వం తగ్గించడం జరిగింది . ఈనాడు కార్డులు 1 కోటి 40 లక్షల నుండి 1 కోటి 76 లక్షలు పెరిగింది . గతంలో కంటే కార్డులు కూడా పెరిగాయి . మీ పుణ్యాన వచ్చే కిరోసిన్ కూడా తగ్గింది కాబట్టి గతం కంటే తగ్గింది అనే దాంట్లో నేను విబేధించాల్సిన అవసరం లేదు . మరొకటి, ధరలు మేము, కేంద్రప్రభుత్వం బాగా పెంచారు అన్నారు . ఒకటి మాత్రం గుర్తుంచుకోవాలి . గత ఎన్‌డిఏ ప్రభుత్వం ఉన్నపుడు పెట్రోలు 34 సార్లు పెంచారు . డీజిల్ 34 సార్లు పెంచారు . ఎల్పిజి 5 సార్లు పెంచారు . మీరు భాగస్వామ్యంగా ఉన్న గవర్నమెంట్‌లో 34 సార్లు మీరు పెచారు . అతి పేదవాడికి కావలసిన కిరోసిన్ కూడా మీరు వదలలేదు 1996 లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు రు. 2 . 88 పైసల నుండి కన్స్యూమర్స్‌కు రు . 3 లుగా పెంచితే, ఈ మహానుభావులు 9 సంవత్సరాలలో రు . 9 . 50 పైసలకు పెంచారు . యుపిఎ ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఈ సందర్భంగా గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది . ఎల్పిజి తక్కువ ఉందని అన్నారు.. తక్కువ లేనే లేదు . 2004 లో 7 లక్షల 5 వేల 698 మెట్రిక్‌టన్నులు ఆ రోజు గ్రాస్ సప్లయిచేస్తే ఈ రోజు గత సంవత్సరం అంటే

ఇపుడు జరుగుతున్న సంవత్సరంలో 7 లక్షల 78 వేల 579 మెట్రిక్ టన్నుల గ్యాస్ సప్లయి చేస్తున్నామనే విషయం మనవిచేస్తున్నాను .

శ్రీమతి ఎస్ . స్వర్ణసుధాకర్ (అమరచింత) ః అధ్యక్షా, ఈ అసెంబ్లీలో ప్రతిపక్షాలు ధరలు పెరిగినాయని బాధపడుతున్నారు . మాకు కూడా అనిపించింది, పాపం వారు బాధపడుతున్నారు అని . ఈ మధ్య బంజారాహిల్స్ రోడ్ నెం . 12 లో చంద్రబాబు నాయుడుగారు ఒక షాపింగ్‌మాల్ పెట్టారని తెలిసింది . చాలా సంతోషించాను . ఎందుకంటే ఆయన పెడుతున్నారరటే ఖచ్చితంగా రేట్లు తక్కువగా ఉంటాయి, ఎందుకంటే ఇక్కడ నిజంగా బాధ పడుతూ ఉంటారు . మావాళ్లందరికీ చెప్పాను . నేను కూడా స్వయంగా వెళ్లాను . ప్రతిదాంట్లో రేట్లు బాగా పెరిగాయి . బాగా ఎక్కువగా కూడా ఉన్నాయి, ఇది ఆయనకు తెలిసి జరుగుతుందో, తెలియక జరుగుతుందో నాకు తెలియదు . అన్నింటికంటే ధరలు బాగా పెరిగాయి . అవి కొంచెం ఆయన దృష్టికి తీసుకుని వద్దామని చెబుతున్నాను, థాంక్యూ వెరీమచ్ .

శ్రీ ఇ . రాజేందర్(కమలాపూర్) ః అధ్యక్షా, మంత్రిగారు మా హయాములో అన్నిధరలు క్రిందకు వస్తున్నాయి . సామాన్య జనానికి అందుబాటులోకి వస్తున్నాయని సెలవిచ్చారు . నేను అక్కడివాళ్లు చేశారు, ఇక్కడి వాళ్లు చేశారు అని కాదు . ఈ రోజు నిత్యావసరం వస్తువుల ధరలు 30 శాతం పైన పెరిగి సామాన్యజనానికి అందుబాటులో లేనివిషయం వాస్తవం . నిన్న మొన్న ఏమన్నా దాడులు చేస్తే చేయవచ్చు, ఒకటి రెండు రూపాయలు తగ్గితే తగ్గవచ్చు . ఆన్‌లైన్ ట్రేడింగ్ వలన ఎంత బాధాకరంగా ఉందంటే కొనబోతే కొరివి, అమ్మబోతే అడివి లాగా తయారయింది . రైతాంగం పండించే టైంలో వాళ్లకు ధరలు లేవు . ఆల్ లైన్ ట్రేడింగ్ వలన లక్షలాది టన్నులు గోడౌన్లలో చీకట్లో పెట్టుకుని , చిన్న చిన్న వాళ్లు స్టాక్ పెడితే 3, 4 నెలలు అమ్ముకునే పరిస్థితి ఉంటుంది . మల్టీ మిలియనీర్స్ ఈ ట్రేడింగ్‌లోకి రావడం వలన సామాన్య జనానికి అందుబాటులో లేకుండా పోతుంది . పసుపు కనీసధర లేదని రైతాంగం లొల్లి పెడుతున్నారు . బయట మాత్రం రు . 30 నడుస్తున్నది . కిరోసిన్ కోటా తగ్గింది . మంత్రిగారు చెప్పారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం యుటిలిటీ పెరిగింది, ఎవైలబిలిటీ పెంచామని చెబుతున్నారు . ఏ రేషియోలోనయితే గ్యాస్‌నూనె సరఫరా మార్కెట్‌లో తగ్గించామో, ఆ రేషియోలో సిలెండర్లు లేవు . బ్లాక్‌మార్కెట్‌లో సిలెండర్లు కొనుక్కునే వ్యవస్థ వచ్చింది . తగ్గిన గ్యాస్‌నూనె సరఫరాకు అనుగుణంగా సిలెండర్లు పెంచే ప్రతిపాదన మంత్రిగారి ఆలోచనలో ఉందా లేదా చెప్పాలని కోరుతున్నాను .

మ.1.20

శ్రీ నోముల నర్సింహయ్య ః సర్, ఇవి పప్పులా, కాలే నిప్పులా ? ఆ విషయాలేమీ మంత్రి గారికి పట్టలేదు. వారు వివరణ ఇవ్వాల్సిన అవసరం వుంది. ఆయన చెబుతున్నారు, ధరలు ఏ మాత్రమూ పెరగలేదని అన్నారు. ఇంతలాగ అసత్యాలు మాట్లాడితే ఎట్లా ?

చైర్మన్ ః అన్నిటిలోనూ పెరిగాయి, దానిని తగ్గించుకుంటూ వస్తున్నామని ఆయన అన్నారు. మీరు దయచేసి వక్రీకరించవద్దు.

శ్రీ నోముల నర్సింహయ్య : తప్పులు మాట్లాడితే ఎట్లా అంటున్నాను. చింతపండు 2005వ సంవత్సరంలో రు.22 వుంటే, ఇప్పుడది రు.49 వుంది. సుమారుగా రెట్టింపు పైన పెరిగింది. చత్తీస్‌గడ్‌లోనూ, ఎ.పి.లోనూ చింతపండు ఉత్పత్తి తగ్గిందని మంత్రిగారు చెబుతున్నారు. మన రాష్ట్రంలో ఇంకా కొత్త చింతపండు రాలేదు. ఇప్పుడే వచ్చే సీజన్. తాటి చెట్టు ఎందుకు ఎక్కావంటే బర్రె దూడ గడ్డి కోసమని అంటే మీకు ఇంక విలువేముంటుంది ?

ఇప్పుడు మీ చాతకాని తనంతో ధర పెరిగింది. దాని ధరను రెగ్యులేట్ చేయకపోవడం వల్ల పెరిగింది. ఇంకొక విషయం, పసుపు రు.1200 అంటున్నారు. మార్క్‌ఫెడ్ చేతులు ఎత్తేసింది. మార్క్‌ఫెడ్‌కు ఆదేశాలు ఇచ్చాము, మార్క్‌ఫెడ్ కొంటుందంటే ఎట్లా కరెక్ట్ అవుతుంది సర్ ? మీరు చెప్పే టొమాటోలను పారబోస్తున్నారు. కోల్డ్ స్టోరేజ్ లేదు, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ లేదు. అడ్డగోలుగా రైతులను, వినియోగదారులను దోచుకు తింటున్నారు. నిత్యావసరాల ధరలు కంట్రోల్ కాకపోవడం వల్లనే మీకు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. 6 (ఎ) క్రింద కేసులను పెట్టామని అంటున్నారు. 2005 కాగ్ రిపోర్టులో 6(ఎ) క్రింద కేసులను పెట్టిన తరువాత ఏజన్సీని నియమించడంలోనూ, ఫుడ్ అడల్టరేషన్‌ను నివారించడం లోనూ పూర్తిగా ప్రభుత్వం వైఫల్యం చెందిందని మిమ్మల్ని తప్పు పట్టడం జరిగింది.

మార్క్‌ఫెడ్ దగ్గర 5 పైసలు లేవు. చేతులు ఎత్తేసింది. నిన్నా, మొన్నా పత్రికలలో వచ్చింది. మీరు ఏ రకంగా ఇచ్చారో తెలియదు, ఎంత డబ్బు ఇస్తున్నారో, ఆ వివరాలు ఇవ్వలేదు. దున్నపోతు ఈనింది అంటే దూడను కట్టేస్తారా ? మీరు వ్యవసాయం చేస్తారు కదా ? డబ్బు ఇవ్వకుండా ఆదేశాలు ఇస్తే ఉపయోగం లేదు. వాస్తవాలు చెప్పకుండా సభను తప్పుదోవ పట్టనీయకండని చెబుతున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ అంశం మీద గత శీతాకాల సమావేశాలలో నేను చాలా స్పష్టంగా చెప్పాను. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి, నిఘా విభాగాలు నిద్ర పోతున్నాయని చెప్పాను. మా రాష్ట్ర కార్యదర్శి నారాయణ గారు విశాఖపట్నంలో కళ్యాణి కిరాణా స్పెన్సర్స్ వారి దగ్గర ధర్నా చేసి అరెస్ట్ అయ్యారు, ఆయనతోపాటుగా 46 మంది పై కేసులు పెట్టారు. ఆ రోజున ముఖ్యమంత్రి గారి ముందు సభలో నా ఆవేదన వ్యక్తం చేసాను. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి, సామాన్యుడి కొనుగోలు శక్తి పూర్తిగా తగ్గిపోయిందని నేను సభలో చెప్పడం జరిగింది. అయితే ఈ మధ్య ముఖ్యమంత్రి గారి చొరవతో దాడులు ప్రారంభమయ్యాయి, చాలా సంతోషం. మంత్రిగారు ఫిగర్స్‌ను చెప్పవలసిన అవసరం లేదు.

ఇక్కడ నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, బ్లాక్ మార్కెట్ చేస్తూ, అధికంగా నిల్వ చేసిన వారిని మీరు ఎంతమందిని జైళ్లలో పెట్టారు ? 6(ఎ) క్రింద కేసులు పెట్టి చేతులు దులుపుకుంటే సరిపోదు. స్వాధీనపరుచుకున్న ఆ నిల్వలను ఏమి చేయబోతున్నారు ? ఆ నిల్వలను సరసమైన ధరలకు చౌక ధరల దుకాణాల ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేస్తారా అని అడుగుతున్నాను. అదే విధంగా ఆ రోజున ధర్నా చేస్తున్న వారిని అరెస్టు చేయడం జరిగింది. వారు ప్రజలకు ఉపయోగకరమైన అంశాన్ని వెలుగులోకి తెచ్చారు కాబట్టి వారి మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతున్నాను.

అట్లాగే మార్క్‌ఫెడ్, ఆయిల్‌ఫెడ్, జి.సి.సి. వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ ఆధ్వర్యంలో పని చేస్తున్నాయి. వీటికి ఎన్ని నిధులను కేటాయించారు, వీటి ద్వారా సరుకులను కొనడానికి ఏమైనా ఆదేశాలు

ఇచ్చారా ? ఆ సంస్థల ద్వారా రైతుల సరకులను కొనుగోలు చేసి, రైతులకు న్యాయమైన ధరలు అందేలా చర్యలు తీసుకుంటారా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ జె.రత్నాకర రావు (బుగ్గారం) : అధ్యక్షా, పప్పుధాన్యాలు కాని, చింతపండు కాని – వీటి ధరలు పెరిగిన మాట వాస్తవం. కొద్దో, గొప్పో, తగ్గినప్పటికీ అది తగ్గుదల కానే కాదు. కందిపప్పు, కందులు వంటి స్టాక్స్ విపరీతంగా వున్నాయి. ఎక్కడెక్కడ స్టాక్స్ వున్నాయో, ప్రభుత్వ నిఘా సంస్థలు అక్కడ రెయిడ్ చేసినట్లయితే, సరకు బయటకు వచ్చి రేట్లు తగ్గుతాయి. అట్లాగే కిరోసిన్‌ను పల్లెటూళ్లలో ఇవ్వడం లేదు. గులాబి రంగు కార్డు వున్న వారికి కూడా ఇవ్వడం లేదు. కిరోసిన్‌ను ఎక్కువగా ఆటోలలోనూ, జీపులలోనూ వాడుతున్నారు కాబట్టి కొరత ఏర్పడిన మాట వాస్తవం. అందువల్ల గులాబి రంగు కార్డు వున్న వారికి కూడా కిరసనాయిలు కొంచమైనా ఇప్పించే ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి : సర్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తున్నామని మంత్రి గారు చెబుతున్న మాటలలో వాస్తవం లేదు. వాస్తవంలో ధరలను తగ్గించే ప్రయత్నం ఎక్కడా చేయడం లేదు. వాటి ధరలు తగ్గడం మాట అటుంచి, రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. నేను 2, 3 విషయాలను చెప్పి ముగిస్తాను.

ఈ రోజున ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైంది. దాని మీద సరియైన అజమాయిషీ ప్రభుత్వానికి లేదు. అసలు పింక్ కార్డులను ఎందుకిచ్చారో తెలియదు. ప్రపంచంలో ఇంత కంటే వింత మరొకటి ఎక్కడా లేదు. పింక్ కార్డులను ఇచ్చారు. దాని మీద కిరోసిన్, బియ్యం, చక్కెర ఏమీ ఇవ్వడం లేదు. ఇది చాలా అన్యాయం. ఇక కార్డులు పెరిగాయని అన్నారు. మౌలికమైన సమస్య ఏమిటంటే, కార్డులు పెరిగాయని వారు గొప్పలు చెప్పుకుంటున్నారు కాని పెరిగిన కార్డులకు అనుగుణంగా రేషన్‌ను పెంచాల్సి వుండగా, కిరోసిన్, బియం, షుగర్ వంటి వస్తువులను కొంచం కూడా పెంచలేదు.

కోటాను 5 శాతం పెంచారు, కార్డులను మాత్రం 200 శాతం, 300 శాతం చొప్పున పెంచారు. మరి ప్రభుత్వం ఆ రేషియోలో రేషన్‌ను పెంచాలి కదా ? రేషన్‌ను పెంచకుండా నిత్యావసరాల ధరలు పెంచుకుంటూ, కార్డులు పెరిగాయని అంటే ఎట్లా ? కిరోసిన్ హైదరాబాదు నగరంలో ఇంతకు ముందు 18 లీటర్లు ఒక్కొక్క కార్డుకు ఇచ్చేవారు. ఇప్పుడు 10 లీటర్లు చేసారు. గ్యాస్ సిలిండర్ వున్న వారికి ఒక్క లీటర్ కూడా ఇవ్వడం లేదు. 2 సిలెండర్లు వున్న వారి నుంచి వైట్ కార్డును లాక్కుని గులాబి కార్డు ఇస్తున్నారు. దీపం పథకం క్రింద వంట గ్యాస్ సిలెండర్ వున్న వారికి కిరోసిన్ కోటాను కట్ చేసారు.

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు అందజేయబడే ముక్కిపోయిన బియ్యాన్ని గతంలో నేను తమకు తెచ్చి చూపించాను. వంట గ్యాస్ సిలెండర్ వచ్చిన తరువాత 21 రోజుల వరకూ గ్యాస్ బుక్ చేయవద్దని ప్రభుత్వం చెబుతున్నది. బుక్ చేసిన 15, 20 రోజులకు కూడా గ్యాస్ ఇవ్వడం లేదు. తెల్ల కార్డులు వున్న వారికందరికీ 10 లీటర్ల చొప్పున కిరసనాయిల్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, నేను క్లారిఫికేషన్ అడుగుతున్నాను. వాకౌట్ ఇప్పుడే చేయమంటారా, తరువాత చేయమంటారా ?

చైర్మన్ ః మీకు వన్ మినిట్ టైమ్ ఇస్తాను, మీ ఇష్టం.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః నేను క్లారిఫికేషన్‌కు సమయం అడిగాను. క్లారిఫికేషన్‌కు ఇస్తారా, క్వశ్చన్‌ను అడగమంటారా ? అది ముందు చెబితే దానిని బట్టి డిసైడ్ చేసుకుంటాను.

చైర్మన్ ః మీరు ప్రతిపక్ష నాయకులు కాబట్టి 5 నిమిషాల సమయం తీసుకుని మీ అంతట మీరు క్లోజ్ చెయ్యండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః నేను ఒక క్వశ్చన్ అడుగుతాను. దానికి వారు జవాబు చెప్పకపోతే వాకౌట్‌కు సమయం ఇవ్వండి. నేను చాలా బ్రీఫ్‌గా అడుగుతాను. మీరు మాత్రం ధరల పెరుగుదలను ఇక్కడ ఒప్పుకోరు. ఇటీవలి కాలంలో 3 రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దెబ్బ తినడానికి గల కారణం, ధరలు పెరిగినందువల్లనేనని సోనియాగాంధీ గారు ఒప్పుకున్నారు, మీ ప్రధానమంత్రి గారు ఒప్పుకున్నారు. ఇక్కడ మాత్రం ధరలను తగ్గించామని, మొత్తం అంతా చాలా పెర్‌ఫెక్ట్‌గా వుందని అంటున్నారు.
మ. 130

గౌరవసభ్యులు రత్నాకరరావు మాట్లాడుతూ మీరు చెప్పింది వాస్తవం కాదని, ఫీల్డ్‌లో ఎలా వుందో, ప్రజలు ఎలా యిబ్బందిపడుతున్నారో చెప్పడం జరిగింది. కందిపప్పు ధర 2003తో పోల్చుతే రు. 30 నుండి ఇప్పుడు రు. 35 కి పెరిగింది. అన్ని విషయాల్లో తెలుగుదేశం పార్టీతో కంపేర్ చేస్తూ వుంటారు కదా, ఈ విషయంలో కూడా కంపేర్ చేయండి. పచ్చి శనగపప్పు ధర కిలో రు. 26 నుండి రు. 38 కి పెరిగింది. పెసరపప్పు ధర రు. 33 నుండి రు. 48 కి పెరిగింది. వేరుశనగ గుండ్లురు. 30 నుండి రు. 48 కి, వెల్లుల్లి రు. 40 నుండి రు. 50కి పెరిగింది. ఉల్లిపాయ ధర కిలో రు. 5 నుండి రు. 11 కి, చింతపండు ధర రు. 40 నుండి రు. 60 కి, శనగపిండి ధర రు. 28 నుండి రు. 40 కి పెరిగింది. వేరుశనగ నూనె లీటర్ రు. 51 నుండి రు. 71 కి పెరిగింది. కారం ధర కిలో రు. 70 నుండి రు. 120 కి పెరిగింది. ఈ రకంగా ధరలు మినిమం 50 శాతం పెరిగాయి. సిమెంట్ ధరలు విపరీతంగా పెరిగాయి. మరొక పక్క స్టీల్ ధర పెరిగింది. మరొక వంక యిసుక ధర నూటికి నూరు శాతం పెరిగింది. ఇటుక ధర పెరిగింది. ఈరోజు మీరు సిమెంట్ ధరలు తగ్గించలేము అని చేతులెత్తే పరిస్థితికి వచ్చారు. ఉల్లిపాయలు 172 శాతం, మినపప్పు 90 శాతం, చింతపండు 33 శాతం,చ పొద్దు తిరుగుడు నూనె 22 శాతం, కారం 71 శాతం, పుట్నాలపప్పు 50 శాతం ధరలు పెరిగాయి. గ్యాస్ ధర 36 శాతం పెరిగింది. డీజిల్, పెట్రోల్ ధరలు 58 శాతం పెరిగే పరిస్థితికి వచ్చింది. ఆర్‌టిసి వారు పండుగపూట ఊర్లకు పోతూ వుంటే వారిని ట్రాప్ చేస్తూ 50 శాతం స్పెషల్ రేట్స్ వడ్డించే పరిస్థితికి వచ్చారు. ఎక్కడెక్కడి ప్రజలను ఏవిధంగా పీల్చి పిప్పి చేయాలో ఆవిధంగా చేసే పరిస్థితి వచ్చింది. పోయిన సంవత్సరం సర్వీస్ ట్యాక్స్ రు. 34 వేల కోట్లు కలెక్ట్ చేశారు. సర్వీస్ ట్యాక్స్ వల్ల రు. 61 వేల కోట్లు కలెక్ట్ చేసే పరిస్థితి నేడు వుంది. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం కుప్పకూలిపోయింది. ఫెయిర్ ప్రైయిస్ షాప్స్ బాగా రన్ కావడం లేదు. గ్యాస్ నెలకో, రెండు నెలలకో యిస్తున్నారు. కిరోసిన్ కోటా తగ్గించారు. కిరోసిన్ బ్లాక్ మార్కెట్‌లో అమ్మే పరిస్థితి వుంది. పిడియస్ దెబ్బతిన్నది. ధరలు పెరగడం వల్ల, సర్వీస్ ట్యాక్స్‌లు వేయడం వల్ల పేదలకు యిబ్బందులు ఏర్పడుతున్నాయి. మీరు మాటలు చెబుతున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. మార్కెట్ యింటర్‌వెన్షన్ ఫండ్‌ను మీరు ఒక్క పైస ఖర్చు చేయకుండా మాటలు చెబుతున్నారు. ఒకవైపు గిట్టుబాటు ధరలు లేవు. రైతులు టమేటో 20

పైసలకు, 50 పైసలకు కిలో అమ్ముతున్నారు. మీరు ఏమాత్రం యింటర్‌వీన్ కావడం లేదు. అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈరోజు ఫర్‌వార్డ్ ట్రేడింగ్ వల్ల యిబ్బందులు వస్తున్నాయని అంటున్నారు. మరొక పక్క ఎక్స్‌పోర్ట్ పద్ధతి ప్రకారం చేయడం లేదు. ఇష్టం వచ్చినట్లు ఎక్స్‌పోర్ట్ చేయడం వల్ల కూడా ధరలు పెరుగుతున్నాయి. కేంద్రం కాని, రాష్ట్రం కానీ చాలా ఉదాసీనంగా వ్యవహరిస్తూ వుంది. సామాన్య ప్రజానీకం, పేదలు యిబ్బందుల పాలు అవుతున్నారు. మీరు ఫలానా టైమ్ లోగా ధరలు తగ్గిస్తాము అని చెప్పండి. మార్కెట్ యింటర్‌వెన్షన్ ఫండ్ ద్వారా నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసి ఎట్లా యింటర్‌వీన్ అవుతారో చెప్పండి. పంజాబ్ రైస్ అని చెబుతున్నారు. ఇంతకుముందు కూడా యిచ్చాము అని చెప్పారు. మన రాష్ట్ర చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా 20 లక్షల మెట్రిక్ టన్నుల లేవీ ధాన్య సేకరణ పడిపోయింది. మన బియ్యం ఎక్స్‌పోర్ట్ అయింది. బియ్యం కొనే పరిస్థితి లేదు. పంజాబ్ బియ్యాన్ని మనవారు ఎప్పుడూ తిన్న దాఖలాలు లేవు. అటువంటి సమస్యలు వున్నాయి. వీటిపై మీ నిర్దిష్ట ప్రణాళిక ఏమిటో చెప్పండి. పంజాబ్ బియ్యం నాసిరకం బియ్యం అనే విషయం ప్రపంచం అంతటికి తెలుసు. ఆంధ్ర బియ్యం భారత దేశం మొత్తంమీదనే నాణ్యత గల బియ్యం . పంజాబ్ బియ్యం యివ్వండి, ప్రజలే తేలుస్తారు మీ కత . పంజాబ్ నాసిరకం బియ్యాన్ని తినే అలవాటు మన వారికి లేదు. పశువులకు వేసే పరిస్థితి వస్తూ వుంది. ప్రజలను పశువుల మాదిరిగా ట్రీట్ చేయాలని మీరు అనుకుంటున్నారు. మీరు కూడా ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. కావాలని ప్రజలను యిబ్బందిపెట్టే పరిస్థితి కరెక్ట్ కాదు. వారు సమాధానం చెప్పడానికి అవకాశం యివ్వండి. వారి జవాబును బట్టి వాకౌట్ చేస్తాము.

جناب سید احمد پاشاہ قادری۔ پیائل اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر زراعت سے یہ کہنا چاہتا ہوں کہ اجناس کی قیمتوں کی جو فہرست پیش کی گئی ہے ہر ایک کی قیمت پر بات کریں تو کافی وقت کی ضرورت ہوتی ہے۔ کھانے کی جو اشیاء ہیں ان کی قیمتیں آسمان سے بات کر رہی ہیں۔ ان ضروری اشیا کا خریدنا غریب لوگوں کیلئے محال ہو چکا ہے۔ غریب لوگوں کی قوت خرید باقی نہیں رہی۔ مہنگائی اتنی بڑھ چکی ہے کہ غریب لوگوں پر مصیبت آ رہی ہے۔ میں حکومت کو یہ بتانا چاہتا ہوں کہ بازاروں میں گیاس کا تیل نہیں مل رہا ہے۔ تمام اجناس کی قیمتیں دن بہ دن بڑھتی جا رہی ہیں۔ آج ایک قیمت ہے تو ایک ہفتہ کے بعد کئی گناہ قیمت بڑھ جا رہی ہے۔ مجلس اتحاد المسلمین پارٹی اجناس کی قیمتوں میں اضافہ پر تشویش کا اظہار کرتی ہے اور حکومت کو چاہیئے کہ ضروری اشیاء کی قیمتوں کے اضافہ پر فوری کنٹرول کریں کیونکہ قیمتوں کے اضافہ کی وجہ سے عوام کو نقصان پہنچ رہا ہے۔ اس پر فوری کنٹرول کرنے کی ضرورت ہے تاکہ عوام پُر سکون حالات میں زندگی گذار سکیں۔

---

శ్రీ యన్. రఘువీరారెడ్డి:అధ్యక్షా, గౌరవసభ్యులు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, ఫర్‌వార్డ్ ట్రేడింగ్ యింప్యాక్ట్ వుందన్నారు. తప్పకుండా, కాదని నేను అనడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారు. ఈనాడు పప్పు ధాన్యాలను ఆన్‌లైన్ ట్రేడింగ్ నుండి డిలీట్ చేసిన విషయం గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. తప్పకుండా దాని యింప్యాక్ట్ వుంది.అదే విధంగా వున్న అధిక నిల్వలను ఎట్లా డిస్పోజ్ చేస్తారని అడుగుతున్నారు. నేను యిందాక చెప్పాను, అడ్వకేట్ జనరల్‌ను మేము అడిగాము. ఈరోజో, రేపో వారు తమ అభిప్రాయం యిస్తారు.సీజ్ చేసిన నిల్వలు ఎట్లా అందుబాటులోకి తెస్తారనే విషయంలో రూల్ 74 క్రింద మీరు అడ్మిట్ చేసుకున్నారు. రెండు, మూడు రోజుల్లో క్లారిటీతో

వస్తాము. వీలైనంత త్వరగా వాటిని డిస్పోజల్‌లో పెడతాము. వైట్ కార్డుల మీద కిరోసిన్ తక్కువ యిస్తున్నారని, ఎక్కువ యివ్వాలని అడుగుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వాన్ని అనేక సందర్భాలలో అడుగుతున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తగ్గించిన 20 వేల కిలోలీటర్స్ తిరిగి యివ్వవలసిందిగా అడుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అది యిస్తేనే యివ్వగలుగుతాము.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: మీరు వచ్చాకే తగ్గింది.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: మేము తగ్గించలేదు.

( ఇంటరప్షన్స్ )

నేను చెప్పే భాష అర్థం కాకపోతే నేను ఏమీచేయలేను. నేను చెబుతున్నది కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే కోటా తగ్గిందని చెప్పాను.

( ఇంటరప్షన్స్ )

మంది ఎక్కువైతే మజ్జిగ పల్చన అయి తీరుతుంది. ఆ విషయం కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. కార్డులు పెరిగాయి, కేంద్రం నుండి వచ్చేది తగ్గిందన్న విషయం మనవిచేస్తున్నాను. మార్క్‌ఫెడ్ కాని, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కాని, జిసిసి కాని, వీటన్నింటి ద్వారా కొనుగోలు చేస్తున్నాము. మార్కెట్ యింటర్‌వెన్షన్ క్రింద కొనుగోలు చేస్తున్నాము. ఇందిరా క్రాంతి పథకం గ్రూప్స్‌తో పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నాము. అదే విధంగా ఈరోజు కొత్తగా యిచ్చిన తెల్ల కార్డులకు బియ్యం రావడం లేదని అన్నారు. కొత్త తెల్ల కార్డుకు బియ్యం రావడం లేదనే విషయం నా దృష్టికి తీసుకువస్తే యిమ్మీడియేట్‌గా చర్యలు తీసుకుంటాను. ప్రతి ఒక్క కార్డుకు మేము యిస్తున్నాము. దురదృష్టం ఏమంటే గౌరవ ప్రతిపక్ష నాయకులు మీరు మాట్లాడే ముందు మేము వాకౌట్ చేస్తాము, వాకౌట్ చేస్తాము అంటూ వుంటారు.

మ. 1.40

ప్రజలు చూస్తున్నారు. ధరలు పెరిగిన మాట వాస్తవమేనని మరోమారు చెపుతున్నాను. పెరిగిన ధరలను కంట్రోల్ చేయడానికి గాను చర్యలు తీసుకొంటున్నాము. దాంట్లో భాగంగా, ప్రొడక్షన్ పెంచడానికిగాను సబ్సిడీపై సీడ్ ఇస్తున్నాము. బ్లాక్ మార్కెట్‌ని కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న నిబంధనలను సవరించడానికి కూడా ప్రయత్నం చేస్తున్నాము. మేము చేస్తున్న ప్రయత్నాల వల్ల కొంత వరకు ధరలు తగ్గుముఖం పట్టాయి. మొన్ననే ప్రధాన మంత్రిగారు ఈ ధరలకు కళ్లెం వేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. మేము కూడా కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతాము. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి, వీటిని నియంత్రణలోకి తీసుకురావడానికి పూర్తి ప్రయత్నం చేస్తున్నాము. ఏదేమైనా బ్లాక్ మార్కెట్‌లోకి కిరోసిన్, గ్యాస్ పోతోందని అంటున్నారు. వాటిని కూడా నియంత్రించడానికి చాలా నిఖ్ఖచ్చితమైన చర్యలు ప్రజలు ప్రభుత్వం తీసుకొంటోంది. దీనికి అందరూ సహకరించాలని కోరుతున్నాను.

ఛైర్మన్ :– దీనిపై మాట్లాడేదేమీ లేదు. ప్రొటెస్ట్ చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మంత్రి గారు ఏమి చర్యలు తీసుకొంటారో చెప్పలేకపోతున్నారు. ప్రజలు వాచ్ చేస్తున్నారని అంటున్నారు. ఈ విషయం చెప్పడం శాసనసభలో ప్రతిసారి చెప్పడం అలవాటైపోయింది. ఈ ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు ప్రొటెస్ట్ చేయడానికి కూడా అవకాశం లేదు, కాబట్టి నేను ముందుగానే మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాను. తెలుగుదేశం హయాంలో 20వేల లీటర్స్ తగ్గించామని అన్నారు. అది వాస్తవం కాదు. మేము ఎప్పుడూ తగ్గించలేదు. ప్రతి ఒక్క కార్డు పై పద్దెనిమిది లీటర్లు,10 లీటర్లు, 5 లీటర్ల చొప్పున ఇచ్చాము. మీరు వచ్చిన తరువాతే పూర్తిగా తగ్గించారు. కావాలంటే మీరు ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తాం అది మీరు గుర్తు పెట్టుకోవాలని తెలియజేస్తున్నాను. గ్యాస్ ఎక్కడ చూసినా అందడం లేదు. గ్యాస్, కిరోసిన్ పూర్తిగా తగ్గించారు దీనికి నిరసన తెలియజేస్తున్నాను. అదే విధంగా మార్క్ఫెడ్ని, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ని కొనమని ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. కానీ వాటిని నిర్దిష్టమైన ఫండ్స్ని మీరు ఇవ్వడం లేదు. ఊరికే మాటలు చెపుతున్నారు. ఆర్డర్స్ ఇచ్చి వాటిని ప్రొక్యూర్ చేయడం లేదు. దీనికి నిరసన తెలియజేస్తున్నాను. మంత్రి గారు మంది ఎక్కువైతే మజ్జిగ పలుచనౌతుందని అన్నారు. ఆ విధంగా కిరోసిన్ కోటా తగ్గించామని అన్నారు. 39 లక్షల కార్డులు ఇచ్చి ఒక కుటుంబానికి గతంలో 25 కేజీల బియ్యం ఇస్తుంటే, దాన్ని 20 కేజీలకు తగ్గించారు మీ ప్రభుత్వం వచ్చిన తరువాత...

(అంతరాయం)

ఒక కుటుంబంలో ఇంతకు ముందు 5గురు సభ్యులు ఉంటే, 5 కేజీలు, నాలుగు కేజీలు ఇచ్చారు. మీరు బియ్యాన్ని ఇవ్వడం పూర్తిగా తగ్గించారు. బియ్యం, కిరసనాయిలు, షుగర్ కోటని తగ్గించారు. నిత్యవసరవస్తువులు ధరలు పెరిగిపోయాయి. దీన్ని కంట్రోల్ చేయడం లేదు. ఇంకోప్రక్క సర్వీస్‌ట్యాక్స్‌లు వేశారు. పేద వారి జీవితాలు భయంకరంగా తయారైపోయాయి. మీరు ఇక్కడ కూర్చొని మాట్లాడుతున్నారు. మీకు ధైర్యం ఉంటే రండి వెళదాము. ఎక్కడకు రమ్మంటే మేము అక్కడకు వస్తాం మీటింగ్ పెట్టండి అన్ని విషయాలను ప్రజలతో చర్చిద్దాం. దీనికి మీరు సిద్ధంగా ఉన్నారా అని అడుగుతున్నాను. మీరు ఇవన్నీ చేయలేకపోతున్నారు కాబట్టి మేము నిరసనను తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

(అంతరాయం)

ఛైర్మన్ :- మినిస్టర్‌గారు మీరేమైనా మాట్లాడతారా. సభను రేపు ఉదయం 8.30ని.ల వరకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి 13.3.2007 ఉదయం 8.30ని.లకు సమావేశమవడానికిగాను, మధ్యాహ్నం 1.45ని. లకు వాయిదాపడింది.)